
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
చిత్తూరు
ఆదివారం, 27 ఆగస్టు 2017 | 16

బాహుబలి

వినాయకచవితిని పురస్కరించుకుని వాడవాడలా విగ్రహాలు పెట్టి జనం భక్తిప్రపత్తులను చాటుకున్నారు.వీరిలో కొంతమంది వినూత్న రూపాల్లో వినాయకుడిని తయారు చేయించారు. తిరుపతిలోని డీఆర్ మహల్ రోడ్డులో బాహుబలి సినిమాను తలపించేటట్టు ఏనుగుపై విల్లంబు ఎక్కుపెడుతున్న విఘ్ననాథుడిని ప్రతిష్ఠించారు.



వివరాలు
9వ పేజీలో

వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- నింగికెగసిన మూషిక ధ్వజపటం
- హంస వాహనంపై వరసిద్ధుడి వైభోగం
- కాణిపాకంలో వైభవంగా చవితి వేడుకలు
- ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి మాణిక్యాల రావు
- దర్శనానికి తరలివచ్చిన ప్రముఖులు



హంసవాహనంపై కాణిపాక వినాయకుడి ఊరేగింపు



వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలకు మూషిక ధ్వజపటాన్ని నింగికి ఎగుర వేస్తున్న దృశ్యం

శ్రీవారి సేవలో నేపాల్ ప్రధాని

40మందితో కలిసి దర్శించుకున్న షేర్ బహదూర్ దేవ్‌బా

పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేసిన టీటీడీ అధికారులు

ట్రాఫిక్ ఆంక్షలతో ఇబ్బందిపడ్డ వెంకన్న భక్తజనం

వివరాలు 15లో..



శ్రీవారి ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా

ఓడీఎఫ్ ఉద్యమం



జిల్లాను నెంబర్‌వన్‌ గా నిలపడమే లక్ష్యం

1నుంచి ఉద్యమస్థాయిలో మరుగుదొడ్ల నిర్మాణాలు

గాంధీ జయంతినాడు గ్రామీణ బృందావనాలుగా పంచాయతీల ప్రకటన

ప్రత్యేక ప్రణాళికతో సిద్ధమైన అధికార యంత్రాంగం

2

నంద్యాల ఫలితంపై బెట్టింగులు

- పడమటి ప్రాంతాల్లో రూ.లక్షల్లో పందేలు

2

భూమిపూజలో తిట్ల దండకం

వివరాలు 6లో..



- మదనపల్లెలో టీడీపీ, వైసీపీ మాటల యుద్ధం
- రసాభాసగా మారిన 'హౌసింగ్ ఫర్ ఆల్' కార్యక్రమం

ఒట్టి ఉలవలకోసం.. మట్టి మనుషుల ఆరాటం

కుప్పం: ఉలవల పంపిణీ అన్నారు. ఉచితంగా ఇస్తామన్నారు.మూడురోజుల క్రితం ఇచ్చిన టోకెన్లు తీసుకుని వ్యవసాయ కార్యాలయానికి వస్తే ఉదయం 11 గంటల దాకా తలుపులు తెరుచుకోలేదు. పడిగాపులు పడీపడీ విసిగిపోయిన రైతులు ఒట్టి చేతులతోనే వెనుదిరిగారు. కుప్పం నియోజకవర్గానికి ప్రభుత్వం ఈనెల 23వ తేదీన ఉలవలను పంపింది. ఒక్క గుడుపల్లె మండలంలో తప్ప, ఈ ఉలవల పంపిణీ కార్యక్రమాన్ని 24వ తేదీన ఆయా మండలాల్లో చేపట్టారు. రామకుప్పం మండలానికి 60 క్వింటాళ్లు రాగా, ఈనెల 23నుంచి మండలంలో పంపిణీ చేపట్టారు. 24, 25 తేదీల్లో పంపిణీ జరగ్గా పూర్తిగా అయిపోయాయి. ఇక గుడుపల్లె మండలానికి వస్తే 60 క్వింటాళ్లు రాగా, వాటిని మంగళవారంనుంచీ పంపిణీ చేస్తామని అధికారులు చెబుతున్నారు. శాంతిపురం మండలానికి వంద క్వింటాళ్ల ఉలవలు 23వ తేదీన చేరాయి. వాటిలో 13 క్వింటాళ్లను మాత్రం పంచాయతీలకు చేర్చారు. అవి పూర్తిగా అయిపోయాయి. మిగిలిన ఉలవలను సోమవారం పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కుప్పం మండలానికి 170 క్వింటాళ్లు వచ్చాయి. ఇందులో 15 క్వింటాళ్లను మాత్రం 24వ తేదీన పంపిణీ చేశారు.మిగిలిన వారికి టోకెన్లు ఇచ్చి, శనివారం ఉదయం 7 గంటలకు కుప్పం మండల వ్యవసాయ కార్యాలయానికి రావాలని చెప్పారు. దీంతో టోకెన్లు పొందినవారు, పొందని రైతులు కూడా శనివారం ఉదయం 6 గంటలనుంచే వ్యవసాయ కార్యాలయం వద్ద గుమికూడడం ప్రారంభించారు. సిబ్బంది ఉదయం 10.30 గంటలకు కార్యాలయానికి చేరుకున్నారు. వారు రావడంతోనే అప్పటికే పెద్దయెత్తున గుమికూడిన రైతుల్లో తోపులాటలు, తొక్కిసలాటలు చోటు చేసుకున్నాయి. నిజానికి ఎకరాకు 10 కిలోల వంతున గరిష్ఠంగా రెండున్నర ఎకరాలకు 25 కిలోల ఉలవలను రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తామని తొలుత అధికారులు తెలిపారు. పంపిణీ ప్రారంభించిన 24వ తేదీన అలాగే ఇచ్చారు కూడా. అయితే శనివారంనాటికి రైతులమధ్య పోటీ పెరిగిపోయి వారి సంఖ్య అధికమవడంతో ఎకరాకు మనిషికి కేవలం 5 కిలోలు మాత్రమే పంపిణీ చేశారు.



కుప్పం మండల వ్యవసాయ కార్యాలయం వద్ద ఉలవలకోసం జనం తొక్కిసలాట



పడిగాపులు కాస్తున్న వికలాంగ రైతు సెల్వరాజ్

వానలవల్లే డిమాండు

వానలు ఇప్పుడు ఎక్కువగా కురుస్తున్నాయి. సాధారణంగా మెట్ట గింజలైన ఉలవలు బీడు భూముల్లో ఇలా చల్లితే, అతి తక్కువ తడి ఉన్నా, ఎదిగి పంట చేతికి వస్తుంది. ఇప్పుడు వానలు కూడా తోడవడంతో ఉలవలకోసం అన్నదాతలు అర్రులు చాస్తున్నారు. సబ్సిడీ వేరుశనగ గింజలు తీసుకోని వారికి, పంట బీమా చేసుకోని వారికి మాత్రమే ఉలవలు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. అయినా సరే, రైతులు ఉలవల కోసం ఎగబడుతున్నారు. బహిరంగ మార్కెట్లో కిలో ఉలవల ధర సుమారు రూ.60 పలుకుతోంది. ఇదే 25 కిలోలు కొనాలంటే.. ఏకంగా రూ.1500 వ్యయం చేయాల్సి వస్తుంది. ప్రభుత్వం ఉచితంగానే ఉలవలు ఇస్తుండడం రైతులకు వరంగా మారింది. అయితే వ్యవసాయాధికారుల పర్యవేక్షణలో ఉలవల పంపిణీ సందర్భంగా అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు, ఆధార్‌కార్డులు తీసుకునే ఉలవలు ఇస్తున్నా, అసలు పంటలు కూడా పెట్టని కొందరు వ్యక్తులకు సిఫార్సులతో ఉలవలు ఇచ్చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. మరీ కుప్పం మండల వ్యవసాయ కార్యాలయం వద్ద ఉదయం గుమికూడిన రైతుల్లో అయితే ఒక దశలో ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. ఇక్కడ బందోబస్తుకోసం విధులు కేటాయించిన ఒకే ఒక్క పోలీసు కానిస్టేబుల్ వారిని అదుపు చేయలేక చేతులెత్తేయాల్సిన పరిస్థితి దాపురించింది. మిద్దెపైకి వెళ్లిరావాల్సి రావడంతో వికలాంగ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పనిపాటలు మానుకుని రోజంతా రైతులు కార్యాలయంవద్దే ఉలవలకోసం పడిగాపులు పడాల్సి వచ్చింది. ఇకమీదటైనా వ్యవసాయాధికారులు ఉలవల పంపిణీని క్రమపద్ధతిలో అర్హులైన వారికి అందేలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

నేడు కొత్త పాఠశాలలకు బదిలీ టీచర్లు

చిత్తూరు సిటీ: బదిలీ అయిన టీచర్లంతా శనివారం సాయంత్రంలోగా రిలీవై ఆదివారం మధ్యాహ్నంలోగా తప్పనిసరిగా కొత్త పాఠశాలల్లో బాధ్యతలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. దీంతో బదిలీ అయిన 672 మంది టీచర్లు రిలీవయ్యేందుకు ఆయా పాఠశాలలకు శనివారం ఉదయం చేరుకున్నారు. అయితే కొన్ని పాఠశాలల్లోనే రిలీవ్ చేశారు. పీలేరు, కలికిరి మండలాల్లో రెగ్యులర్ ఎంఈవోలు లేకపోవడంతో టీచర్లు ఇబ్బంది పడ్డారు. కలికిరి ఎంఈవో ఎర్రయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. పీలేరు ఎంఈవో దయానందరెడ్డి అధికారుల అనుమతితో విదేశీ పర్యటనకు వెళ్లారు.దీంతో ఈ రెండు మండలాలకు కలిపి కేవీపల్లె ఎంఈవో రెడ్డిబాషకు బాధ్యతలిచ్చారు. ఆయన శనివారం సాయంత్రం వరకు కూడా వెళ్లక పోవడంతో రెండుమండలాల పరిధిలో రిలీవ్ కావాల్సిన టీచర్లు సాయంత్రం వరకు వేచిచూశారు.ఈ విషయమై యూనియన్ నాయకులు శనివారం సాయంత్రం డీఈవో కార్యాలయానికి వెళ్లి వివరించడంతో వెంటనే ఇన్‌చార్జులను మార్చారు. కలికిరికి కలకడ ఎంఈవో మునీంద్రనాయక్, పీలేరుకు కేవీపల్లె ఎంఈవో రెడ్డిబాషను సాయంత్రం 5 గంటలపైన నియమించారు. దీంతో ఆ ఎంఈవోలు సాయంత్రం 5.30 గంటలకు పైన టీచర్లను రిలీవ్ చేశారు.

డైలమాలో బదిలీ టీచర్లు

బదిలీ అయిన టీచర్లు ఈ నెలాఖరులోగా ఎప్పుడైనా జాయిన్ కావచ్చంటూ విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ నుంచి తమకు మౌఖిక ఆదేశాలందాయంటూ జిల్లాకు చెందిన ఒక టీచర్స్ యూనియన్ ప్రచారం చేసింది. వాట్సాప్ ద్వారా ఆ యూనియన్‌కు చెందిన టీచర్లు జిల్లా అంతటా ప్రచారం చేయడంతో చాలాప్రాంతాల్లో బదిలీ అయిన టీచర్లను రిలీవ్ చేయకుండా ఆపేశారు. దాంతో అక్కడున్న టీచర్లంతా డీఈవో కార్యాలయానికి ఫోన్‌చేసి విషయం తెలుసుకున్నారు. అయితే అలాంటిదేమీ లేదని ఈరోజే ఖచ్చితంగా రిలీవ్ కావాలని, రేపటి రోజు కొత్త పాఠశాలల్లో జాయిన్ కావాల్సివుందని తేల్చిచెప్పడంతో సాయంత్రం రిలీవయ్యారు.

శతాధిక వృద్ధురాలు మృతి

రామచంద్రాపురం: మండలంలోని కమ్మపల్లె పంచాయతి లింగమనాయుడు కండ్రిగకు చెందిన శతాధిక వృద్ధురాలు ఈర్లనేని లక్ష్మమ్మ(104) శనివారం మృతిచెందారు. ఈమె చనిపోయేంత వరకు తన పనులు తానే చేసుకుంటూ ఆరోగ్యంగా ఉండేదని కుటుంబ సభ్యులు తెలిపారు. లక్ష్మమ్మ మృతదేహాన్ని టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు నీలకంఠచౌదరి, కమ్మపల్లె పీఏసీఎస్ చైర్మన్ మురళీమోహన్ సందర్శించి నివాళులర్పించారు.



మృతిచెందిన లక్ష్మమ్మ (ఫైల్‌ఫొటో)

నంద్యాల ఫలితంపై బెట్టింగులు

రూ.లక్షల్లో పందేలు

కురబలకోట: జిల్లాలోని పడమటి ప్రాంత మండలాల్లో నంద్యాల ఉప ఎన్నిక ఫలితంపై బెట్టింగులు జోరుగా సాగుతున్నాయి. ఈనెల 23న కర్నూలు జిల్లా నంద్యాలలో ఉపఎన్నిక పోలింగ్ జరిగింది. 28న ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో అక్కడి గెలుపోటములపై భారీ గా పందేలు కాస్తున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెం దిన కొంతమంది నాయకులు, గెలుపు, మెజారిటీపై భారీగా బెట్టింగ్ పాల్పడుతున్నారు. వీటికి మధ్యలో కొం తమంది మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ కొంత కమీషన్ ను తీసుకుంటున్నారు. అంగళ్లు, కురబలకోట, ములకలచెరువు, బి.కొత్తకోట తదితర ప్రాంతాల్లో ఇప్పటికే రూ.లక్షల్లో బెట్టింగులు వేసినట్లు పలువురు బహిరంగంగానే చెబుతున్నారు

14 'ఎర్ర' దుంగల స్వాధీనం

ఓ స్మగ్లర్ అరెస్టు - దాడుల్లో కానిస్టేబుల్‌కు, స్మగ్లర్‌కు స్వల్ప గాయాలు

చంద్రగిరి: మండలంలోని చిన్నరామాపురం శేషాచలం అటవీ ప్రాంతంలో శనివారం తెల్లవారు జామున టాస్క్‌ఫోర్స్ పోలీసులు 14 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఓ స్మగ్లర్‌ను అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ ఆర్ఎస్ఐ వాసు ఆధ్వర్యంలో ఎనిమిది మంది సిబ్బంది చిన్న రామాపురం నుంచి మూడు కిలోమీటర్ల దూరంలోని అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. అడవుల్లో నుంచి సుమారు 15 మంది స్మగ్లర్లు ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు గుర్తించి, దాడులు నిర్వహించారు. స్మగ్లర్లు దుంగలను పడేసి అడవుల్లోకి పరారయ్యారు. వెంటనే ఓ స్మగ్లర్ పట్టుబడ్డాడు. విచారణలో తమిళనాడు ధర్మపురి జిల్లాకు చెందిన అంబిగా గుర్తించారు. పది రోజుల కిందట అడవుల్లోకి వచ్చామని ఆ స్మగ్లర్ చెప్పినట్టు సమాచారం. అనంతరం సంఘటనా స్థలం నుంచి 14 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ సుబ్బారెడ్డికి, స్మగ్లర్ అంబికి స్వల్ప గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.



స్వాధీనం చేసుకున్న దుంగలు, పట్టుబడిన స్మగ్లర్

తమిళనాడు బస్సు డ్రైవర్, కండక్టర్ అరెస్టు

ఎర్రచందనం స్మగ్లర్లను తీసుకురావడమే కారణం

చంద్రగిరి: ఎర్రచందనం స్మగ్లర్లను తీసుకొచ్చిన కారణంగా తమిళనాడుకు చెందిన బస్సు డ్రైవర్, కండక్టర్లను చంద్రగిరి పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు.. శుక్రవారం రాత్రి తమిళనాడులోని వడలూరు నుంచి తిరుపతికి వస్తున్న ఆ రాష్ట్రానికి చెందిన బస్సులో వేలూరు నుంచి 30 మందిని, చిత్తూరు నుంచి 15 మంది స్మగ్లర్లను తీసుకొచ్చి చంద్రగిరి మండలంలోని కాశిపెంట్ల సమీపంలో దించారు. దీనిపై పోలీసులకు సమాచారం అందడంతో బస్సును స్వాధీనం చేసుకుని.. డ్రైవర్ చంద్రశేఖర్, కండక్టర్ రవికుమార్‌లను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో.. టికెట్ ధరపై రూ.500 అధికంగా ఇస్తామంటే స్మగ్లర్లను ఎక్కించుకున్నట్లు వారు తెలిపారు. దీంతో డ్రైవర్, కండక్టర్లను శుక్రవారం సాయంత్రం అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు.

ఓడీఎఫ్‌గా జిల్లాను మార్చేందుకు ప్రణాళికలు

12వస్థానం నుంచి మొదటిస్థానం చేర్చడమే లక్ష్యం

1 నుంచి ఉద్యమంగా నిర్మాణాలు - అక్టోబరు 2న గ్రామీణ బృందావనాలుగా పంచాయతీల ప్రకటన

చిత్తూరు కలెక్టరేట్: బహిరంగ మలవిసర్జన రహితం(ఓడీఎఫ్)గా జిల్లాను తీర్చిదిద్దేందుకు అధికార యంత్రాంగం నడుం బిగించింది. ఇందులో భాగంగా నత్తనడకన సాగుతున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. నిర్దేశిత లక్ష్యాన్ని గడువుకంటే ముందుగా పూర్తి చేసి అక్టోబరు 2, గాంధీ జయంతి రోజున గ్రామ పంచాయతీలకు గ్రామీణ బృందావనాలుగా నామకరణం చేసేందుకు సంకల్పించింది.

జిల్లావ్యాప్తంగా 1363 పంచాయతీల్లో 31,62,684 మందికిగాను 7,91,476 సొంతిళ్లు ఉన్నాయి. వీటిలో 50 శాతం మందికి వ్యక్తిగత మరుగుదొడ్లున్నట్లు అధికార గణాంకాలు చెబుతున్నాయి. ఈ సంఖ్య గ్రామాల్లో అధికంగా ఉండడంతో, ఇందుకు అనుగుణంగా గ్రామీణ నీటిసరఫరా సంస్థ, డ్వామా ఆధ్వర్యంలో పెద్దఎత్తున మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టారు. ఈ మేరకు మరుగుదొడ్డి నిర్మించుకునే లబ్ధిదారుడికి రూ.12వేలు మంజూరు చేస్తారు. పనుల ఆరంభ సమయంలో రూ.6వేలు, పూర్తయ్యాక రూ.6 వేలు లబ్ధిదారుడి ఖాతాలో జమచేస్తారు. ఈ ఏడాది 5,08,876 మరుగుదొడ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో 1,86,562 కేటాయించగా 82,773 పూర్తి చేశారు. మరో 35,242 నిర్మాణాలు పలు దశల్లో ఉన్నాయి. ఇక ఉపాధి నిధులతో ఈ ఏడాది 43,514 మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టగా, ఇప్పటివరకు 7727 పూర్తయ్యాయి. 9986 నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. ఇప్పటివరకు 108 పంచాయతీలను బహిరంగ మలవిసర్జన రహితం(ఓడీఎఫ్)గా తీర్చిదిద్దారు. కాగా, 65 మండలాలను ఓడీఎఫ్ కిందికి చేర్చే బాధ్యతను డ్వామా, డీఆర్డీఏ, పంచాయతీరాజ్, రెవిన్యూశాఖలకు అప్పగించేందుకు కలెక్టర్ ప్రద్యుమ్న ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వచ్చేనెల ఒకటి నుంచి మరుగుదొడ్ల నిర్మాణాలను ఉద్యమంగా పూర్తి చేయించే లా అడుగులు వేస్తున్నారు.

ప్రత్యేక ప్రణాళికతో ముందుకు...

జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులు నత్తనడకన సాగడంపై కలెక్టర్ దృష్టి సారించారు. మరుగుదొడ్ల నిర్మాణంలో రాష్ట్రస్థాయిలో 12వ స్థానంలో ఉండడంపై అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని, పనులను డ్వామా, డీఆర్డీఏ, పంచాయతీరాజ్, రెవిన్యూ శాఖలు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా మండలాలను విభజించి అన్ని శాఖలకు కేటాయిస్తారు. సెప్టెంబరు 1 నుంచి ఉద్యమంగా మరుగుదొడ్డి నిర్మాణాలను పూర్తి చేయించి వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాల్సి ఉంది. అనంతరం అక్టోబర్ 2, గాంధీ జయంతి నాడు అన్ని పంచాయతీలను గ్రామీణ బృందావనాలుగా ప్రకటించాలన్నది కలెక్టర్ ఆశయం.

ప్రేమ విఫలమైందని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



రవి మృతదేహం

మదనపల్లె అర్బన్: ప్రేమ విఫలమైందని మనస్తాపం చెందిన ఓ విద్యార్థి ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాదకర సంఘటన శుక్రవారం మదనపల్లెలో చోటు చేసుకుంది. అనంతపురం జిల్లా నంబులపూలకుంట మండలం బలిజపల్లెకు చెందిన ఎద్దుల సాంబశివయ్య బెంగళూరులోని యలహంకలో నివాసముంటూ కూలిపనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇతడి భార్య నర్మద, ఇద్దరు కుమార్తెలు గీత, గిరిజ, కుమారుడు వై.రవి(19)ఉన్నారు. గీత, గిరిజలకు వివాహం కాగా, రవి యలహంకలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు. రవి గురువారం రాత్రి వినాయకచవితి పండుగ కోసం మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లె సమీపంలోని యోగివేమననగర్‌లో నివాసముంటున్న తన రెండో అక్క గిరిజ ఇంటికొచ్చాడు. శుక్రవారం అక్క గిరిజ, బావ రామాంజులు పక్కవీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్దకు వెళ్లినప్పుడు ఇంట్లో ఒంటరిగా వున్న రవి ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అరగంట తరువాత ఇంటికొచ్చిన గిరిజ, రామాంజులు రవి ఉరి వేసుకుని ఉండడం చూసి గట్టిగా కేకలు వేయడంతో ఇరుగుపొరుగు వచ్చి ఉరితాడు తొలగించి చూడగా అప్పటికే రవి చనిపోయి ఉన్నాడు. రవి తల్లిదండ్రులు, స్నేహితులు, బంధువులు మదనపల్లెకు చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. సమాచారం అందుకున్న వన్ టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఘటనపై బాధిత కుటుంబీకులను విచారించారు. రవి కొద్దిరోజులుగా యలహంకలో ఉంటున్న ఓ యువతిని ప్రేమిస్తున్నాడని, ఆమె అంగీకరించకపోవడంతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు తోటి విద్యార్థులు పోలీసులకు చెప్పారు. ఈక్రమంలో పోలీసులు రవి సెల్‌ఫోన్ లో మెసేజ్‌లను పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసుదర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఏ తల్లి కన్నబిడ్డో...?

● వాంపల్లె వద్ద పొదల్లో పసిబాలుడు



వింధ్యావళికి బాలుడిని అప్పగిస్తున్న గ్రామస్థులు, (ఇన్ సెట్‌లో) పొదల్లో దొరికిన బాలుడు

శ్రీకాళహస్తిరూరల్: ఏ తల్లి కన్నబిడ్డో...? అమ్మ పాలు తాగుతూ... పొత్తిళ్లలో హాయిగా ఉండాల్సిన ఓ పసిబాలుడు పొదల మధ్యకు చేరాడు. ముక్కు పచ్చలారని ఆ పసికూనకు మంచి దుస్తులు తొడిగి పొదల మధ్య వదిలిపెట్టి వెళ్లడంతో ఐసీడీఎస్ అధికారులు తమ సంరక్షణలో ఉంచుకున్నారు. వివరాలిలావున్నాయి... శ్రీకాళహస్తి మండలం వాంపల్లె నుంచి పోలికి వెళ్లే మార్గంలో శుక్రవారం ఆయ్యోరుచెరువు వద్ద పొదల నుంచి ఓ చిన్నారి ఏడుపు బాటసారులకు వినిపించింది.వారు దగ్గరకు వెళ్లి చూడగా సుమారు రెండు నెలల వయసున్న ఓ బాలుడు ఏడుస్తుండడం చూసి,అతడిని గ్రామంలోకి తీసుకొచ్చారు.స్థానికుల సమాచారం మేరకు సీడీపీవో వింధ్యావళి అక్కడకు చేరుకుని ఆ బాలుడ్ని తమ సంరక్షణలోకి తీసుకున్నారు.బాలుడ్ని చిత్తూరులోని శిశుసంక్షేమ విహార్‌కు తరలించనున్నట్టు చెప్పారు.

అధికార లాంఛనాలతో మురుగన్ అంత్యక్రియలు



మురుగన్ భార్య రోజాను ఓదార్చుతున్న గీర్వాణి, మురుగన్ (పాతచిత్రం)

పూతలపట్టు: ఆర్మీ జవాన్ మురుగన్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఎస్పీ రాజశేఖర్‌బాబు పేర్కొన్నారు. పూతలపట్టు మండలం చిన్నబండపల్లెకు చెందిన మురుగన్ పంజాబ్ రాష్ట్రం మోగాలో ఆర్మీ జవానుగా పనిచేస్తున్నారు. కాగా, వచ్చేనెల 17న జరిగే ఏషియన్ గేమ్స్‌లో ఆయన పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా బాక్సింగ్ ప్రాక్టీస్ చేస్తూ ప్రమాదవశాత్తు కిందపడ్డారు. తలకు తీవ్రగాయమై జలంధర్ ఆర్మీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఈనెల 24న మృతిచెందారు. శనివారం మురుగన్ భౌతికకాయం చిన్నబండపల్లెకు రాగా, అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజశేఖర్‌బాబు ఆర్మీజవాను కుటుంబ సభ్యులను పరామర్శించారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మురుగన్ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వ, పార్టీ పరంగా ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో కోదండరామిరెడ్డి, డీఎస్పీలు సుబ్బారావు, రామ్‌కుమార్, ఎంపీపీ వీణ, జడ్పీటీసీ వనజ, ఎంపీడీవో శ్రీదేవి, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

రెడ్ లేడీ ఆత్మహత్యాయత్నంపై విచారణ?

● స్విమ్స్‌లో కోలుకుంటున్న సంగీతా ఛటర్జీ

చిత్తూరు టౌన్: ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో రిమాండుపై చిత్తూరు జైలులో వుంటూ ఆత్మహత్యకు ప్రయత్నించిన సంగీతా ఛటర్జీ స్విమ్స్ ఆస్పత్రిలో కోలుకుంటోంది. కోల్‌కాతాకు చెందిన సంగీతా ఛటర్జీ తనను అరెస్టు చేయడానికి వచ్చిన చిత్తూరు పోలీసు అధికారులపై దాడికి సైతం ప్రయత్నించిన విషయం తెలిసిందే.అలాంటిది ఆమె జైల్లో ఆత్మహత్యకు ప్రయత్నించడంపై పోలీసులకు అనుమానం వచ్చింది. దీంతో స్విమ్స్‌లో చికిత్స పొందుతున్న ఆమెను విచారించారు.జైల్లోని ఇతర ఖైదీల తరహాలో సంగీత పనులు చేయకపోవడంతో తరచూ వార్డెన్‌కు,సంగీతకు వాగ్వాదం చోటుచేసుకోవడం, ఓ దశలో సంగీతపై వార్డెన్ చేయి చేసుకున్నట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. ఈ సంఘటనపై టూటౌన్ సీఐ వెంకటప్ప జైల్లో కూడా విచారణ ప్రారంభించనున్నట్లు సమాచారం. మరోవైపు ఆత్మహత్యకు ప్రయత్నించడంపై సంగీతమీద టూటౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయనున్నారు.



తిరుమల ఘాట్‌లో

రైలింగ్‌ను ఢీకొన్న వాహనం

● ముగ్గురు భక్తులకు గాయాలు





ముందు భాగం ధ్వంసమైన వాహనం -108లో చికిత్స పొందుతున్న బాధితులు


ఆంధ్రజ్యోతి, తిరుమల: తిరుమల మొదటిఘాట్‌లో ఓ టెంపో వాహనం అదుపుతప్పి రైలింగ్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురు భక్తులకు గాయాలయ్యాయి. తమిళనాడుకు చెందిన భక్తులు శుక్రవారం సాయంత్రం తిరుమల నుంచి వాహనంలో తిరుగుప్రయాణమయ్యారు. 19వ మలుపు వద్దకొచ్చేసరికి అదుపుతప్పి రోడ్డు పక్కనున్న రైలింగ్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురు భక్తులకు గాయాలవగా.. వాహనం ముందు భాగం ధ్వంసమైంది. బాధితులకు 108 అంబులెన్స్‌లో అత్యవసర చికిత్స అందించి, తిరుపతి రుయాస్పత్రికి తరలించారు. మిగిలిన భక్తులు వేరే వాహనంలో తిరుపతికి చేరుకున్నారు.

యువతిపై హత్యాచారం?

● తిరుపతి - తనపల్లె మార్గంలో దుర్ఘటన



తిరుచానూరు: తిరుపతి-తనపల్లె మార్గంలో ఓ యువతి(35)పై హత్యాచారం జరిగిందని తిరుచానూరు పోలీసులు అనుమానిస్తున్నారు.తిరుపతి - తనపల్లె మార్గంలోని ఓ కళాశాల సమీపంలో స్వర్ణముఖి నదీ పరీవాహక ప్రాంతం వద్ద ఖాళీ స్థలంలో యువతి మృతదేహం ఉందని శనివారం రాత్రి స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు.సీఐ భాస్కర్, ఎస్ఐ మధుసూదన్ రావు,క్లూస్ టీమ్, డాగ్‌స్క్వాడ్‌లతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిసరాల్లో మద్యం సీసాలు, చెప్పులు ఉన్నాయి. సంఘటన జరిగి రెండ్రోజులై ఉండటంతో ఆనవాళ్లు గుర్తించడానికి వీల్లేకుండా మృతదేహం ఉంది. ఎడమ చేతిపై కె.అనిత అని పచ్చబొట్టు ఉంది. యువతి మెడకు చున్నీ బిగించడంతోపాటు దుస్తులు చిందరవందరగా ఉండటంతో అత్యాచారం చేసి.. ఆపై హత్య చేసి ఉంటారని అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయాస్పత్రికి తరలించారు. ఆచూకీ తెలిసినవారు 94407 96755 నెంబరులో సంప్రదించాలని సీఐ కోరారు.



చంద్రగిరిలో హాస్టల్ విద్యార్థి అదృశ్యం

● కేసు నమోదు చేసిన పోలీసులు



సతీష్‌బాబు

చంద్రగిరి: పట్టణంలోని బీసీ బాయ్స్ హాస్టల్ విద్యార్థి సతీష్ బాబు కనిపించడం లేదన్న ఫిర్యాదుతో చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. ఎర్రావారిపాలెం మండలం యలమంద పంచాయతీ, వోఎస్ గొల్లపల్లెకి చెందిన విజయ భాస్కర్ కుమారుడు సతీష్ బాబు(16) చంద్రగిరి బీసీ బాయ్స్ హాస్టల్ ఉంటున్నాడు. చంద్రగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈనెల 19వ తేదీ నుంచి కనిపించకపోవడంతో హాస్టల్ వార్డెన్ వనజ వినాయక చవితి పండుగకు స్వగ్రామానికి వెళ్లి ఉంటాడని భావించారు. పండగకు ఇంటికి రాలేదని విద్యార్థి తండ్రి వార్డెన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సతీష్ కోసం పరిసర ప్రాంతాల్లోనూ.. బంధువులు, స్నేహితులను విచారించారు. ఆచూకీ తెలియక పోవడంతో శనివారం రాత్రి ఆ విద్యార్థి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

దామలచెరువు: స్థానిక ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న బదిలీ అయిన పలువురు ఉపాధ్యాయులకు శనివారం సన్మానం జరిగింది. ఈ సందర్భంగా టీచర్లు శ్రీపతి, జగదాంబ, రెడ్డిప్రసన్న, రిహానాపర్వీన్ ను పాఠశాల యాజమాన్య కమిటీ, విద్యార్థుల తల్లిదండ్రులు సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ నాగూర్, కో-ఆప్షన్ మెంబర్ నాగేంద్రవరప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందనీ, ఆ వృత్తికి ఉపాధ్యాయులు వన్నెతెచ్చారన్నారు. కార్యక్రమంలో ప్రముఖులు శ్రీదేవి, జ్యోతి, సీఆర్పీ శ్రీనివాసులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులకు సన్మానం

వరసిద్ధుడి సేవలో పలువురు ప్రముఖులు




వరసిద్ధుడి దర్శనార్థం కాణిపాకం వచ్చిన మంత్రి ఆదినారాయణరెడ్డి, కలెక్టర్ ప్రద్యుమ్న, జిల్లా జడ్జి దుర్గారావుకు ప్రసాదం అందజేస్తున్న ఆలయ ఈవో పూర్ణచంద్రరావు

ఐరాల(కాణిపాకం): కాణిపాకంలో వినాయక చవితి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శనివారం వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ధ్వజారోహణం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి శనివారం వరసిద్ధుని దర్శనార్థం కుటుంబ సమేతంగా కాణిపాకం విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రిని ఆలయ ఈవో పూర్ణచంద్రరావు ఆహ్వానించి స్వామి దర్శన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దొరబాబు, ఏఈవోలు కేశవరావు, రవీంద్రబాబు, సూపరింటెండెంట్ స్వాములు, ఇన్స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాంస్కృతిక కార్యక్రమాలివీ..

వరసిద్ధుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తుల కోసం అధికారులు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు కూర్మిపల్లెకు చెందిన రామకృష్ణ ధార్మికోపన్యాసం, మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు కర్నూల్‌కు చెందిన రవిరాజుప్రసాద్ హరికథ, 2 నుంచి 3 గంటల వరకు గోదా నరసింహారావు భక్తి గీతాలాపన, 3 నుంచి 4 గంటల వరకు ప్రకాశం జిల్లాకు చెందిన పొందూరి శ్రీహరిప్రసాద్ భక్తిగీతాలాపన, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు శాంతిలక్ష్మి కూచిపూడి నృత్యం, 6 నుంచి 8 గంటల వరకు హైదరాబాద్‌కు చెందిన కె.పావనిప్రియాంక భరత నాట్యం, రాత్రి 8 నుంచి 11 గంటల వరకు బాపట్లకు చెందిన ఎంఎస్ఎన్‌రెడ్డి బృంద పౌరాణిక నాటక ప్రదర్శన, 11 గంటల నుంచి వేకువజామున 2 గంటల వరకు గారపాడుకు చెందిన జొన్నాదుల సాంబశివరావు బృందం పౌరాణిక నాటక ప్రదర్శన జరగనుంది.

ఎంటీఆర్ పులిహోర పొడి ఆవిష్కరణ..

ఎంటీఆర్ సంస్థ నూతనంగా తయారు చేసిన పులిహోర పొడి ప్యాకెట్‌ను దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల ఆవిష్కరించారు. శుక్రవారం వరసిద్ధుడికి పట్టు వస్త్రాలను సమర్పించిన మంత్రి ఆలయ ఆవరణలో ఎంటీఆర్ సంస్థ ఏర్పాటు చేసిన శిబిరాన్ని సందర్శించి పొడిని ఆవిష్కరించారు. అనంతరం ఎంటీఆర్ డిస్ట్రిబ్యూటర్ ఎస్.గణపతి ఆధ్వర్యంలో పులిహోర ప్యాకెట్లను భక్తులకు ఉచితంగా అందించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పూర్ణచంద్రరావు, ఉభయదారుల సంఘం అధ్యక్షుడు ఈశ్వర్‌బాబు, ఎంటీఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులకు నిత్యాన్నదానం

వరసిద్ధి వినాయక ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కాణిపాకంలో శుక్రవారం నిత్యాన్నదానం ప్రారంభమైంది. పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్‌కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు 21 రోజుల పాటు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు స్థానిక అన్నదాన సత్రంలో భోజనం అందించనున్నట్లు నిర్వాహకుడు బాలకృష్ణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లత, సర్పంచ్ మధుసూదన్‌రావు, వైసీపీ నేత చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


భరతనాట్యం చేస్తున్న శ్రీకాళహస్తి చిన్నారులు


పుష్పకావళ్లతో తరలి వస్తున్న భక్తులు

మాలధారణ భక్తులకు ప్రత్యేక శిబిరం

వరసిద్ధుడి మాలధారణ చేసిన భక్తుల కోసం శుక్రవారం కాణిపాకంలో ఈవో పూర్ణచంద్రరావు ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. ఏటా బ్రహ్మోత్సవాల సమయంలో స్వామి మాల ధరించిన భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. దీక్ష పూర్తి చేసేందుకు స్థానికంగా అవసరమైన వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు. భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈవో ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. వచ్చే ఏడాది మరింత మంది భక్తులు స్వామి మాల ధారణ చేయాలని ఈవో కోరారు.

రైతులకు నష్టం జరగకుండా చర్యలు: ఆర్డీవో

పూతలపట్టు: మండలంలోని పోటుకనుమ రెవిన్యూ పరిధిలోని చిగరపల్లెమిట్ట వద్ద పలు పారిశ్రామిక సంస్థల ఏర్పాటు జరగనున్న విషయం విదితమే. ఇందులో భాగంగా మొత్తం 165 ఎకరాల భూసేకరణకు ఇటీవల అధికారులు వెళ్లగా స్థానిక రైతులు అడ్డుకున్నారు. దీంతో శనివారం ఆర్డీవో కోదండరామిరెడ్డి ఆయా రైతుల భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. తమ భూముల్లో మామిడి చెట్లు, ఇతర పంటల సాగు చేపట్టినట్లు వివరించారు. స్పందించిన ఆర్డీవో మాట్లాడుతూ.. రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుధాకరయ్య, సర్వేయర్ చంద్రశేఖర్, ఆర్ఐలు పాల్గొన్నారు.

రేపటి నుంచి మలివిడత ప్రజాసాధికార సర్వే

యాదమరి: మండలవ్యాప్తంగా సోమవారం నుంచి సెప్టెంబర్ 31 వరకు మలివిడత ప్రజాసాధికార సర్వే జరుగుతుందని తహసీల్దార్ రెడ్డెప్ప తెలిపారు. మండలంలో 45 వేల జనాభా ఉండగా గతంలో నిర్వహించిన సర్వేలో 35వేల మంది వివరాలు అందించారని ఆయన చెప్పారు. మిగిలిన 10 వేల మంది కోసం ఆర్ఐ నేతృత్వంలో సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందాలంటే ప్రతిఒక్కరూ ప్రజాసాధికార సర్వేలో పాల్గొనాలని కోరారు.

రైతుమిత్ర గ్రూపులకు రూ.2 లక్షల నిధులు

పూతలపట్టు: రైతులకు ఈ-పాస్ ద్వారా ఎరువులను పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ ఏవో శివప్రసాద్ శనివారం తెలిపారు. పంటసాగుకు రైతులు సింగిల్‌విండో ద్వారా, కౌలురైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. వేరుశనగ సాగు చేయని రైతులకు ఉలవలు, అనప, అలసంద పంపిణీ చేస్తున్నామని చెప్పారు. రైతుమిత్ర గ్రూపులకు రూ.2 లక్షల రివాల్వింగ్ ఫండ్ మంజూరు చేస్తామన్నారు.

సేంద్రియ సాగుపై రైతులు దృష్టి సారించాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ సావిత్రి

తిరుపతి(విశ్వవిద్యాలయాలు): పట్టురైతులు సేంద్రీయ సాగుపై దృష్టి సారించాలని పద్మావతి వర్సిటీ సిరికల్చర్ విభాగ ప్రొఫెసర్ సావిత్రి సూచించారు. శనివారం గంగాధరనెల్లూరు మండలం పద్మాపురంలో పట్టురైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మూడురోజుల వర్క్‌షాప్‌లో ఆమె మాట్లాడుతూ.. పట్టు పరిశ్రమతో ఎంతో మంది ఉపాధి పొందుతున్నట్లు చెప్పారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఈ రంగంలో మార్పులు వస్తేనే, పోటీని తట్టుకోగలమని పేర్కొన్నారు. నాణ్యమైన పట్టు ఉత్పత్తి చేయడానికి సరైన యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు. కార్యక్రమంలో సిరికల్చర్ విభాగ అధికారి పద్మమ్మ, ప్రొఫెసర్ సుజాత, సాంకేతిక నిపుణులు ప్రసాద్, గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

వాడవాడలా వినాయక చవితి

పాకాల: వాడవాడలా శుక్రవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాకాల మండలంలో వినాయక విగ్రహాలను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. మండలకేంద్రంలోని సంతగేటు వీధిలో భారీ సైజు గణేశుడి ప్రతిమను ప్రతిష్ఠించి పూజలు చేశారు. 13 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించాక స్వామి నిమజ్జనం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. సత్యమ్మగుడి, న్యూకాలనీ తపాలా కార్యాలయం, రామకృష్ణ మందిరంవీధి, కమతంపల్లె, గాంధీనగర్, సూరినేనిపల్లె, ఉప్పరపల్లె, నేంద్రగుంట, వడ్డేపల్లెలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు.


పాకాల సంతగేటు వీధిలో ముచ్చటగా వినాయకుడు

యాదమరిలో: మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వీధుల్లో వినాయక ప్రతిమలను కొలువుదీర్చి యువకులు సందడి చేశారు. కుడుములు, ఉండ్రాళ్లు నైవేద్యంగా సమర్పించి భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

పూతలపట్టులో: మండలవ్యాప్తంగా వినాయక చవితి వేడుకలను వైభవంగా నిర్వహించారు. వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. పందిళ్లను ఏర్పాటు చేసి విద్యుద్దీపాలతో ముస్తాబు చేశారు. పలుచోట్ల భక్తుల కోసం అన్నదానం, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.


పూతలపట్టులో గణనాథుడికి పూజలు

సినిమా గైడ్

చిత్తూరు

రాఘవ	అర్జున్ రెడ్డి
దేవి	వివేగం(త)
గురునాథ	వివేకం
ఎంఎస్ఆర్	జయ జానకి నాయక
విజయలక్ష్మి	నేనేరాజు నేనే మంత్రి
చాణక్య	ఆనందోబ్రహ్మ
వెంకటేశ్వర	వేలై ఇల్లాద పట్టదారి-2(త)
ఆనంద్	ఫిదా

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: గీర్వాణి

పూతలపట్టు: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి అన్నారు. శనివారం మండలంలోని కమ్మగుట్టపల్లె, కిచ్చనగారిపల్లె, గోపాలక్రిష్ణాపురంలో నిర్మించిన సీసీ రోడ్లను ఆమె ప్రారంభించారు. అనంతరం కమ్మగుట్టపల్లెలో డంపింగ్‌యార్డ్, పాలకూరులో వెటర్నరీ వైద్యశాల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గీర్వాణి మాట్లాడుతూ మండలంలో పలు అభివృద్ధి పనులకు రూ.3.50 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వీణ, జడ్పీటీసీ వనజ, ఎంపీడీవో శ్రీదేవి, సర్పంచ్ లు కార్తికేయ చౌదరి, నీలవేణి, ఎంపీటీసీ ఆర్.ఎస్.బాబు, నాయకులు యువరాజులు నాయుడు, దొరబాబు చౌదరి, చంద్రప్రకాష్, చంద్రమౌళి, మురళీమోహన్, దేవేంద్రన్, ఏకాంబరం, గురుస్వామి, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


కమ్మగుట్టపల్లెలో రోడ్డును ప్రారంభిస్తున్న గీర్వాణి



రోడ్డులో ఆగిపోయిన కంటైనర్

స్తంభించిన ట్రాఫిక్

చిత్తూరు లీగల్: రోడ్డుపై ఓ కంటైనర్ ఆగిపోవడంతో చిత్తూరు-తిరుపతి రహదారిలో అరగంట పాటు ట్రాఫిక్ స్తంభించింది. చిత్తూరు-తిరుపతి జాతీయ రహదారిలోని మురకంబట్టు రైల్వేగేటు వద్దకు శనివారం ఉదయం ఓ కంటైనర్ వచ్చింది. రోడ్డు దాటే క్రమంలో మరమ్మతులకు గురై ఆగిపోయింది. మరోవైపు రైల్వేగేటు వేయడంతో అరగంట పాటు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కంటైనర్‌కు మరమ్మతులు చేయించారు.

బొజ్జగణపయ్యా.. కరుణించయ్యా!





దొడ్డిపల్లెలో ఆకట్టుకుంటున్న గణేశుడు - వినాయకుడికి ఎమ్మెల్యే సత్యప్రభ పూజలు

చిత్తూరు కల్చరల్: నగరంలో వాడవాడలా శుక్రవారం ఘనంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సుందర వినాయకస్వామి, అగస్తీశ్వరస్వామి, కట్టమంచి వినాయకస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాల్లో ఉదయం నుంచి రాత్రి వరకు రద్దీ కొనసాగింది. నగరంలోని పలుప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహాలను చూసేందుకు జనం తరలి వచ్చారు. స్వామికి ప్రీతిపాత్రమైన కుడుములు, ఉండ్రాళ్ళు, గుగ్గిళ్ళు నైవేద్యంగా సమర్పించారు. డీఐరోడ్డులోని వినాయకుడిని నిర్వాహకులు ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఐదురకాల రూపాలతో ఉన్న విగ్రహాలను చూసేందుకు జనం ఆసక్తి చూపారు. శ్రీకృష్ణుడు, బోళా శంకరుడి రూపంతో ఉన్న వినాయకుడి విగ్రహం ఆకట్టుకుంది. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. వినాయక ప్రతిమలకు జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి, ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ, ఎమ్మెల్సీ దొరబాబు, మేయర్ కటారి హేమలత, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని, మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ, రాష్ట్ర మహిళా సహకార శాఖ డైరక్టర్ వైవీ రాజేశ్వరి సందర్శించి పూజలు నిర్వహించారు. స్థానిక వన్నియర్‌బ్లాక్‌లో వినాయకుడు ఉపాధ్యాయుడిగా, సూపర్‌మ్యాన్‌గా దర్శనమిచ్చారు. కుమ్మరవీధిలో గడ్డితో చేసిన వినాయకుడు ఆకట్టుకున్నాడు. 75-దొడ్డిపల్లెలో ఏర్పాటు చేసిన 38 అడుగుల మట్టి విగ్రహం ఆకట్టుకుంది. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మిట్టూరులో ఏర్పాటుచేసిన వినాయకుడిని మాజీ ఎమ్మెల్యే సి.కె.బాబు సతీమణి సి.కె.లావణ్య దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



డీఐరోడ్డులో కొలువుదీరిన వినాయకుడు



రామ్‌నగర్ కాలనీలో కార్పొరేటర్ల అన్నదానం

రామ్‌నగర్ కాలనీలో అన్నదానం......

నగర రామ్‌నగర్ కాలనీలో చవితి వేడుకలు నిర్వహించారు. కార్పొరేటర్లు కోలా కిరణ్, కంద ఆధ్వర్యంలో స్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం జరిగింది. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు శివ, శివయ్య, మోహన్, పలు కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు కటారి ప్రవీణ్, కార్పొరేటర్లు నళినీ తిరుకుమరన్, నవీన్ కుమార్, శ్రీకాంత్, నిర్వహకులు ప్రశాంత్, రమేష్, చరణ్, శ్రీకాంత్, విక్రమ్ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం: డీఎస్పీ



వినాయకుడి సేవలో డీఎస్పీ, సీఐలు

చిత్తూరు టౌన్: ప్రశాంత వాతావరణంలో వినాయక విగ్రహాల నిమజ్జనం నిర్వహించాలని డీఎస్పీ సుబ్బారావు సూచించారు. శనివారం నగరంలోని పలుప్రాంతాలలో నెలకొల్పిన వినాయక విగ్రహాలను ఆయన సీఐలు విజయకుమార్, వెంకటప్పతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా 90 శాతం మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని నిర్వాహకులను కొనియాడారు. ఆదివారం పలువురు నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తున్నందున, ప్రజలకు ఇబ్బంది లేకుండా చేపట్టాలని కోరారు. మద్యం మత్తులో ఘర్షణలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అర్హులందరికీ పక్కాగృహాలు: సత్యప్రభ



చిత్తూరు అర్బన్: అర్హులందరికీ పక్కాగృహాలు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని జాతీయ టీడీపీ ఉపాధ్యక్షురాలు, ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ అన్నారు. శుక్రవారం నగరంలోని మురకంబట్టులో ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద నిర్మించిన గృహాన్ని ఎమ్మెల్యేతోపాటు, మేయర్ హేమలత ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యప్రభ మాట్లాడుతూ నియోజకవర్గంలోని చిత్తూరు నగరం, చిత్తూరు రూరల్, గుడిపాల మండలాల్లో పేదల సొంతింటి కలను నెరవేరుస్తామని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సహదేవన్, నవీన్‌కుమార్, శ్రీకాంత్, కందా, టీడీపీ నేత కటారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

29న చిత్తూరులో తెలుగుభాషా దినోత్సవం

చిత్తూరు అర్బన్: చిత్తూరులో ఈనెల 29వతేదీన జరిగే తెలుగుభాషా దినోత్సవ వేడుకలకు కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు హాజరై విజయవంతం చేయాలని జిల్లా రచయితల సమాఖ్య ప్రతినిధులు కట్టమంచి బాలకృష్ణారెడ్డి, జి.సలీం, ఎం.ఆర్.అరుణకుమారి, గంటామోహన్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. నగర కార్పొరేషన్ కార్యాలయ సమీపంలోని హెల్త్‌క్లబ్‌లో మంగళవారం సాయంత్రం 5 గంటలకు కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. నాలుగు దశాబ్దాల విరామం తర్వాత జరిగే సభలకు సాహితీ ప్రముఖులు వస్తున్నారని చెప్పారు. రచయితల పుస్తకావిష్కరణ, సాహిత్య ధోరణులు- పరిణామాలపై చర్చ జరుగుతుందని వివరించారు. విద్యార్థులకు బహుమతుల పంపిణీ జరుగుతుందన్నారు ప్రత్యేకంగా నిర్వహించే పుస్తక ప్రదర్శనలో ప్రముఖ రచయితల పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు.

కుటుంబాలను పోషించలేం!



ప్రభుత్వాస్పత్రి వద్ద ధర్నా చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

చిత్తూరు టౌన్: ఐదునెలల వేతన బకాయిలు చెల్లించాలంటూ నగర ప్రభుత్వాస్పత్రి వద్ద ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులు ధర్నా నిర్వహిస్తున్న విషయం విదితమే. శనివారం జరిగిన నిరసన కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ నెలలుగా జీతాలందకుంటే తమ కుటుంబాలను ఎలా పోషించాలని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికుల బతుకులు రోడ్డున పడేలా ఉందన్నారు. ఇప్పటికే చేసిన అప్పులు తీర్చలేక మానసిక ఆందోళన చెందుతున్నట్లు వాపోయారు. కార్యక్రమంలో కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జయచంద్ర, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్మికులు పాల్గొన్నారు.

మన్నెంకు రచయితల సంఘం నివాళులు

చిత్తూరు అర్బన్: ప్రముఖ కవి, రచయిత మన్నెం శివరామాచారి(75) ఈ నెల 24న మృతిచెందిన విషయం విదితమే. కాగా, శనివారం నగరంలో జరిగిన కార్యాక్రమంలో జిల్లా రచయితల సంఘం ప్రతినిధులు మన్నెం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పలమనేరు రచయితల సంఘం సభ్యుడిగా ఉన్న మన్నెం అనేక కవితలు, శతకాలు రచించారనీ, ఆయన మృతితీరని లోటని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షురాలు రామలక్ష్మి, ప్రధాన కార్యదర్శి జి.సలీం, ఉపాధ్యక్షులు అబ్దుల్‌ఖాదర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉల్లి కొనుగోళ్లకు డిమాండ్

చిత్తూరు లీగల్: ఇటీవల నగర రైతుబజార్‌లో రాయితీ ఉల్లి విక్రయాలు ప్రారంభించిన విషయం విదితమే. శనివారం కర్నూలు నుంచి ఉల్లి లోడు రావడంతో జనం బారులు తీరారు. బయటి మార్కెట్‌లో కిలో ఉల్లి రూ.30 నుంచి రూ.40 వరకు పలుకుతోంది. రైతుబజార్‌లో రూ.22 వంతున విక్రయించడంతో డిమాండ్ పెరిగింది. కాగా, కర్నూలు నుంచి 15 టన్నుల ఉల్లి రాగా, విక్రయాలు ప్రారంభించినట్లు మార్కెటింగ్ అధికారులు పేర్కొన్నారు.

వైసీపీ కార్యకర్తలకు అన్యాయం జరిగితే ప్రతిఘటించండి: పురుషోత్తంరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పురుషోత్తంరెడ్డి

చిత్తూరు సిటీ: వైసీపీ కార్యకర్తలకు జరిగే అన్యాయం పట్ల పార్టీ శ్రేణులు సమైక్యంగా ప్రతిఘటించాలని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం పిలుపునిచ్చారు. శనివారం నగర మార్కెట్‌యార్డు సమీపంలోని కల్యాణ మండపంలో వైసీపీ నవరత్నాల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పార్టీ అభివృద్ధి కోసం వైసీపీ అధినేత జగన్ రూపొందించిన నవరత్నాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జన్మభూమి కమిటీల పేరిట టీడీపీ నాయకులు, కార్యకర్తలు అరాచకాలను సృష్టిస్తున్నారని విమర్శించారు. అధికార పార్టీ నేతల అరాచకాలను ఎండకట్టాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కృష్ణారెడ్డి, గాయత్రి, రాజారత్నంరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, త్రిమూర్తి, తోట పురుషోత్తం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సముచిత పరిహారం చెల్లించాలి

చిత్తూరుక్రైం: బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు సముచిత నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘ నేత సుబ్రహ్మణ్యం నాయుడు డిమాండ్ చేశారు. శనివారం నగర ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ హైవే నిర్మాణానికి ప్రభుత్వం రైతుల నుంచి భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసిందని చెప్పారు. దీనికి సంబంధించి భూములకు మాత్రమే అధికార యంత్రాంగం పరిహారం చెల్లిస్తోందని చెప్పారు. అయితే రహదారి కోసం సేకరించే మామిడి చెట్టుకు రూ.2వేలు, కొబ్బరిచెట్టుకు రూ.వెయ్యి చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇది సముచిత పరిహారం కాదనీ, దీనిపై సోమవారం గుడిపాల మండలం 196-తిమ్మయ్యపల్లె రైతులతో కలసి కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతామని చెప్పారు.

సబ్‌కలెక్టర్‌కు అస్వస్థత
ఆస్పత్రికి తరలింపు


సబ్‌కలెక్టర్‌ను ఆసుపత్రిలోకి తీసుకెళ్తున్న డాక్టర్లు, సిబ్బంది

మదనపల్లె అర్బన్: మదనపల్లె మండలం కోళ్లబైలు పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో శనివారం అందరికీ పక్కా ఇళ్లు(హౌసింగ్ ఫర్ ఆల్)భూమి పూజ కార్యక్రమానికి హాజరైన సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వి కార్యక్రమం ముగిసాక అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే ఆమె తన కారులో స్థానిక ప్రభుత్వాసుపత్రికి చేరుకున్నారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తినాయక్, డాక్టర్ శ్రీరాములు వెంటనే కలెక్టర్‌కు బీపీ, షుగర్ తదితర పరీక్షలు చేసి చికిత్స అందించారు. శరీరంలో బీపీ, షుగర్ ఉన్నట్టుండి తగ్గిపోవడంతో చెమటలు పట్టి, కళ్లు తిరిగి అస్వస్థతకు గురైనట్లు డాక్టర్లు చెప్పారు. రెండు గంటల పాటు విశ్రాంతి తీసుకున్నాక.. విధుల్లో పాల్గొనవచ్చని డాక్టర్లు సబ్‌కలెక్టర్‌కు చెప్పారు. సబ్‌కలెక్టర్ అరగంట పాటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఆ తరువాత కారులో బయలుదేరి బంగ్లాకు వెళ్లారు.

ప్రజా సమస్యలపై తక్షణం స్పందించండి
అధికారులకు జేసీ-2 చంద్రమౌళి ఆదేశం


బాధితుల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న జేసీ-2 చంద్రమౌళి

చిత్తూరు రూరల్: ప్రజా సమస్యలపై అధికారులు తక్షణం స్పందించాలని జాయింట్ కలెక్టర్-2 చంద్రమౌళి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీ, దళిత సంఘాలు, వృద్ధుల సంక్షేమశాఖకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్‌సెల్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ, దళిత సంక్షేమ సంఘాల తరపున 22 అర్జీలందాయి. వీటిలో రెవిన్యూశాఖ-10, సాంఘిక సంక్షేమశాఖ-4, ఎస్సీ కార్పొరేషన్-1, ఇతర శాఖలకు ఒక్కొక్కటి అందాయి. విభిన్న ప్రతిభావంతుల కోసం నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్ కార్యక్రమంలో అధికారులకు 56 అర్జీలందాయి. వీటిలో గృహనిర్మాణశాఖ-8, డీఆర్‌డీఏ-17, పౌర సరఫరాల శాఖ-3, విభిన్న ప్రతిభావంతుల శాఖ-16, డ్వామా-9, శ్రీకాళహస్తి ఆలయానికి సంబంధించి-1, రెవిన్యూశాఖకు 2 అర్జీలందాయి. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ జేడీ టి.విజయ్‌కుమార్, వయోవృద్ధుల సంక్షేమాధికారి శ్రీనివాస్, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసులు, ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

పనిలో నిర్లక్ష్యం ప్రదర్శించే వర్క్ ఇన్‌స్పెక్టర్లను తొలగిస్తా
కలెక్టర్ ప్రద్యుమ్న ఆగ్రహం


వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్: ఇళ్ల నిర్మాణంలో జిల్లా అట్టడగు స్థాయిలో ఉందనీ, ఇందుకు బాధ్యులైన వర్క్ ఇన్‌స్పెక్టర్లను తొలగించేందుకు నివేదిక అందించాలని హౌసింగ్ పీడీ ధనుంజయుడును కలెక్టర్ ఆదేశించారు. శనివారం ఆయన కలెక్టరేట్ నుంచి ఎంపీడీవోలు తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈనెలలో 304 గృహాలు పూర్తయినట్లు హౌసింగ్ అధికారులు వివరించడంపై అసంతృప్తి చెందారు. లక్ష్యం మేరకు 127 మంది వర్క్ ఇన్‌స్పెక్టర్లు ఆరిళ్లు వంతున పూర్తి చేయాల్సినా, 50 శాతం కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బంది వివరాలు అందిస్తే సస్పెండ్ చేస్తానని పేర్కొన్నారు. నీరు-ప్రగతి పనుల్లో పలమనేరు, చిత్తూరు, మదనపల్లె, సర్కిళ్ళ ఈఈలు బాగా పనిచేశారని కొనియాడారు. పుంగనూరు సర్కిల్‌లో అధ్వాన ప్రగతి ఉండడంపై ఆరా తీశారు. సంబంధిత ఈఈ గైర్హాజరవడంతో ఆదివారం ఉదయం 10 గంటల్లోగా తనను కలవాలనీ, లేదంటే ఈఈపై సస్పెన్షన్ వేటు తప్పదని చెప్పారు. సెప్టెంబరు ఆఖరు నాటికి పంట సంజీవని గుంతల తవ్వక లక్ష్యం 35 వేలు ఉండగా, 23 వేల పూర్తయినట్లు పీడీ కూర్మనాథ్ తెలిపారు. పలమనేరు, ములకలచెరువు, మదనపల్లె క్లస్టర్లలో ఈ పనులు నత్తనడకన సాగడంతో, ఈనెల 31లోగా ఏపీడీవోలు సంజాయిషీ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 40 వేల ఎకరాల్లో పండ్ల మొక్కలు నాటేందుకు అవసరమైన 25 లక్షల మొక్కలను నవంబరు ఆఖరులోగా పూర్తి చేయాలని డీఆర్‌డీఏ పీడీని ఆదేశించారు. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో 44,135 ఎకరాల్లో మొక్కలు నాటడం లక్ష్యంకాగా, 34 వేల ఎకరాల్లో పూర్తయిందని సంబంధిత అధికారులు చెప్పారు.

భూమిపూజలో తిట్ల దండకం

- టీడీపీ, వైసీపీ మాటల యుద్ధం
- రసాభాసగా 'హౌసింగ్ ఫర్ ఆల్' కార్యక్రమం



కోళ్లబైలు సర్పంచి మహేష్‌తో చైర్మన్ కొడవలి శివప్రసాద్ వాగ్వాదం - ఎమ్మెల్యే తిప్పారెడ్డికి సర్దిచెప్పి వేదికపై నుంచి పక్కకు తీసుకొస్తున్న టీడీపీ నాయకులు

మదనపల్లె టౌన్: కేంద్రం ప్రవేశపెట్టిన అందరికీ పక్కా ఇళ్లు(హౌసింగ్ ఫర్ ఆల్)పథకం భూమిపూజ రసాభాసగా మారింది. కోళ్లబైలు పంచాయతీలోని బాబుకాలనీ, ఇందిరమ్మ కాలనీల అభివృద్ధి విషయమై టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య మాటల యుద్ధం జరిగింది. మరోపక్క స్థానికులు కూడా తిరగబడడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుని సమావేశం అర్ధాంతరంగా ముగిసింది. హౌసింగ్ ఫర్ ఆల్ పథకంలో మదనపల్లె మున్సిపాలిటీలో అర్హులైన పేదలకు ఇళ్ల నిర్మాణానికి మదనపల్లె మండలం కోళ్లబైలు పంచాయతీలో 29 ఎకరాల భూమిని ప్రభుత్వం గుర్తించింది. బహుళ అంతస్థుల జీ+3 తరహాలో నిర్మించే ఈ గృహాలకు శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సబ్‌కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్, మాజీ ప్రజాప్రతినిధులు బి.నరేష్‌కుమార్‌రెడ్డి, దొమ్మలపాటి రమేష్‌లతో పాటు టీడీపీ సీనియర్ నాయకుడు గంగారపు రామ్‌దాస్‌చౌదరి, వైసీపీ నాయకులు హాజరయ్యారు. ముందుగా సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వి భూమిపూజ చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతర జరిగిన బహిరంగ సమావేశంలో కోళ్లబైలు సర్పంచి మహేష్ మాట్లాడుతూ పట్టణ వాసులకు పంచాయతీలో ఇళ్ల మంజూరు చేశారని అయితే మౌలిక సదుపాయాలు ఎవరు కల్పిస్తారని ప్రశ్నించారు. దీనికి స్థానికులు కూడా స్వరం కలపడంతో సమాధానం చెప్పలేక అధికారులు, నాయకులు ఉక్కిరిబిక్కిరయ్యారు. వేదికపై ఉన్న కొందరు టీడీపీ నాయకులు ప్రభుత్వ కార్యక్రమాన్ని రాజకీయం చేస్తున్నారంటూ సర్పంచితో వాగ్వాదానికి దిగారు.

మున్సిపల్ చైర్మన్ శివప్రసాద్ కలుగచేసుకోగా అక్కడున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు దూసుకొచ్చి ఇక్కడ ఎలాంటి అభివృద్ధి జరగలేదని పంచాయతీ, మున్సిపల్ అధికారులు ఒకరిపై మరొకరు వేసుకుంటూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ మండిపడ్డారు. సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వీ మాట్లాడుతూ కోళ్లబైలు పంచాయతీలో హౌసింగ్ ఫర్ ఆల్ పథకంలో సేకరించిన 29 ఎకరాల్లో 60 శాతం స్థలంలో నిర్మాణాలు, 40 శాతం స్థలంలో మౌలిక వసతులు కల్పిస్తామని ఈ కాలనీల అభివృద్ధి బాధ్యత మున్సిపాలిటీ పరిధిలోనే ఉంటుందన్నారు. ఎమ్మెల్యే తిప్పారెడ్డి మాట్లాడుతూ అపార్ట్‌మెంట్ తరహాలో మూడు కేటగిరిల్లో నిర్మాణం చేపడుతామని చెబుతున్నా వాటిపై స్పష్టత లేదని, కోళ్లబైలు, ఇందిరమ్మ కాలనీల్లో కనీస వసతులు కల్పించడంలో మున్సిపల్ అధికారులు ప్రజలకు సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. దీనిపై చైర్మన్ శివప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్సీగా అయిదేళ్ళ, ఎమ్మెల్యేగా మూడేళ్ల ఉన్న మీరు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతుండగా టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రాటకొండ మధుబాబు అడ్డుకుంటూ మదనపల్లె సమస్యలపై ఏనాడైనా అసెంబ్లీలో చర్చించారా అంటూ ప్రశ్నించారు. ఆగ్రహించిన ఎమ్మెల్యే మధుబాబుతో వాగ్వాదానికి దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇంతలో వేదికపై ఉన్న టీడీపీ నాయకులు ఎమ్మెల్యేకి సర్దిచెప్పి సమావేశాన్ని అర్ధాంతరంగా ముగించారు. ఈ సమావేశంలో లయన్స్ భాస్కర్‌నాయుడు, టౌన్ బ్యాంకు చైర్మన్ ఎన్.విద్యాసాగర్, ఏఎంసీ చైర్మన్ ఆర్.గుర్రప్పనాయుడు, పట్టణ అధ్యక్షుడు పులి మోహన్, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్గో సర్వీసుల ద్వారా
ఐదేళ్లలో రూ.500 కోట్ల ఆదాయం లక్ష్యం

వైట్‌కార్డు ఉన్నవారికి వనితా ఫ్యామిలీ క్యాట్ కార్డు

ఆర్టీసీ ఆర్ఎం నాగశివుడు


మాట్లాడుతున్న ఆర్ఎం నాగశివుడు

మదనపల్లెటౌన్: ఆర్టీసీ నష్టాలను తగ్గించుకునేందుకు యాజమాన్యం కొత్త పద్ధతులను ఎంచుకున్నట్లు రీజనల్ మేనేజర్ నాగశివుడు తెలిపారు. స్థానిక వన్, టు డిపో కార్మికులు, అధికారులతో శనివారం ఆర్ఎం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాయం పెంచుకునేందుకు అందుబాటులో ఉన్న ఇతర మార్గాలపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. గతేడాది జూన్‌లో ప్రారంభించిన కార్గో సర్వీసు ద్వారా సంస్థకు రూ.10 కోట్ల మేర ఆదాయం చేకూరిందన్నారు. ఈ క్రమంలోనే ఇప్పటివరకు ఆర్టీసీలో ఒప్పందం ఉన్న ఏఎన్ఎల్ సర్వీసులను పూర్తిగా రద్దు చేసుకుని ఆర్టీసీయే పూర్తిగా కార్గో సర్వీసును నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రయాణికుల రవాణాలో విశేష ఆదరణ కలిగిన ఆర్టీసీ కార్గో(వస్తువుల) రవాణలోనూ ప్రజల్లో ఆదరణ సాధించగలదన్నారు. సరైన సమయంలో సరుకులు డెలివరి చేయగలిగితే రానున్న ఐదేళ్లలో ఆదాయం రూ.500 కోట్లకు చేరుకోవడం పెద్దకష్టమేమీకాదన్నారు. అలాగే తెలుపు రంగు రేషన్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వనితా ఫ్యామిలి క్యాట్ కార్డులు ఉండేలా సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. వనితా క్యాట్ కార్డుల వల్లే కలిగే ప్రయోజనాలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరు వనితా క్యాట్ కార్డులు కొనుగోలు చేసేలా చూడాలన్నారు. రూ.100తో రెండేళ్ల కాలపరిమితితో కుటుంబ సభ్యులందరికి బీమా సౌకర్యం, ప్రయాణచార్జీలో పది శాతం రాయితీ ఇస్తున్న పథకం ప్రపంచంలోనే ఎక్కడా లేదని, ఇది ఒక ఆర్టీసీ సంస్థలోనే ఉందన్నారు. ఎవరైనా ముందుకొచ్చి వంద ఫ్యామిలీ క్యాట్ కార్డ్‌లకు స్పాన్సర్‌షిప్ ఇస్తే కార్డులపై వారిపేరు ముద్రిస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంలు రాజా గజలక్ష్మి, కె.పెద్దన్నశెట్టి, శివప్రసాద్, ధనలక్ష్మి, నిరంజన్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

తిరుపతి రైల్వేస్టేషన్‌లో ఏడీఆర్ఎం తనిఖీలు

తిరుపతి (రవాణా): తిరుపతి రైల్వేస్టేషన్‌ను శనివారం గుంతకల్లు రైల్వే డివిజన్ అడిషనల్ డివిజన్ మేనేజర్ (ఏడీఆర్ఎం) కేవీ సుబ్బరాయుడు తనిఖీ చేశారు. అంతకుముందు చింతలచేను వద్ద ఉన్న మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని (వాటర్ రీ సైక్లింగ్ ప్లాంట్) పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. తిరుపతి రైల్వేస్టేషన్ నుంచి వెళ్లే డ్రైనేజీ నీటిని రీసైక్లింగ్ ప్లాంట్‌కు తరలిస్తామన్నారు. తిరిగి ఆ నీటిని కోచ్‌లు శుభ్రం చేయడానికి, టాయిలెట్స్‌కు వినియోగించనున్నట్లు తెలిపారు. దీన్ని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఎల్‌వో సత్యనారాయణ, స్టేషన్ మేనేజర్ సుబోధ్‌మిత్ర, శివప్రసాద్‌రెడ్డి, డీఈ రామారావు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాల మంజూరులో లబ్ధిదారుల ఎంపిక

జాబితాను అప్‌డేట్ చేయండి: కలెక్టర్


కారును స్వయంగా నడుపుతూ కండిషన్ పరిశీలిస్తున్న కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల సబ్సిడీ రుణాల మంజూరు కోసం ఎంపిక చేసిన లబ్ధిదారుల ఆన్ లైన్ జాబితాను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న ఆదేశించారు. స్టాండప్ ఇండియా పథకం కింద పెనుమూరు మండలం చెరువు ముందరవూరు నివాసి రోజా కారు కోసం దరఖాస్తు చేసుకుంది. వాహనం మంజూరు కాగా, శనివారం కలెక్టర్ ఆమెకు కారు తాళాన్ని అందజేశారు. అంతకుముందు స్వయంగా ఆయన సరదాగా కారు నడిపి కండిషన్ పరిశీలించారు. వాహనం ద్వారా అధిక ఆదాయాన్ని పొందాలని రోజాకు సూచించారు. జిల్లాలో 19,745 మంది లబ్ధిదారులు సబ్సిడీ రుణాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. వారం రోజులుగా మండల, మున్సిపాలిటీ స్థాయిలో ఇంటర్వ్యూలు జరిపినట్లు వివరించారు. జన్మభూమి కమిటీలు ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను అధికారులు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో ఉంచాలని సూచించుడు. ఈ బాధ్యతలను ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కనక నరసారెడ్డి, జడ్పీ ఇన్‌చార్జి సీఈవో రవికుమార్ చూడాలన్నారు. వీటిని ప్రతి రోజు తాను పరిశీలిస్తానని వివరించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ ఈడీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పలు మండలాల్లో వర్షం

చిత్తూరు కలెక్టరేట్: కొద్దిరోజులుగా జిల్లావ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు రైతుల్లో ఆనందం నింపుతున్నాయి. గడచిన 48 గంటల్లో అత్యధికంగా పెద్దమండ్యంలో 89 మి.మీ., అత్యల్పంగా తంబళ్ళపల్లె మండలంలో 0.6 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఇక.. ములకలచెరువులో 4.4, పీటీఎంలో 5, బి.కొత్తకోటలో 2.4, కురబలకోటలో 3.4, గుర్రంకొండలో 27.2, కలకడలో 39.6, కేవీపల్లెలో 32.4, ఎర్రావారిపాళెంలో 22.4, తిరుపతి అర్బన్‌లో 14.4, రేణిగుంటలో 9.6, ఏర్పేడులో 0.6, శ్రీకాళహస్తిలో 8.8, తొట్టంబేడులో 6.2, బి.ఎన్.కండ్రిగలో 26.8, వరదయ్యపాళెంలో 20.2, సత్యవేడులో 8.8, నాగలాపురంలో 8.4, పిచ్చాటూరులో 12.4, విజయపురంలో 7.6, నింద్రలో 12.4, కేవీబీపురంలో 12, నారాయణవనంలో 6, వడమాలపేటలో 13.2, తిరుపతి రూరల్‌లో 6.2, రామచంద్రాపురంలో 23.2, చంద్రగిరిలో 8.2, చిన్నగొట్టిగల్లులో 21.8, రొంపిచెర్లలో 13.8, పీలేరులో 30, కలికిరిలో 37, వాల్మీకిపురంలో 10.2, నిమ్మనపల్లెలో 12.8, మదనపల్లెలో 3.2, పుంగనూరులో 1.8, సదుంలో 31.2, పులిచెర్లలో 36.4, పాకాలలో 37.2, వెదురుకుప్పంలో 8.6, పుత్తూరులో 13.2, నగరిలో 2.6, కార్వేటినగరంలో 5.4, శ్రీరంగరాజపురంలో 8.8, పాలసముద్రంలో 5.4, గంగాధరనెల్లూరులో 29.8, పెనుమూరులో 25, పూతలపట్టులో 11.4, తవణంపల్లెలో 1.2, చిత్తూరులో 2, గుడిపాలలో 5.4, బంగారుపాళ్యంలో 6.2, పలమనేరులో 17.2, గ ంగవరంలో 18.8, పెద్దపంజాణిలో 5.2, బైరెడ్డిపల్లెలో 2.8, వి.కోటలో 7, రామకుప్పంలో 13.4, శాంతిపురంలో 6.2, గుడుపల్లెలో 2.8, కుప్పంలో 5 మి.మీ. వర్షపాతం నమోదైంది.

చెరువు కట్టకు గండి: 15 ఎకరాల్లో పంట నష్టం



నీట మునిగిన వరిపైరు - గండిపడిన అలమరాతి చెరువు మొరవ

పెద్దమండ్యం: మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి దిగువపల్లె పరిధిలోని అలమరాతిచెరువు(బండెమ్మ చెరువు)కు గండి పడింది. దీంతో చెరువు కింద సాగుచేసిన సుమారు 15 ఎకరాలలో వరి పంట కొట్టుకుపోయింది. మొరవ కాలువ నిర్వహణ సరిగా లేక కంపచెట్లతో నిండిపోవడంతో గండిపడింది. ఈ చెరువు కింద 128 ఎకరాల ఆయకట్టు ఉండగా ప్రస్తుతం 60 ఎకరాలలో వరినాట్లు వేశారు. కడప జిల్లా గాలివీడు మండలం దానంరెడ్డిగారిపల్లె, పెద్దమండ్యంలోని దిగువపల్లె, మండోళ్లపల్లెలకు చెందిన రైతుల ఆయకట్టు భూములు ఈ చెరువుకింద ఉన్నాయి. అధికారులు చర్యలు తీసుకుని మొరవ మరమ్మతులు చేపట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. దిగువపల్లె సర్పంచX విశ్వనాథరెడ్డి, వీఆర్వో సుగుణమ్మ, ఇరిగేషనX ఏఈ మహబూబ్‌బాషా పంటలను పరిశీలించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతు పనులు చేపడతామని రైతులకు తెలిపారు.

నేడు మినీ బాస్కెట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

చిత్తూరు కల్చరల్: నగర డీఎస్‌ఏ స్టేడియంలో ఆదివారం మినీ బాస్కెట్‌బాల్ జిల్లా బాలబాలికల జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు చెంగల్రాయ నాయుడు తెలిపారు. 2004, జనవరి 1 తర్వాత జన్మించిన బాలబాలికలు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని వివరించారు. ప్రతి క్రీడాకారుడు తమ వెంట ఆధార్‌కార్డును తీసుకుని రావాలని కోరారు.

29న చిత్తూరులో జాతీయ క్రీడాదినోత్సవం

నగర డీఎస్‌ఏ స్టేడియంలో ఈనెల 29న జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించనున్నట్లు డీఎస్డీవో బాలాజీ తెలిపారు. దీనిని పురస్కరించుకొని ఇదే మైదానంలో ఈనెల 28న విద్యార్థులకు జిల్లాస్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా బాలికలకు కబడ్డీ, ఖోఖో, తైక్వాండో, బాలురకు వాలీబాల్, హాకీ పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. గెలుపొందిన క్రీడాకారులకు జాతీయ క్రీడాదినోత్సవంలో ట్రోఫీలు బహూకరిస్తామనీ, ఇతర వివరాలకు నెం.08572-234619ను సంప్రదించాలని ఆయన సూచించారు.

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు సిటీ: జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని ప్రభుత్వ, జడ్పీ, మండల పరిషత్, పురపాలక, ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఇందుకు అర్హులన్నారు. 20 ఏళ్లకు పైబడి సర్వీసు ఉండి, మండలస్థాయిలో అవార్డు పొందిన టీచర్లు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. డీఈవో, ఉప విద్యాశాఖాధికారి, ఎంఈవో కార్యాలయాల్లో వీటిని పొందవచ్చని చెప్పారు. కాగా, 50 పేజీలకు మించని దరఖాస్తులను ఈనెల 31వతేదీలోగా ఎంఈవో, డీవైఈవో కార్యాలయాల్లో సమర్పించాలని కోరారు. గడువు మీరిన వాటిని స్వీకరించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించండి

పశుసంవర్ధక శాఖ జేడీ వెంకటరావు

చిత్తూరు సిటీ: జిల్లావ్యాప్తంగా 24వ విడత గాలికుంటు నివారణ టీకా కార్యక్రమం శనివారం నుంచి ప్రారంభించినట్లు పశుసంవర్ధకశాఖ జేడీ వెంకటరావు తెలిపారు. 8,32,107 డోసులను అందుబాటులో ఉంచామని, అవకాశాన్ని పాడిరైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా, వ్యాధి సోకిన పశువులకు జ్వరం వస్తుందనీ, కళ్ళు ఎర్రబడి నీరుకారుతూ ఉండడం గుర్తించాలన్నారు. సరిగా నిలబడక పోవడం, చిగుళ్ల ఎర్రబడి నాలుక పొర ఊడిపోవడం, అధికంగా సొంగ కారడం, గిట్టలు ఊడిపోవడం, చూలు నిలవక పోవడం తదితర లక్షణాలు గాలికుంటు వ్యాధిగా చెప్పవచ్చని ఆయన పేర్కొన్నారు.









వివిధ రూపాల్లో కొలువైన వినాయకులు: చిత్తూరులో ఉపాధ్యాయుడిగా -కాణిపాక ఆలయంలో నృత్యకారుడిగా-శ్రీకాళహస్తిలో వృద్ధ వినాయకుడు-చిత్తూరులో సూపర్‌మాన్ -మదనపల్లెలో బాహుబలి-బి.కొత్తకోటలో సాయిబాబాకు వినాయకుడి వేషం-తుమ్మలగుంటలో సాయిబాబా వేషం

వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలకు అంకురారోపణ

ఐరాల(కాణిపాకం): స్వయంభు కాణిపాక వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలు శనివారం ధ్వజారోహణం, అంకురారోపణతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయంలో అర్చకులు మూలవిరాట్‌కు వైభవంగా పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం అణివేటి మండపంలోని స్వర్ణ ధ్వజస్తంభాన్ని అభిషేకించి, అనుజ్ఞ, గణపతిపూజ, మృతఃసంగ్రహణం, వాస్తుశాంతి, నవసంధి బలి, పుణ్యాహవచనం, మూషికయాగం జరిపారు. ధ్వజపటానికి పూజ జరిపి ధ్వజస్తంభానికి అభిషేకం నిర్వహించారు. ఉదయం 7.45 నుంచి 8.45 గంటల నడుమ చిత్తానక్షత్రం, యుక్తశుభ కన్యాలగ్నంలో వేదమంత్రాల ఘోష నడుమ ధ్వజారోహణాన్ని ఘనంగా జరిపారు. సాయంత్రం ఆలయంలో బ్రహ్మోత్సవాలకు అంకురారోపణ నిర్వహించారు. ముందుగా ఆలయ అణివేటి మండపంలో యాగశాల ఏర్పాటు చేశారు. పుట్టమన్నుతో నింపిన 108 కలశాల్లో నవధాన్యాలు పోసి ఉంచారు. తర్వాత అంకురోపణ, కలశ స్థాపన, రక్షాధారణ, చతుర్వేదస్వస్తి పూర్తి చేశారు. ప్రధాన అర్చకుడు ధర్మేశ్వర్ గురుకుల్ ఆలయ ఈవో పూర్ణచంద్రరావుకు, అటు ఉత్సవమూర్తికి భక్తిశ్రద్ధలతో రక్షాబంధనం కట్టారు. వినాయకస్వామికి రక్షగా ఆయన ఆయుధం త్రిశూలాన్ని రక్షగా ఉంచి కట్టారు. కాగా, రక్షా బంధనం ధరించిన వారు బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు గ్రామ పొలిమేరలు దాటరాదన్నది నియమం.

మూలవిరాట్‌కు ప్రత్యేక నైవేద్యం..

బ్రహ్మోత్సవాలతోపాటు, ప్రత్యేక ఉత్సవాలను 21 రోజుల పాటు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా నిత్యం మూలవిరాట్‌కు ప్రత్యేక నైవేద్యం సమర్పించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా వేకువజామున మిరియాల పొంగలి, 11 గంటలకు చిత్రాన్నం, పెరుగన్నం, సుండలతో పాటు నవగ్రహాలకు పిలాన్నం సమర్పిస్తారు. భక్తిశ్రద్ధలతో తయారు చేసిన నైవేద్యాన్ని వాయిద్యాల సందడి నడుమ ఆలయానికి తీసుకొచ్చి స్వామికి సమర్పిస్తారు.

హంస వాహనంపై వరసిద్ధుడి వైభోగం

వరసిద్ధుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి స్వామి హంస వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.కాణిపాకం, అగరంపల్లె, కారకాంపల్లె, వడ్రాంపల్లె, తిరువణంపల్లె శీర్‌కరుణీకర్ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. రాత్రి ఆలయ అలంకార మండపంలో సిద్ధిబుద్ధి సమేత వినాయకస్వామిని సుందరంగా ముస్తాబు చేశారు. అనంతరం ఉత్సవవిగ్రహాలను హంస వాహనంపై కొలువుదీర్చి భాజాభజంత్రీల నడుమ పురవీధుల్లో ఊరేగించారు.

నేడు కాణిపాకంలో...

కాణిపాక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామికి నెమలి వాహనసేవ నిర్వహించనున్నారు. కాణిపాకం, చినకాంపల్లె, కొత్తపల్లె, చిగరపల్లె, అగరంపల్లె, వడ్రాంపల్లె, దామరగుంట, కురప్పల్లె రెడ్డి వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించనున్నారు.





పుత్తూరులో నాట్య గణపతి - తిరుపతిలో రైతులకు రుణమాఫీ కోరుతున్న వినాయకుడు

వైభవంగా చవితి వేడుకలు

ప్రభుత్వం తరపున వరసిద్ధుడికి పట్టువస్త్రాల సమర్పణ

ఐరాల (కాణిపాకం): ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకంలో శుక్రవారం వినాయక చవితి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆలయ అణివేటి, సుపథ మండపాలను పుష్పాలు, విద్యుద్దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ఉదయం కాకర్లవారిపల్లెకు చెందిన గాలి మునస్వామి నాయుడు ఉభయదారుడిగా వ్యవహరించగా, అర్చకులు మూలవిరాట్‌కు అభిషేకం నిర్వహించారు. అనంతరం అలంకార మండపంలో వినాయక వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. చవితి సందర్భంగా గత ఏడాదికంటే ఈమారు ఆలయానికి భక్తుల తాకిడి తగ్గింది.కాగా బ్రహోత్సవాలకు ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు శు క్రవారం స్వామికి పట్టువస్త్రాలను సమర్పించారు. టీడీపీ నాయకుడు మహదేవ నాయుడు కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించి మణికంఠేశ్వర, వరదరాజస్వామికి వారికి పట్టువస్త్రాలను సమర్పించారు.



మూషిక ధ్వజపటానికి హారతి ఇస్తున్న ఆలయ అర్చకులు ధర్మేశ్వరగురుకుల్



శుక్రవారం రాత్రి ఉత్సవ విగ్రహాలను తీసుకొస్తున్న ఈవో పూర్ణచంద్రరావు, ఉభయదారులు



తుమ్మలగుంటలో గణనాథుడి రూపంలో ప్రసాదం


రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి: పైడికొండల

విస్తారంగా వర్షాలు కురిసి రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల పేర్కొన్నారు. వరసిద్ధుడికి పట్టువస్త్రాలను సమర్పించిన ఆయన మాట్లాడుతూ కాణిపాక ఆలయ అభివృద్ధికి అధికారుల కృషి బాగుందని కితాబిచ్చారు. బ్రహ్మోత్సవాల బ్రోచర్, బుక్‌లెట్‌లో మంత్రి పేరు చివరి పేజీలో లేకపోవడంపై పలువురు అధికారులను ప్రశ్నించారు. స్పందించిన మంత్రి చిన్నపాటి అంశాలపై రాద్ధాంతం తగదని సూచించారు. కాగా చవితిని పురస్కరించుకుని ఎమ్మెల్యేలు సత్యప్రభ, సునీల్‌కుమార్, ట్రాన్స్‌కో సీఎండీ దొర, డీఐజీ ప్రభాకరరావు, జిల్లా జడ్జి దుర్గారావు, కలెక్టర్ ప్రద్యుమ్న, ఎస్పీ రాజశేఖర్‌బాబు, మేయర్ కటారి హేమలత, టీటీడీ సీవీఎస్వో రవికుమార్, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. కాణిపాక విఘ్నేశ్వర యువజన సంఘం ప్రతినిధులు స్వామికి పుష్పకావళ్లను సమర్పించారు. శుక్రవారం రాత్రి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సిద్ధిబుద్ధి సమేత వరసిద్ధి వినాయకస్వామి ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊరేగించారు.



తిరుపతిలో కురుక్షేత్రంలో కృష్ణరూపంలో వినాయకుడు









స్వామి సేవలో పాల్గొన్న మంత్రి మాణిక్యాలరావు - పుష్పాలతో అలంకరించిన అణివేటి మండపం




స్వామి వారికి పట్టు వస్త్రాలు అందిస్తున్న మహదేవ నాయుడు కుటుంబ సభ్యులు - ఈవో పూర్ణచంద్రరావుకు రక్షను కడుతున్న అర్చకులు ధర్మేశ్వరగురుకుల్



తిరుపతి పెద్దకాపులే ఔట్‌లో రైతు గణపతి





తిరుపతిలో బహుముఖ గణపతి - చిత్తూరులో గడ్డి వినాయకుడు - వాల్మీకిపురంలో హనుమంతుని అధిరోహించిన వినాయకుడు



గొడుగులను అందిస్తున్న గోపాల్

వరసిద్ధుడికి గొడుగుల వితరణ

వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని చెన్నైకి చెందిన గోపాల్ 11 గొడుగులను శుక్రవారం వితరణగా అందించారు. మూషిక మండపంలో ఆయన్ను వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారు. కాగా వరసిద్ధుడి మాలధారణ చేసిన భక్తుల కోసం శుక్రవారం కాణిపాకంలో ఈవో పూర్ణచంద్రరావు ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు.స్వామి మాల ధరించిన భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈవో ఈ ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు.



స్వామి సేవలో పాల్గొన్న భక్తులు





తిరుపతిలో రుద్రాక్షల గణపతి - కాణిపాక ఆలయంలో బాహుబలి వినాయకుడు - గంగవరంలో గోవర్ధనగిరిధారి

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహర్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్ లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్ తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెస్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్ లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్ చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్ లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్ లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జీఎస్ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, కౌష్‌బీర్ కౌర్ - అథ్లెటిక్స్, అరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్‌రాం దేబేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజరా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్ సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్సలెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్ట్జ్ పొడి, ఇసుక, కొన్ని

ఫైబర్ సిమెంట్ బోర్డులు



రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● ధృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్ గా కనిపిస్తాయి.

వినియోగం: ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లై ఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్టులాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసక ● సిలికా పొడి ● రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీ ప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లను టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 244 సెం.మీ)

పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

తెలుగు తేజానికి ఘన స్వాగతం





ఉపరాష్ట్రపతిగా తొలిసారిగా విజయవాడ గడ్డపై అడుగుపెట్టిన వెంకయ్య బెజవాడలో అపూర్వ స్వాగతం లభించింది. గన్నవరం విమానాశ్రయం నుంచి పౌరసన్మానం నిర్వహించిన వెలగపూడి వరకూ 23 కిలోమీటర్ల మేర రోడ్లకిరువైపులా విద్యార్థులు, ప్రజలు బారులుతీరారు. వెంకయ్యనాయుడు ఉదయం 8.40గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు నాయుడు, గవర్నర్ ఈఎల్ నరసింహన్‌తో పాటు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్‌పై సీతమ్మ పాదాల వరకు ర్యాలీగా వెళ్లారు. దారి పొడవునా విద్యార్థులు స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనంలో వెంకయ్యనాయుడు, చంద్రబాబు, గవర్నర్ నరసింహన్‌లు సచివాలయానికి వెళ్లారు. ఘన స్వాగతంలో భాగంగా ప్రత్యేక కళాప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు మూడు గంటల సేపు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. నగరంలో ఎక్కడ చూసిన ట్రాఫిక్ స్తంభించింది.



వెంకయ్య నాయుడుని ఆశీర్వదిస్తున్న టీటీడీ వేదపండితులు



మెమెంటో అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ



డప్పుమేళాలతో స్వాగతం



థింసా నృత్యాలతో స్వాగతం




భారీ జెండాలతో అట్టహాసంగా...



ర్యాలీలో హైలెట్ వినాయక వేషధారణ

కిక్కిరిసిన వి.కోట సంత

వి కోట : బక్రీదు పండుగ సమీపించడంతో వి కోటలో జరిగిన సంత పొట్టేళ్లతో సందడిగా మారింది. వారం రోజుల్లో పండుగ ఉండడంతో పొట్టేళ్లను కొనేందుకు జనం పోటీలు పడ్డారు. కొమ్ములు తిరిగిన పొట్టేళ్లను కొనుగోలు చేసేందుకు కొనుగోలుదారులు పోటీ పడ్డారు. అంబూరుకు చెందిన వ్యాపారి గరిష్టంగా ఒక పొట్టేలును రూ.90వేలకు కొనుగోలు చేశారు. పొడుగాటి చెవులున్న కాశ్మీరిరకం మేక పోతులు ఎంతో ఆకర్షణగా నిలిచాయి. శనివారం ఒక్కరోజే వి కోట సంతలో కోటి రూపాయలకు పైగా వ్యాపారం జరిగినట్లు అంచన.





పలమనేరు పట్టణంలోని ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు



పాతపేటలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం

చల్లంగ చూడు వినాయకా !

వాడవాడలా చవితి ఉత్సవాలు

పలమనేరు రూరల్ :వినాయక చవితి పండుగ సందర్భంగా వాడవాడలా వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తులు పూజలు నిర్వహించారు. పలమనేరులోని శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయంలో వెలసిన వరసిద్ధి వినాయకస్వామికి ప్రత్యేక అభిషేకాలు ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉన్న నాగదేవత పుట్టకు, నాగల రాళ్లకు పూజలు చేసి మహిళలు మొక్కుబడులు చెల్లించుకున్నారు. పలమనేరు పట్టణంలోని ప్రతి వీధిలోనూ, మండలంలోని ప్రతి పల్లెల్లోనూ యువకులు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. జిల్లా టీడీపీ కోశాధికారి ఆర్వీ బాలాజీ పట్టణంలోని పలు వినాయక విగ్రహాలను సందర్శించి పూజలు చేశారు. భారీ వినాయక విగ్రహాలను టెంపో స్టాండ్, మార్కెట్ కమిటీ, రంగాపురం, కసాయి వీధి, పాతపేటలోని మునినారాయణ శెట్టి వీధి, చర్చి వీధులల్లో భారీ విగ్రహాలను ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

గంగవరంలో

మండలంలోని గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలను వీధుల్లో ప్రతిష్ఠించారు. వివిధ రకాల వినాయకుళ్లను ప్రతిష్ఠించి మూడు, ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి జలధి కార్యక్రమం నిర్వహిస్తారు. సాయినగర్‌లో గోవరన్థ పర్వతాన్ని ఎత్తుకొని ఉన్నట్లు ఉన్న కృష్ణ వినాయకుడి విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మండపాల వద్ద ప్రతి రోజూ రాత్రి పాట కచ్చేరి సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

674 ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

పలమనేరు రూరల్ : కేంద్ర ప్రభుత్వ ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం కింద శనివారం గంటావూరు కాలనీలో పలమనేరు మున్సిపల్ వైస్ ఛైర్మన్ చాంద్‌బాషా, కమీషనర్ రామచంద్ర రావు ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ చాంద్‌బాషా మాట్లాడుతూ కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా వెంకయ్యనాయుడు ఉన్నప్పుడు 2.25 లక్షల ఇళ్లు రాష్ట్రానికి మంజూరు చేశారన్నారు. ప్రస్తుతం ఆయన ఉపరాష్ట్రపతి హోదాలో అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడుతో కలసి ఈ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారన్నారు. ఇందులో భాగంగా పలమనేరు, మదనపల్లె మున్సిపాలిటీల్లో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. హౌసింగ్ డీఈ కరుణాకర రెడ్డి మాట్లాడుతూ పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని గంటావూరులో 9.86 ఎకరాల విస్తీర్ణంలో 22 అపార్టుమెంట్లు నిర్మిస్తామన్నారు. ఒ క్కొక్క అపార్టుమెంట్‌లో 32 ఇళ్లు నిర్మిస్తామన్నారు. త్వరలో లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా పూర్తి చేస్తామన్నారు. ఈ అపార్టుమెంట్‌లను నిర్మించడానికి ఆన్ లైన్ విధానం ద్వారా కాంట్రాక్టర్లకు అప్పగించడం జరుగుతుందన్నారు. త్వరలో ఈ అపార్టుమెంట్‌ను నిర్మించి లబ్ధిదారులకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న వైస్ ఛైర్మన్ చాంద్‌బాషా

మహిళా చట్టాలపై అవగాహన పెరగాలి

పలమనేరు రూరల్ : విద్యార్థినులు మహిళా చట్టాలపై అవగాహన పెంచుకొని మెరుగైన జీవనం సాగించేందుకు కృషి చేయాలని పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. పలమనేరు బాలికల గురుకుల పాఠశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఇంటర్, పదవ తరగతి విద్యార్థినులకు న్యాయ విజ్ఞానంపై అవగాహన కల్పించారు. మహిళా చట్టాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ఎస్ఐ రాంభూపాల్, పాఠశాల హెచ్‌ఎం సరస్వతి, కోర్టు సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



పలమనేరు బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాసులు

జాతీయ రహదారిపై స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

గంగవరం : మండలంలోని చెన్నై - బెంగుళూరు జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణ కోసం గంగవరం పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేస్తున్నారు. బెంగుళూరు నుంచి తిరుమలకు అత్యధిక సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. గండ్రాజుపల్లె నుంచి క్యాటిల్‌ఫారం వరకు అత్యంత ప్రమాదకర మలుపులు ఉన్నాయి. మలుపుల వద్ద ప్రతి రోజూ ప్రమాదాలు జరుగుతుండడంతో ప్రమాదాల నివారణ కోసం మామడుగు క్రాస్, గోశాల, పత్తికొండ క్రాస్, ఆంజనేయస్వామి గుడి వద్ద, మర్రిమాకులపల్లె క్రాస్, గండ్రాజుపల్లె, జంగాళపల్లె క్రాస్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తున్నారు.



మర్రిమాకులపల్లె వద్ద జాతీయ రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తున్న పోలీసులు

బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యునిగా హరికృష్ణ

పలమనేరు : పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) జిల్లా కార్యవర్గ సభ్యునిగా పెద్దపంజాణి మండలం నాగిరెడ్డిపల్లె పంచాయితీ గౌదమాకుపల్లెకు చెందిన హరికృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మదాస్ లోకేష్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరికృష్ణ గతంలో విద్యార్థి సంఘంలో సభ్యునిగా ఉండి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం చురుగ్గా పాల్గొన్నారన్నారు. హరికృష్ణ మాట్లాడుతూ బీజేపీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తాన్నన్నారు. తనను ఏకగ్రీవంగా బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యునికిగా ఎంపిక చేసేందుకు మద్దతు తెలిపిన జిల్లా అధ్యక్షులు మదాస్ లోకేష్‌కు, పలమనేరు పట్టణ బీజేపీ అధ్యక్షులు నక్కా రామచంద్రయ్యకు, పట్టణ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

గంగవరం : మండలంలోని కల్లుపల్లె బస్ షెల్టర్‌లో మృతి చెందిన అనాథ వృద్ధురాలికి గ్రామస్థులు శనివారం అంత్యక్రియలు చేశారు. శుక్రవారం రాత్రి వర్షం పడుతుండడంతో ఎక్కడి నుంచో వచ్చి బస్ షెల్టర్‌లో తలదాచుకుందని ఉదయం చూస్తే శవమై కనిపించడంతో గ్రామస్థులు అందరూ కలసి అనాథ వృద్ధురాలి శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. వృద్ధురాలు పచ్చ చీర, నీలం రంగు జాకెట్ వేసుకొని ఉందని చుట్టుపక్కల గ్రామాలలో విచారించగా పరిచయం లేని వృద్ధురాలిగా తెలియడంతో తామే అంత్యక్రియలు నిర్వహించినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు.



మృతి చెందిన అనాథ వృద్ధురాలు

అంగన్ వాడీ వర్కర్ల ధర్నా

పలమనేరు : పట్టణంలోని సీడీపీవో కార్యాలయం ఎదుట శనివారం అంగన్ వాడీ వర్కర్లు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అంగన్ వాడీ కేంద్రాలను విలీనం చేసే ప్రతిపాదనలను వెంటనే విరమించుకోవాలని మున్సిపాలిటీలో అంగన్ వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించాలని, స్థానిక కేంద్రాలను పాత పద్ధతిలో అక్కడికక్కడే కొనసాగించాలని అంగన్ వాడీ వర్కర్లను విరాళాలు సేకరించాలని వేధించే అధికారుల వేధింపులు మానుకోవాలని, బకాయిలు ఉన్న నాలుగు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని అంగన్ వాడీ కేంద్రాల్లో నారాయణ విద్యాసంస్థల ప్రతినిధి అయిన సంగీత పెత్తనం, వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ వర్కర్లు, యూనియన్ నాయకులు ఓబులరాజు, గిరిధర్ మూర్తి పాల్గొన్నారు.

సినిమా గైడ్

పద్మశ్రీ : అర్జున్‌రెడ్డి
మంజునాథ : వివేకం
రంగమహల్ : జయజానకి నాయక



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో

బిజిగానిపల్లె పాఠశాల తనిఖీ

గుడుపల్లె: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సక్రమ బోధన అందించాలని ఎంఈవో శ్రీదేవి ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం బిజిగానిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈవో తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఆమె విద్యార్థులతో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కనుమనపల్లెలో దళిత కమిటీ ఏర్పాటు

గుడుపల్లె: మండల పరిధిలోని బాస్ ఆధ్వర్యంలో శనివారం దళిత కమిటీ ఎన్నిక జరిగింది. కనుమనపల్లె పంచాయతీ దళిత కమిటీ అధ్యక్షుడిగా కృష్ణమూర్తిని ఎన్నుకున్నారు. బాస్ అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ కమిటీ దళితుల అభివృద్ధి కోసం పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, కుమార్, మునెప్ప, శివ, వెంకటేశX , ప్రభాకార్ తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ, రాగి తీసుకోని రైతులకు ఉలవలు పంపిణీ

గుడుపల్లె: మండలంలోని వేరుశనగ, రాగి విత్తనాలు తీసుకోని బీడు భూములున్న రైతులకు ఉలువలు మంగళవారం నుండి పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయాధికారి మునికృష్ణ తెలిపారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్సులతో వచ్చి బయోమెట్రిక్ పద్ధతిలో పొందవచ్చన్నారు.

అధికారుల తీరు మారదా ?

సమావేశానికి హాజరుకాని అధికారుల పై దళిత నేతల ఆగ్రహం



ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులు

శాంతిపురం: ఎన్నిసార్లు చెప్పినా అధికారుల తీరు మార్చుకోకపోవడం బాధకరమని దళిత నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శనివారం మండల సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి ఒక్కరిద్దరూ అధికారుల తప్ప మిగిలిన వారు హాజరుకాకపోవడంతో దళిత నేతలు అసహనం వ్యక్తం చేశారు. మానిటరింగ్ కమిటీ సమావేశానికి అధికారులందరూ పూర్తి స్థాయిలో హాజరుకావాలని పలుసార్లు ఉన్నతాధికారులకు, మానిటరింగ్ సమావేశంలో, జనరల్ బాడి మీటింగ్‌లోను సభ్యుల దృష్టికి తీసుకెళ్ళినా అధికారుల ప్రవర్తన మారలేదని, ఆవేదన చెందారు. సమావేశానికి హాజరుకానీ అధికారులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండు చేశారు. సమావేశానికి కావాల్సిన సభ్యులు హాజరౌవడంతో ఎంపీడీవో, తహసీల్ధార్ ఉన్న అధికారులతో సమావేశాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో దళిత నేతలు, ఎమార్పీఎస్ నేతలు, బీఎస్ నేతలు పాల్గొన్నారు.

సినిమాగైడ్

శ్రీమహాలక్ష్మి :	దండుపాళ్యం-2
లక్ష్మీ మూవీలాండ్ :	ఫిదా
ఎస్ఆర్ఎం :	నిన్నుకోరి
మురుగన్ :	మాయామాల్

దండాలయ్యా... ఉండ్రాలయ్య

వాడవాడలా విగ్రహాలు

ఘనంగా చవితి వేడుకలు

కుప్పం: నియోజకవర్గంలో శుక్రవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. పోటీ పడి గణేశ విగ్రహాలను ప్రతిష్ఠించారు. కుప్పం పట్టణంలో ఉత్సవ కమిటీలు కనీసం వారం రోజుల ముందునుంచీ చవితికి విగ్రహాల ఏర్పాటుకు సంబంధించి ఏర్పాట్లు చేశాయి. రైల్వే స్టేషX , రాధాకృష్ణరోడ్డు, ప్యాలస్ రోడ్డు, విజయలక్ష్మి రోడ్డు, పోస్టాఫీసు రోడ్డు, కొత్తపేట తదితర ప్రాంతాల్లో భారీ వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. వినాయక చవితి సందర్భంగా ఉదయం నుంచీ రాత్రి పొద్దుపోయేదాకా ఆయా గణేశ విగ్రహాలవద్ద భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామిని దర్శించుకుని వెళ్లారు. కాకపోతే గతేడాదితో పోలిస్తే ఈసారి వినాయక విగ్రహాల ప్రతిష్ఠ తక్కువనే చెప్పాలి. పాతపేట వద్ద నేతాజీరోడ్డు విస్తరణతోపాటు, ప్యాలస్ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున ఎక్కువ విగ్రహాలు ఏర్పాటు చేయడానికి యువకులకు అవకాశం చిక్కలేదు. సందర్శకులకు గుగ్గిళ్ళు, పానకం, బెల్లపు పొంగలి వంటి ప్రసాదాలు పందేరం చేశారు. కొత్తపేటలో వెలసిన శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో వినాయక చవితి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్త వెంకటేశులు, కార్యదర్శి లక్ష్మీపతి దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. కొత్తపేటలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశా రు. మొత్తంమీద ఉండ్రాలయ్య వేడుకల్లో భక్తి ఉప్పొంగింది. ఇళ్లల్లో సైతం ఎవరికివారు కుటుంబ సమేతంగా వినాయక చవితి వేడుకలను శాస్త్రోక్త పద్ధతిలో సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. వినాయకులను ప్రతిష్ఠించుకుని పత్రిపూజ చేయడమే కాకుండా పాయసం, వడలు, వడపప్పు, ఉండ్రాళ్లు నైవేద్యం సమర్పించుకున్నారు. వినాయక వ్రతకల్పం పారాయణం చేసి, శిరస్సులపై పవిత్ర అక్షతలు చల్లుకున్నారు.



కుప్పం రైల్వే స్టేషX వద్ద ఏర్పాటు చేసిన కురుక్షేత్ర వినాయకుడు

శాంతిపురం: మండలంలో పల్లె పల్లెలోనూ వినాయకచవితి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం చలువపందెళ్ళ కింద వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి హోమాలు నిర్వహించారు. కొన్ని చోట్ల శుక్రవారం సాయంత్రమే వినాయక నిమజ్జనం చేశారు. వినాయ ప్రతిమలు ఏర్పాటుచేసిన ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాదాలు పంచిపెట్టారు. శాంతిపురంలో కేజీఎఫ్ రోడ్డు, శివాలయంలో బొజ్జ గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు.



నడింపల్లెలో వినాయక ప్రతిమకు పూజలు

గుడుపల్లె: మండలంలో వినాయక చవితి వేడుక ఆయా గ్రామాలలో ఘనంగా జరిగాయి. శుక్రవారం గ్రామల్లోని వీధుల్లో వినాయ ప్రతిమలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. సాయంత్రం వినాయక ప్రతిమల వద్ద భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గుత్తార్లపల్లె, గుడుపల్లె రైల్వే స్టేషX క్రాస్‌లోని వినాయకస్వామి ఆలయంలో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కుప్పం రూరల్: మండల పరిధిలోని వినాయక చవితి సందర్భంగా పురవీధుల్లో విగ్రహాలు పెట్టి అంగరంగా వైభవంగా శుక్రవారం పూజలు నిర్వహించారు. పాతపేటలో గాండ్లవీధిలో యువకులందరూ విగ్రహాలు పెట్టి అన్నదాన, తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పం: మండల పరిధిలో వినాయకచవితి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. యువకులు గ్రామ గ్రామాల్లోని వీధుల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేశారు. టెంపుల్ స్ట్రీట్‌లో 17 అడుగుల భారీ వినాయక విగ్రహం ఆకట్టుకుంది. స్థానిక రెడ్డి వీధి, రామనX నగర్ కాలనీ, శివాజీ నగర్ తదితర ప్రాంతాల్లో భారీ వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు.



రామకుప్పం టెంపుల్ స్ట్రీట్‌లో కొలువైన భారీ వినాయకుడు





ఎస్‌శాంతంపల్లెలో వినాయక పూజల్లో భక్తులు - కుప్పం రూరల్ మండల పరిధిలో ప్రత్యేకాలంకరణతో వినాయక స్వామి

అభివృద్ధి, సంక్షేమ పథకాలకు విస్తృత ప్రచారం కల్పించండి

టీడీపీ మండలాధ్యక్షుడు ఆంజినేయరెడ్డి

రామకుప్పం : సీఎం చంద్రబాబు నేతృత్వంలో టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని టీడీపీ మండలాధ్యక్షుడు ఆంజినేయరెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్రనారాయణచారి కోరారు. శనివారం మండలంలోని పార్టీ సర్పంచX లు, ముఖ్యుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన నేపథ్యంలో నవ్యాంధ్రప్రదేశX ఆర్థికంగా ఒడిదుడుగలు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన పాలన అనుభవంతో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను విస్తృతంగా అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం నెలకు రూ. 10 వేలు ఆదాయం పొందేలా చూడాలన్నదే చంద్రబాబు ధ్యేయమన్నారు. సెప్టెంబర్ 3 నుంచి 13 వరకు మండలంలో జరిగే ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో సర్పంచX లు తమ తమ పంచాయతీల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కరపత్రాలను పంపిణీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచX మహాదేవి జయశంఖర్, సురేష్, మహ్మాద్‌రఫి, భాస్కరచారీ, రమేష్, వెంకటేశX , పాలనాగరాజు, మురళికృష్ణారెడ్డి, నేతలు రామలింగారెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతూ ఆంజినేయరెడ్డి

రంగులు వేయండి



టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wrist-watch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో
గెలవలేని దాన్ని,
చిరునవ్వుతో
గెలవగలం.
- ఎమర్సన్


జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▸ ....
2. BSTE ▸ ....
3. TYCI ▸ ....
4. KTEI ▸ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▸ ....
2. నంపీడ ▸ ....
3. విర్ణంస్తీ ▸ ....
4. ర్లనిక్ష్యం ▸ ....

బొమ్మ గీయండి





పదకొండేళ్లకే నవలా రచన

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగుళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ట్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగుళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in



నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!



● జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
● ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి

i	z	p	p	x	c	k	y	b	h	i	r	o	x	k
w	c	o	l	x	m	i	g	o	k	k	c	m	o	p
w	y	r	g	n	u	h	o	k	u	r	j	o	c	s
g	o	a	e	t	s	d	r	a	j	f	r	o	w	d
r	t	o	m	e	r	x	r	t	k	b	t	y	o	o
a	t	e	d	j	o	x	n	i	e	t	r	m	l	o
n	z	t	k	s	s	n	q	r	a	t	h	f	f	w
d	p	z	v	s	m	n	i	g	h	t	g	o	w	n
m	y	l	s	f	a	a	e	j	v	b	v	w	t	d
a	c	n	l	j	u	b	n	l	u	n	c	h	w	o

basket, brook, cloak, cottage, grandma, hood, hungry, lunch, nightgown, wolf, woods, woodsman



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : పాలన
జంతర్‌మంతర్ : 1. స్వభావం 2. పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE

రెండేళ్లలో పది లక్షల ఇళ్లు

నిలువ నీడలేని పేదలకు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది

మంత్రి కాల్వ శ్రీనివాసులు



ఆంధ్రజ్యోతి, తిరుపతి: రాబోయే రెండేళ్లలో 10లక్షల ఇళ్లను నిర్మించి పేదలకు ఇవ్వనున్నట్లు గృహ నిర్మాణశాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు తెలిపారు. శనివారం రాత్రి స్థానిక పద్మావతి అతిథి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిలువ నీడలేని పేదలకు రెండు పడక గదుల ఇళ్లను నిర్మించి ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతోందన్నారు. ఆధునిక పరిజ్ఞానం వినియోగించుకొని నిర్దిష్ట సమయంలో ఇళ్లను పూర్తి చేస్తామన్నారు. ఈ ఇళ్లన్నీ మహిళల పేర్లపై పంపిణీ చేస్తామన్నారు. రాబోయే 20రోజుల్లో ఐదు లక్షల గృహాల నిర్మాణాలకు శ్రీకారం చుడతామన్నారు. ప్రతి పేదవాడికీ ఇల్లు ఉండాలని సీఎం చంద్రబాబు సంకల్పించుకున్నారన్నారు. ప్రస్తుతం 1.95 లక్షల ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. రెండు నెలల్లో వీటిని లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. 2017-19 ఆర్థిక సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో నాలుగు లక్షల ఇళ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ గృహాలకు సంబంధించి ఇప్పటికి 1.50 లక్షల మంది లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. మిగిలిన వారిని త్వరలో ఎంపిక చేస్తామన్నారు. సొంత స్థలమున్న 40వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయన్నారు. మరో 1.50వేల ఇళ్లకు ప్రభుత్వ భూమిని సేకరిస్తున్నామన్నారు. కొత్త నమూనా ప్రకారం 300, 360, 400 చదరపు అడుగుల్లో గృహ నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు.తాజాగా మరో 2.25లక్షల ఇళ్లనిర్మాణానికి ప్రభుత్వం అంగీకరించిందన్నారు. ఇళ్ల నిర్మాణాలకు పెద్ద సంస్థలతో ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. నిర్మాణంలో అవినీతి జరగకుండా జియోట్యాగ్‌తో అనుసంధానం చేస్తున్నామన్నారు. జర్నలిస్టులకు ట్రిబుల్‌బెడ్ రూముల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. 2022 నాటికి అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో మహిళా ఓటింగ్ శాతం పెరిగిందని 25వేల మెజారిటీతో టీడీపీ గెలుస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

రేపు వెటర్నరీ వర్సిటీకి 'ఐసీఏఆర్' బృందం

తిరుపతి రూరల్: శ్రీవేంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయానికి సోమవారం ఐసీఏఆర్ అక్రిడిటేషన్ పీర్ రివ్యూ బృందం రానున్నట్లు వీసీ హరిబాబు తెలిపారు. విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలలకు అక్రిడిటేషన్ పూర్తయి ఐదేళ్లు నిండిన సందర్భంగా రెన్యువల్‌లో భాగంగా రానున్నట్లు పేర్కొన్నారు. కాగా, సోమవారం మధ్యాహ్నం వర్సిటీకి రానున్న ఈబృందంలోని సభ్యులు వీసీతో సమావేశమవుతారు. అభివృద్ధి కార్యక్రమాలు తెలుసుకుంటారు. వసతి గృహాలు, గ్రంథాలయం, క్రీడా సముదాయాలను పరిశీలిస్తారు. 29వ తేదీన తిరుపతి వెటర్నరీ, డెయిరీ టెక్నాలజీ కళాశాలలను సందర్శించి అధ్యాపకులు, విద్యార్థులతో సమావేశమవుతారు. 30న ప్రొద్దుటూరు వెటర్నరీ కళాశాల, 31న ముత్తుకూరు మత్స్య కళాశాల, సెప్టెంబరు ఒకటిన గన్నవరం వెటర్నరీ కళాశాలలను సందర్శిస్తారు. రెండో తేదీననివేదికను వీసీకి అందజేస్తారని పీఆర్వో త్రివేణి వివరించారు.

'చెన్నై ఫెర్టిలిటీ' సెంటర్ ప్రారంభం

తిరుపతి (వైద్యం): తిరుపతి నగరం కేటీ రోడ్డులోని చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ (సీఎఫ్‌సీ)ను శనివారం చెన్నై చర్చి పాస్టర్ అబ్రహాం థామస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎఫ్‌సీ సీఎండీ డాక్టర్ వీఎం థామస్ మాట్లాడుతూ.. పిల్లలు లేని దంపతులకు అధునాతనమైన పరికరాలతో చెన్నై ఫెర్టిలిటీ సెంటర్‌లో చికిత్స చేస్తామని పేర్కొన్నారు. ఐసీఎస్ఐ, ఐవీఎఫ్, ఎంబ్రియో ట్రాన్స్‌ఫర్, ఐయుఐ, డోనర్, సెమిన్ అనాలసిస్, స్పెర్మ్ బ్యాంక్, సరోగసీ, ఐవీఎం, ఎంబ్రియో క్రయోప్రిజర్వేషన్ వెట్రిఫికేషన్ చికిత్సలు అందిస్తామన్నారు. 27వ తేది ఆస్పత్రి ప్రాంగణంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేస్తున్నట్టు చెప్పారు. మరిన్ని వివరాలకు 90252 50000లో సంప్రదించాలని సూచించారు.



చెన్నై ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న పాస్టర్ అబ్రహాం థామస్, చిత్రంలో సీఎండీ వీఎం థామస్ తదితరులు

శ్రీవారి సేవలో నేపాల్ ప్రధాని

40 మందితో కలిసి దర్శించుకున్న షేర్ బహదూర్ దేవ్‌బా





శ్రీవారి ఆలయంలో టీటీడీ అధికారులు, అర్చకులతో నేపాల్ పీఎం షేర్ బహదూర్ దేవ్‌బా తదితరులు - విమానాశ్రయం వద్ద నేపాల్ పీఎంకు స్వాగతం పలుకుతున్న రాష్ట్ర మంత్రి కాల్వ శ్రీనివాసులు

ఆంధ్రజ్యోతి, తిరుమల: నేపాల్ ప్రధాన మంత్రి షేర్ బహదూర్ దేవ్‌బా శనివారం మధ్యాహ్నం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. శ్రీవారి దర్శనార్థం ఆయన సతీమణి అర్జురణ దేవ్‌బా, కుటుంబ సభ్యులు, భద్రతా దళాలు, అధికారులు కలిపి 40 మంది మధ్యాహ్నం 1.35 గంటలకు తిరుమల చేరుకున్నారు. పద్మావతి విశ్రాంతి గృహం వద్ద టీటీడీ ఈవో అనిల్‌కుమార్‌సింఘాల్, జేఈవో శ్రీనివాసరాజు స్వాగతం పలికారు. సంప్రదాయ దుస్తులతో 2.10గంటలకు ఆలయానికి బయలుదేరారు. బహదూర్ దేవ్‌బా దంపతులు, ఐదుగురు అంగరక్షకులు మహద్వారం నుంచి.. మిగిలిన వాళ్లు సుపథం గుండా ఆలయానికి చేరుకున్నారు. మూలవర్లను దర్శించుకున్న నేపాల్ పీఎంకు జియ్యంగార్లు శేషవస్త్రాన్ని మెడలో అలంకరించారు. ధ్వజస్తంభం, బలిపీఠాన్ని మొక్కుకుని రంగనాయకుల మండపానికి చేరుకున్నారు. వేదపండితులు ఆశీర్వాదం పలకగా టీటీడీ ఈవో, జేఈవో తీర్థప్రసాదాలు, స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని బహూకరించారు. పోటు సిబ్బంది దోనెలో అందించిన ప్రసాదాన్ని స్వీకరించారు. ఆయనవెంట నేపాల్ దేశ మంత్రులు గయేంద్రబహదూర్‌కర్కి, జితేంద్ర నారాయణదేవ్, మీన్ బహదూర్ విశ్వకర్మ, ఏపీ రాష్ట్ర మంత్రి కాల్వ శ్రీనివాసులు, కలెక్టర్ ప్రద్యుమ్న, టీటీడీ సీవీఎస్వో రవికృష్ణ తదితరులున్నారు.

అల్పాహార విందు: నేపాల్ ప్రధాని, కుటుంబ సభ్యులు, మంత్రుల కోసం పద్మావతి విశ్రాంతి గృహంలో టీటీడీ భోజనాలు సిద్ధం చేసింది. అయితే, భోజనం వద్దని అల్పాహారమైన జీడిపప్పు పకోడ, అటుకుల మిక్చరు, బ్లాక్ కాఫీ మాత్రమే స్వీకరించారు. దర్శనానంతరం కొబ్బరినీళ్లు, ఆరెంజ్ జ్యూస్, ఫ్రూట్‌సలాడ్, బ్లాక్‌కాఫీ తీసుకుని మధ్యాహ్నం 3.30 గంటలకు తిరుగు ప్రయాణమయ్యారు.


సంప్రదాయ దుస్తుల కోసం ఆలస్యం: తన పరివారంతో కలిసి నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా పద్మావతి విశ్రాంతి గృహానికి చేరుకోగా.. ఆలయ సంప్రదాయాల గురించి టీటీడీ అధికారులు వివరించారు. అప్పటికే సిద్ధంగా ఉంచిన తెల్లటి పంచెలను చూపించారు. తనకు పంచె ధరించడం అలవాటు లేదని, కుర్తా వేసుకుంటానని ఆయన తెలిపారు. వీటిని ఇస్త్రీ చేసుకుని వచ్చేంతవరకు వేచి ఉండాల్సి రావడంతో అరగంట ఆలస్యమైంది.

ఆలయం ముందు నిర్మానుష్యంగా..!

తిరుమల: శ్రీవారి దర్శనార్థం నేపాల్ పీఎం షేర్ బహదూర్ దేవ్‌బా శనివారం మధ్యాహ్నం తిరుమల చేరుకున్నారు. ఆ సమయంలోనే శ్రీవారి ఆలయం వద్దకు ఎవరినీ రానీయలేదు. మాడవీధులు, ఆలయం ముందు, ఆస్థానమండపం, అఖిలాండం వద్ద గేట్లు మూసివేశారు. పోలీసులు భక్తులను ఇతర ప్రదేశాలకు తరలించటంతో ఆ ప్రాంతాలు నిర్మానుష్యంగా మారాయి. మరోవైపు ట్రాఫిక్ ఆంక్షలతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. కాన్వాయ్ రావడానికి గంట ముందే ఘాట్‌లోకి వాహనాలను అనుమతించలేదు. రెండు ఘాట్‌రోడ్లలోనూ ఇదే పరిస్థితి. దీంతో బస్సులకు, రైళ్లకు రిజర్వేషన్ చేసుకున్న పలువురు భక్తులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తమను అనుమతించాలని ఆగ్రహించారు. నేపాల్ ప్రధాని కాన్వాయ్ సాగిన తర్వాత భక్తుల వాహనాలు, ఆర్టీసీ బస్సులను అనుమతించారు.



నిర్మానుష్యంగా ఉన్న శ్రీవారి ఆలయ ప్రాంతం



ఆలయం ముందు మూసివేసిన గేట్లు

నేత్రానందంగా సాగుతోన్న శత చండీయాగం

నేడు సర్ప దోష నివారణ పూజలు - పూజాసామగ్రి నిర్వాహకులే ఇస్తారు

తిరుచానూరు: రాష్ట్రాభివృద్ధిని కాంక్షిస్తూ తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో శత చండీయాగం నేత్రానందంగా సాగుతోంది. తిరువణ్ణామలైలోని అరుణాచల అన్నపూర్ణ ఆశ్రమ పీఠాధిపతి శివానందలహరి స్వామి పర్యవేక్షణలో చేపట్టిన ఈ యాగంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. నాల్గవరోజు యాగశాలల్లో విశేష పూజలు చేశారు. శుక్రవారం చండీహోమం, లక్ష్మీగణపతి హోమం, వరసిద్ధి వినాయక పూజలను రుత్వికులు నిర్వహించారు. శనివారం రుషి పంచమీవ్రతం, మహాలింగార్చన, చండీహోమం, సాయంత్రం లలితా సహస్రనామ పారాయణ, లక్షకుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా శివానందలహరి స్వామి మాట్లాడుతూ ఆదివారం సర్ప దోష నివారణ పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దోషమున్న భక్తాదులు ఈ యాగంలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందవచ్చన్నారు. భక్తులందరికీ పూజాసామగ్రి తామే ఇస్తామన్నారు. శిల్పారామంలోని సాంస్కృతిక వేదికపై శుక్రవారం రాత్రి చెన్నైకి చెందిన అమర్‌నాథ్‌ఘోష్ బృందం సంజన, వెంకటేష్, అశ్విని, సెల్వం చేసిన నృత్య ప్రదర్శన అలరించింది. ఈ యాగంలో టీటీడీ ఆరోగ్యవిభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ సుధారాణి, టీటీడీ మాజీ చైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి, నిర్వాహకులు మదన్‌మోహన్‌నాయుడు, సందీప్, శిల్పారామం ఏవో కృష్ణప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.





యాగంలో పాల్గొన్న శివానందలహరిస్వామి, చదలవాడ కృష్ణమూర్తి, సుధారాణి - నృత్యం చేస్తున్న చెన్నైకి చెందిన అమర్‌నాథ్ ఘోష్ బృందం

ఆత్మవిశ్వాసమే ప్రేరణ

అలరించిన దివ్యాంగుల సంగీత నృత్యలహరి


పాటలు పాడుతున్న దివ్యాంగులు


సాంస్కృతిక కార్యక్రమాలు





తిరుపతి (సాంస్కృతికం): ఆత్మవిశ్వాసమే ప్రేరణగా దివ్యాంగులైన వారు ఆడారు.. పాడారు.. సమాజానికి సందేశాన్నిచ్చారు. ఈ అద్భుత ఘట్టం శనివారం తిరుపతిలోని మహతి మందిరంలో ఆవిష్కృతమైంది. ప్రేరణ స్వచ్ఛంద సంస్థ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన దివ్యాంగుల సంగీత, నృత్య లహరి ఆద్యంతం అలరించింది. కార్యక్రమాన్ని ఏఎస్పీ ఎంవీఎస్ స్వామి, గ్లోబల్ రీచ్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ రమేష్‌నాథ్ లింగుట్ల, నవజీవన్ శ్రీధరాచార్య, విశ్రాంత ప్రొఫెసర్ సీహెచ్ స్వరాజ్యలక్ష్మి జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. మహా గణపతిం.. అంటూ నవజీవన్‌కు చెందిన లౌకిక ప్రార్థనా గీతంతో ప్రారంభమై 12 చలనచిత్రాల్లోని పాటలతోను, ఎనిమిది జానపద నృత్యాలతోను దివ్యాంగులు ఆకట్టుకున్నారు. ఖైదీ నెంబరు 150లో నీరు - మీరు పాట, పర్యావరణం కన్నెర్రచేస్తే, శతమానంభవతి, సంస్కృతి సంప్రదాయాలు, దేశభక్తి, రైతు చందమామ - గెలుపు ఓటములు, తండ్రి-కూతురు వంటి మానవ సంబంధాలను గుర్తుచేస్తూ సాగాయి. ముఖ్య అతిథి ఏఎస్పీ ఎంవీఎస్‌స్వామి, డాక్టర్ రమేష్‌నాథ్ మాట్లాడుతూ ప్రేరణ వంటి సంస్థలకు అందరూ చేయూతనివ్వాలన్నారు. ప్రేరణ నిర్వాహకులు దిగ్విజయ్, తరుణ్, శీను, రాఘవ, శేఖర్, పవన్‌కృష్ణ, వైభవి, యామిని, రాజాలతోపాటు నవజీవన్, సమతా విద్యాలయం, ఎస్వీ బధిర పాఠశాలకు చెందిన దాదాపు 60 మంది దివ్యాంగులు పాల్గొన్నారు.

జనసంద్రమైన అంగళ్లు గొర్రెల సంత

రూ.2 కోట్లపైన వ్యాపారం


జనసంద్రమైన అంగళ్లు గొర్రెల సంత (ఇన్‌సెట్‌లో) సంతలో వ్యాపార లావాదేవీలు

కురబలకోట: మండలంలోని అంగళ్లలో శనివారం నిర్వహించిన గొర్రెల సంత జన సంద్రమైంది. ముస్లింల బక్రీద్ పండుగ వచ్చే నెల 2న జరుగనుండడంతో పొట్టేళ్లు, మేకపోతుల కొనుగోలుకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. బక్రీద్ పండుగకు ప్రతి ఏడాది ఖుర్బానీ (బలిదానం) ఇవ్వడం సాంప్రదాయం. గొర్రెలసంతకు ప్రసిద్ధి చెందిన అంగళ్లకు బెంగళూరు, కోలార్, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాలతో పాటు తమిళనాడు, కేరళ నుంచి కూడా పెద్దసంఖ్యలో వ్యాపారులు గొర్రెలు కొనుగోలుకు వచ్చారు. సుమారు 15వేల వరకు పొట్టేళ్లు, మేకపోతులు, గొర్రెలు విక్రయాలు జరిగాయి. దాదాపుగా సంతలో రూ.2 కోట్లకు పైగా వ్యాపారం జరిగి ఉంటుందని అంచనా. అలాగే సంతలో కాశ్మీర్ జాతికి చెందిన పొట్టేళ్లు ప్రత్యేకార్షణగా నిలిచాయి. వచ్చే శుక్రవారం కూడా సంతను మరోసారి నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఎంటీజీ ప్రసాద్ తెలిపారు.


సినీ నటులు సమంత - ఆది - శ్రియ

శ్రీవారి సుప్రభాత సేవలో సినీ నటులు

ఆంధ్రజ్యోతి, తిరుమల: శ్రీవేంకటేశ్వర స్వామివారిని శుక్ర, శనివారం వేకువజామున జరిగిన సుప్రభాతసేవలో పలువురు సినీ నటీనటులు పాల్గొన్నారు. సినీ నటి సమంత గురువారం అర్ధరాత్రి కాలినడకన తిరుమలకు వచ్చారు. వేకువ జామున సుప్రభాత సేవకు హాజరయ్యారు. ఆలయం వెలుపలకు వచ్చిన ఆమెను చూసిన అభిమానులు ఫొటోలు తీసుకోవడానికి పోటీపడ్డారు. శనివారం నటి శ్రియ, ఆది శ్రీవారిని దర్శించుకున్నారు.


క్రికెటర్ దినేష్ కార్తిక్

శ్రీవారిని దర్శించుకున్న క్రికెటర్ దినేష్‌కార్తిక్

శ్రీవేంకటేశ్వరస్వామివారిని శుక్రవారం ఉదయం ప్రారంభ సమయంలో క్రికెటర్ దినేష్‌కార్తిక్ దర్శించుకున్నారు. దర్శనానంతరం కాసేపు విశ్రాంతి తీసుకుని తిరుగుప్రయాణమయ్యారు.


రాహు-కేతు పూజల్లో శ్రియ

ముక్కంటి సేవలో సినీనటి శ్రియ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరుడిని శనివారం సినీ నటి శ్రియ దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. మొదట ఆమె రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేయించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

నవసంధి వినాయకులకు

ముక్కంటి సారె

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలో వినాయకచవితిని పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వరాలయం తరపున నవసంధి వినాయకులకు శనివారం సారె సమర్పించారు. చవితి సందర్భంగా యేటా చతుర్మాడ వీధులు, ముక్కంటి ఆలయం, ముత్యాలమ్మగుడివీధిలో కొలువైన వినాయకులతో పాటు స్వర్ణముఖి నది ఒడ్డున ఉన్న జలవినాయకునికి సారె సమర్పించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఈ యేడాది కూడా ఆలయం తరపున నవసంధి వినాయకులకు మంగళవాయిద్యాల మధ్య వేదపండితుల సమక్షంలో సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలమండలి అధ్యక్షుడు గురవయ్య నాయుడు, ఈవో భ్రమరాంబ, సభ్యులు గుర్రప్పశెట్టి, కె.ఉమ, ప్రమీలమ్మ, ఆలయ పీఆర్వో హరిబాబు యాదవ్, కరుణాస్వామి గురుకుల్ తదితరులు పాల్గొన్నారు.


నవసంధి వినాయకులకు సారె సమర్పిస్తున్న గురవయ్యనాయుడు, భ్రమరాంబ

అప్పలాయగుంటలో వైభవంగా ఊంజల్‌సేవ

వడమాలపేట: అప్పలాయగుంటలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఊంజల్‌సేవ, తిరువీధి ఉత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి శుద్ధి, తోమాల సేవ నిర్వహించారు. సాయంత్రం పద్మావతీ ఆండాళ్ సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామివార్లను ఊయలలో అధిష్ఠింపజేసి భక్తుల గోవిందనామస్మరణ నడుమ ఊంజల్‌సేవ నిర్వహించారు. అనంతరం పద్మావతీ ఆండాళ్ సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామిని మాడవీధుల్లో ఊరేగించారు. భక్తులు నారికేళ కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సూర్యకుమారాచార్యులు, ఆలయాధికారులు శ్రీనివాసులు, రాజేష్ పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

పుత్తూరు/వెదురుకుప్పం/కార్వేటినగరం/నారాయణవనం/శ్రీరంగరాజపురం/వడమాలపేట: వినాయక చవితి పర్వదినాన్ని శుక్రవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పుత్తూరు పట్టణంలో పలు వీధుల కూడలిలో భారీ విగ్రహాలను ఏర్పాటు చేసి విశేష పూజలు నిర్వహించారు. వివిధ పుష్పాలతో, విద్యుత్ దీపాలంకరణతో స్వామివారిని పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు. పట్టణంలోని కాపువీధిలో చింతలగుంట యూత్ అసోసియేషన్ చే ఏర్పాటు చేసిన నటరాజ గణపతి విగ్రహానికి మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, వైస్‌ఛైర్మన్ రత్నం భాస్కర్ పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. గొల్లపల్లెలో వినాయకుడికి ఎంపీపీ గంజిమాధవయ్య పూజలు నిర్వహించారు. ● వెదురుకుప్పం మండలంలోని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాలను కొలువు దీర్చి ప్రత్యేక పూజలు చేశారు. డీసీసీబీ డైరెక్టర్, టీడీపీ మండల అధ్యక్షుడు ఎస్.నాగరాజారెడ్డి టీఆర్‌పురంలో జరిగిన వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్నారు. ● కార్వేటినగరంలోని గాండ్లమిట్ట కూడలి వద్ద వినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో 16 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అలాగే పోలీస్‌స్టేషన్, చిన్ననగర్, శివాలయం వీధి, బొందువీధి, బీసీ కాలనీల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం భక్తులకు వినాయక యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ● నారాయణవనం మండలంలోని గ్రామాల్లో గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించి ఘనంగా పూజలు నిర్వహించారు. నారాయణవనంలో 18 అడుగుల విగ్రహం, తిరువట్యంలో 13 అడుగుల విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అన్ని గ్రామాల్లో గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాలమంగళం ఉత్తరపు కండ్రిగ బీసీకాలనీలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు చేశారు. ● ఎస్ఆర్ పురం మండలంలోని గ్రామాల్లో వినాయక వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ రూపాల్లో ఉన్న వినాయకుని విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అన్నదానం చేశారు. ● వడమాలపేట మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. వడమాలపేటలోని అన్ని వీధుల్లో యువకులు వివిధ రూపాల్లో వినాయకుని కొలువుదీర్చి పూలమాలలతో అలంకరించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పలు గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఊరేగింపు తేదీని ముందస్తుగా తెలియజేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నాగేంద్ర హెచ్చరించారు.




పుత్తూరు పట్టణంలో నటరాజ వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, రత్నం భాస్కర్ - వెదురుకుప్పంలో వినాయక చవితి పూజలు

ప్రాంగణ నియామకాల్లో 13మంది విద్యార్థుల ఎంపిక



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

నారాయణవనం: మండలంలోని కల్యాణపురం పంచాయతీ పరిధిలోని వేదవ్యాస డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 13 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ గుణవతి తెలిపారు. రీజిన్ ఇన్ ఫర్మేషన్ టెక్నాలజీస్ సంస్థ వారు నిర్వహించిన ఎంపికకు బీఎస్సీ, బీకాం కంప్యూటర్స్ పూర్తి చేసిన 30మంది విద్యార్థులు హాజరవగా రాత పరీక్ష ముఖాముఖి నిర్వహించారు. అన్ని విభాగాల్లో ప్రతిభ కనబరచిన 13 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేశారు. వీరు సోమవారం నుంచి వీధుల్లోకి చేరనున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో సంస్థ హెచ్ ఆర్ మేనేజర్, కళాశాల కరస్పాండెంట్ బాలసరస్వతి, కార్యదర్శి దిలీప్‌రెడ్డి, డైరెక్టర్ నారాయణబాబు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మొక్కలు నాటుతున్న ఎంపీపీ మాధవయ్య

పుత్తూరు: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీపీ గంజిమాధవయ్య అన్నారు. శనివారం పుత్తూరు మండలం కేబీఆర్ పురంలో వనం-మనం పథకం కింద రోడ్డుకిరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పర్యావరణ పరిక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని సూచించారు. తద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని, వర్షాలు కురుస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నిర్మలాదేవి, సర్పంచ్ మోహన్ రాజు, టీడీపీ మండల అధ్యక్షుడు కరుణ, కార్యదర్శి మహేష్, వెలుగు సీసీ మునెయ్య పాల్గొన్నారు.

నవభారత్ నిర్మాణానికి కృషి చేద్దాం

పుత్తూరు: ప్రతి ఉద్యోగి, ప్రజాప్రతినిధులు నవభారత్ నిర్మాణానికి కృషి చేయాలని పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, కమిషనర్ శ్రీహరిబాబు ప్రతిజ్ఞ చేశారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నవభారత్ నిర్మాణానికి సంకల్పసిద్ధి కార్యక్రమం ఛైర్మన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పేద రహిత సమాజం కోసం, అవినీతి రహిత, ఉగ్రవాద రహిత, మతతత్వ రహిత, కులతత్వం సమా జం కోసం ప్రతి ఒక్కరు కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ రత్నం భాస్కర్, కో-ఆప్షన్ సభ్యులు హరి, శ్రీనివాసులు, కౌన్సిలర్లు రాజశేఖర్‌వర్మ, వెంకటేష్, గోవర్ధన్, నాగయ్య, మాజీ వైస్‌ఛైర్మన్ ప్రతాప రాజు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



సంకల్పసిద్ధి ప్రతిజ్ఞ చేస్తున్న ఛైర్మన్, కమిషనర్, తదితరులు

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నారాయణవనం: పుత్తూరు మున్సిపాలిటీ నత్తం గ్రామానికి చెందిన దామోదరయాదవ్(50) నారాయణవనం మండలం కల్యాణపురం సమీపంలోని మామిడి తోటలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు.. పుత్తూరు మున్సిపాలిటీ నత్తం గ్రామానికి చెందిన దామోదరయాదవ్ పుత్తూరు డిగ్రీ కళాశాల ఎదుటగా స్థిరపడ్డారు. శనివారం మధ్యాహ్నం కల్యాణపురం గ్రామ సమీపంలోని మామిడి తోటలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన పశువుల కాపరులు గ్రామస్థులకు తెలియజుయగా వారు పోలీసులకు సమాచారం అందించారు. నారాయణవనం పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పుత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పుత్తూరు సీఐ సాయినాథ్ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.

దళితుల అభ్యున్నతికి నారాయణస్వామి చేసింది శూన్యం: టీడీపీ

వెదురుకుప్పం: దళితుల అభ్యున్నతికి ఎమ్మెల్యే నారాయణస్వామి ఏం చేశారో చెప్పాలని టీడీపీ ఎస్సీ నాయకులు ప్రశ్నించారు. వెదురుకుప్పంలో శనివారం ఎంపీటీసీ సభ్యుల సంఘ జిల్లా కార్యదర్శి పి.మోహనమురళి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశులు, పార్టీ మండల ఉపాధ్యక్షులు రామయ్య, బుజ్జి, బాలయ్య, అంబేడ్కర్ యువజన సేవా సంఘ మండల అధ్యక్షుడు రవి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వ హయంలోనే దళితులకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాయని చెప్పారు. సీఎం చంద్రబాబు దళితుల పక్షపాతి అని వ్యక్తిని విమర్శించడం తగదన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ కింద సిమెంట్ రోడ్లు, స్వయం ఉపాధి రుణాలు, పార్టీలో, ప్రభుత్వంలో కీలక పదవులను సైతం ఎస్సీ సామాజిక వర్గీయులకే ఇచ్చారన్న విషయం గుర్తించాలని హితవు పలికారు. చంద్రబాబుపై చౌకబారు విమర్శలు, ఆరోపణలు చేయడం మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. టీడీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడం తగదన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

పాఠశాలలకు సిలిండర్లు పంపిణీ

పుత్తూరురూరల్: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు మధ్యాహ్న భోజనం పథకానికి గ్యాస్ సిలిండర్లను శనివారం ఎంఈవో ఆధ్వర్యంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు రవికుమార్ పంపిణీ చేశారు.

నేడు కొత్తపల్లెమిట్టకు ప్రశాంత్ కిశోర్ బృందం

శ్రీరంగరాజపురం: ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లెమిట్టలోని దీపికా కల్యాణ మండపంలో ఆదివారం ఉదయం పది గంటలకు వైసీపీ నవరత్న సభ నిర్వహిస్తారని ఎమ్మెల్యే నారాయణస్వామి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ప్రశాంత్ కిశోర్ బృంద సభ్యులు, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పాల్గొంటారని చెప్పారు.

వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటా: నారాయణస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణస్వామి

శ్రీరంగరాజపురం: కార్యకర్తలకు అండగా ఉంటా ఎవరూ అధైర్యపడొద్దని ఎమ్మెల్యే నారాయణస్వామి అన్నారు. శుక్రవారం కొత్తపల్లెమిట్టలో జరిగిన వైసీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో వైసీపీ ప్రభుత్వం వస్తుందని కార్యకర్తలకు న్యాయం చేస్తామన్నారు. కన్వీనర్ అనంతరెడ్డి, ప్రధాన కార్యదర్శి విజయనందారెడ్డి, ఎంపీపీ మోహన్, సింగిల్‌విండో అధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యం, సర్పంచ్‌లు పద్మజ్యోతి, బాబు, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

సినిమా గైడ్

పుత్తూరు

శాంతి	వీఐపీ 2
విష్ణుమహల్	లై
శ్రీనివాస	వివేకం(తమిళం)

ఆంధ్రజ్యోతి
చిత్తూరు
మదనపల్లె జోన్
ఆదివారం 27, ఆగస్టు 2017



మృతి చెందిన జింక

కుక్కల దాడిలో జింక మృతి

నిమ్మనపల్లె: మండలంలోని రాచవేటివారిపల్లె పంచాయతీ గుండ్లవారిపల్లెలో అటవీ ప్రాంతం నుంచి గ్రామంలోకి వచ్చిన జింకను శుక్రవారం కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందింది. విషయం తెలుసుకున్న పోలీసులు, అటవీ శాఖాధికారులు సంఘటనాస్థలానికి చేరుకుని జింక మృతిపై ఆరా తీశారు. పోలీసులు అటవీశాఖాధికారులకు మృతి చెందిన జింకను అప్పగించారు. వన్యప్రాణులు మేత కోసం గ్రామాల వద్దకు వస్తున్నాయని పోలీసులు తెలిపారు.






నిమ్మనపల్లె, తంబళ్లపల్లె, గుర్రంకొండ, ములకలచెరువులో కొలువుతీరిన గణపయ్యలు

హెల్మెట్ ధరించండి.. ప్రాణాలను కాపాడుకోండి



హరిత కూడలిలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఐ నరేష్‌కుమార్

తంబళ్లపల్లె: హెల్మెట్ ధరించకపోవడంతో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం సంభవిస్తోందని ఎస్ఐ నరేష్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద వాహనాలను తనిఖీ చేసి హెల్మెట్ లేని వారికి జరిమానా విధించారు. అనంతరం సుమారు 50 మందితో పోలీస్‌స్టేషన్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం హరిత కూడలిలో హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాలను వివరించి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించేలా ప్రతిజ్ఞ చేయించారు.

ఆటో బోల్తా.. ఐదుగురికి తీవ్రగాయాలు

మదనపల్లె అర్బన్ : ప్యాసింజర్ ఆటో అదుపు తప్పి బోల్తాపడిన ఘటనలో డ్రైవర్‌తో సహా ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం ఓ ప్యాసింజర్ ఆటో ప్రయాణికులతో పుంగనూరు నుంచి మదనపల్లెకు బయలుదేరింది. మార్గమధ్యలో మండలంలోని సుగాలిమిట్ట వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఆటోడ్రైవర్ మదనపల్లె మండలం వలసపల్లెకు చెందిన శివశంకర్, ప్రయాణికులు కర్ణాటక రాష్ట్రం ముల్‌బాగల్‌కు చెందిన చంద్రశేఖర్, ఆయన భార్య శారద, కుమార్తె అపూర్వ, మదనపల్లెకు చెందిన సలీమ్ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పుంగనూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆదుకోవయ్యా గణపయ్యా !

వాడవాడలా చవితి వేడుకలు

తంబళ్లపల్లె: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో వినాయక చవితి వేడుకలు అంబరాన్నంటాయి. మండల కేంద్రంలో గణేశ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొజ్జగణపయ్య భక్తులను కనువిందు చేస్తున్నాడు. శుక్రవారం ప్రారంభమైన వేడుకల్లో భరతనాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. గుండ్లపల్లెలో భాస్కర్‌నాయుడు, సర్పంచ్ లక్ష్మీనారాయణనాయుడుల ఆధ్వర్యంలో గ్రామస్థులు ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నిమ్మనపల్లె: మండలంలో గ్రామగ్రామానా శుక్రవారం వినాయక చవితి సందర్భంగా వినాయక ప్రతిమలు ఏర్పాటు చేశారు. పండుగ పర్వదినంలో భక్తులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

ములకలచెరువులో...

మండలంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతిగ్రామంలోనూ వినాయకుడి ప్రతిమలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేపట్టారు. పీటీఎం రోడ్డులో హిందూ, ముస్లిం సోదరులు కలసి వినాయకుని భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అలాగే నల్లగుట్ట, మార్కెట్‌యార్డు, వినాయక నగర్, పెట్రోల్‌బంకు, రాగిమానుపల్లె, రామాపురం, తదితర ప్రాంతాల్లో వినాయకుడి ప్రతిమలు ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు.

సాయిబాబాకు వినాయకుని అలంకరణ

బి.కొత్తకోట: షిరిడిసాయిబాబా ఆలయంలో బాబాకు చేసిన వినాయకుని అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. వివిధ ఆలయాల్లో వినాయకచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

వాల్మీకిపురం: వినాయక చవితి వేడుకలు శుక్రవారం వాల్మీకిపురంలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని తోటవీధి, జెట్టిపాళ్యం వీధి, తిరుచుట్టి వీధి, ఎన్టీఆర్, బజారువీధి, గాంధీపేట తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, సీఎస్ఆర్ యువసేవ నాయకులు శ్రీనాథ్ తిరుచుట్టి వీధిలోని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ రాజేంద్రాచారి హరిమందిరం, బజారువీధిలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమల వద్ద పూజలు చేశారు.

గుర్రంకొండ: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని రైతన్నలు కోరుకున్నారు.

పెద్దతిప్పసముద్రం: పీటీఎం మండలంలో వినాయక చవితి పర్వదినాన్ని శుక్రవారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా దాదాపు వందకుపైగా వినాయక ప్రతిమలు ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వగ్రామాలకు తిరిగి వచ్చిన వారితో గ్రామాలు కళకళలాడాయి. శనివారం పలుచోట్ల నిమజ్జనం జరిగింది. ఒక్క పీటీఎంలోనే ఏడుచోట్ల వినాయకుడిని ప్రతిష్ఠించారు.

ఉలవల కోసం రైతన్నల అగచాట్లు

ములకలచెరువు: ఉలవల కోసం రైతన్నలకు అగచాట్లు తప్పడం లేదు. సకాలంలో వర్షాలు కురవక వేరుశనగ పంట సాగు చేయని రైతులకు ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో ఉలవలను పంపిణీ చేస్తోంది. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద శనివారం ఉలవల పంపిణీ జరిగింది. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో ఉలవ పంట సాగు చేసేందుకు రైతన్నలు ఆసక్తి చూపుతున్నారు. దీంతో రైతులు ఉలవలు తీసుకునేందుకు వ్యవసాయ కార్యాలయం వద్దకు పెద్ద సంఖ్యలో రైతులు బారులు తీరారు. రైతులు అధికసంఖ్యలో తరలిరావడంతో పోలీసులు రంగప్రవేశం చేసి అదుపు చేయాల్సి వచ్చింది. 280మంది రైతులకు 12టన్నుల ఉలవలు పంపిణీ చేసినట్లు ఏఈవో సుబ్రహ్మణ్యం తెలిపారు.

ప్రజల వద్దకే ఆర్టీసీ సేవలు

తంబళ్లపల్లె: ప్రజల వద్దకే ఆర్టీసీ కార్యక్రమంలో భాగంగా శనివారం రాయితీ క్యాట్‌కార్డులను తంబళ్లపల్లెలో ఆర్టీసీ సిబ్బంది పంపిణీ చేశారు. క్యాట్‌కార్డు వలన ప్రమాదబీమా రూ.లక్ష వరకు రోడ్డు రవాణా సంస్థ అందజేస్తుందని 10శాతం రాయితీతో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో చార్జీలు వసూలు చేస్తారని, కుటుంబంలో ఐదుమందికి ఈ రాయితీ లభిస్తుందని వారు పేర్కొన్నారు. సుమారు 200మందికి పైగా వినియోగదారులకు క్యాట్‌కార్డులను పంపిణీ చేశారు.

సరిహద్దుల్లో 16 చెక్‌పోస్టులు

జిల్లా పశువ్యాధి నిర్ధారణ కేంద్రం డీడీ రామచంద్ర

బి.కొత్తకోట: కర్ణాటక సరిహద్దుల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 16 చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా పశువ్యాధి నిర్ధారణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ రామచంద్ర పేర్కొన్నారు. మండలంలోని బీరంగి పంచాయతీ కాశిపల్లెలో శనివారం ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామచంద్ర మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం నుంచి జిల్లాకు వచ్చే గాలికుంటు వ్యాధి గల పశువులను గుర్తించేందుకు జిల్లాలో 16 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్కడ పశుమిత్రను నియమిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 9.37లక్షల పశులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేసే లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ఈ రోజు నుంచి 30 రోజుల్లో ఈ టీకాల పంపిణీ కార్యక్రమం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మండలంలోని 14వేల పశువులకు ఈ టీకాలు వేసే కార్యక్రమం చేపట్టామన్నారు. వ్యాధి టీకాలు వేయకుంటే ఒక సంవత్సరంలోపు దూడలు చనిపోతాయన్నారు. ఒక సంవత్సరం పైబడిన పశువులకు వ్యాధి సోకితే సంతానోత్పత్తి, పాల ఉత్పత్తి తగ్గడం, నోట్లో సుంగ కారడం, కాలిగిట్టల మధ్య పుండ్లు రావడం, జ్వరం తీవ్రంగా ఉంటుందన్నారు. రైతులు ఈ విషయాలను గుర్తించాలన్నారు. బ్రూసెల్లోసిస్ వ్యాధి ముఖ్య లక్షణం పశువులకు అబార్షన్ అవుతుందన్నారు. నాలుగు నెలల నుంచి 8 నెలలలోపు ఆడదూడలకు ఈ వ్యాధి టీకాలు వేశామన్నారు. నాలుగు డివిజన్లు మదనపల్లె, చిత్తూరు, పుత్తూరు, తిరుపతి ఒక్కొక్క డివిజన్ కు డోస్‌లు ఇవ్వడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఇన్ ఛార్జి డాక్టర్ హేమకుమార్, గోపాలమిత్రలు వెంకటరమణ, శివశంకర్, శివకుమార్, పాడిరైతులు, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం చిన్నారుల చవితి వేడుక



స్నేహితులతో కలసి వినాయకుడికి పూజలు చేస్తున్న ఆహిల్

మదనపల్లె రూరల్: దైవ భక్తికి మతాలు అతీతం అనే దానికి నిదర్శనంగా ఓ ముస్లిం చిన్నారి భక్తిభావంతో వినాయకచవితి పండుగ నిర్వహించాడు. మదనపల్లె పట్టణం మార్పురి వీధికి చెందిన ఇస్మాయిల్ స్థానికంగా మొబైల్ దుకాణం నిర్వహిస్తున్నాడు. అతని కుమారుడు మహ్మద్ ఆహిల్ (5) తమ పండుగలతో పాటు హిందూ పండుగలంటే ఇష్టపడుతున్నాడు. శుక్రవారం తన తండ్రి వద్దకు వెళ్లి వినాయకుడి ప్రతిమ కావాలలని పట్టుపట్టాడు. తండ్రి ఇస్మాయిల్ ఇచ్చిన డబ్బులతో బజారుకు వెళ్లి మట్టితో చేసిన వినాయకుడి ప్రతిమ కొనుగోలు చేసి వారి ఇంటి ముందు ప్రతిమను పెట్టి పూలు అలంకరించి పూజలు చేశాడు. అంతేకాకుండా చుట్టుపక్కల వున్న తన స్నేహితులను పిలిచి హిందూ సాంప్రదాయపద్ధతిలో ఉదయం, సాయంత్రం పూజలు చేశాడు. ఆహిల్ దైవభక్తిని చూసి ప్రతి ఒక్కరూ ఆసక్తితో తిలకిస్తున్నారు. ఈ సందర్భంగా నేషనల్ హైవేస్ రోడ్ సేఫ్టీ సీఐ సురేష్‌కుమార్ మాట్లాడుతూ మతాలకు అతీతంగా ముస్లిం చిన్నారి వినాయకచవితి పండుగ నిర్వహించడం, అందరూ ఆదర్శంగా తీసుకోవాలని, అహిల్‌ను అభినందించారు.

ఘనంగా చవితి వేడుకలు

పెద్దమండ్యం: మండలంలో వినాయక చవితి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వినాయకచవితి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన గణపయ్య ప్రతిమలకు ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయకుడి ప్రతిమలు ప్రతిష్ఠించారు.

పేద విద్యార్థులకు చేయూతనివ్వాలి

ఏర్పేడు:పేద విద్యార్థుల అభివృద్ధికి దాతలు చేయూతనివ్వాలని పాపానాయుడుపేట సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని శివగిరి ఎస్టీకాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం దళిత హక్కుల పోరాట సమితి శ్రీకాళహస్తి నియోజకవర్గం కన్వీనర్ గురునాధం సహకారంతో మదర్ థెరీసా జయంతిని పురస్కరించుకుని ప్రభాకర్‌రెడ్డి తన సొంత నిధులతో 30 జతల దుస్తులు, నోటు పుస్తకాలు, ఆటవస్తువులు విద్యార్థులకు పంపిణీ చేశారు.



దుస్తులు అందజేస్తున్న ప్రభాకర్‌రెడ్డి





బీఎనX కండ్రిగలో కొలువుదీరిన గణపయ్య, కళత్తూరులో ఉప్పు వినాయకుడు

మూషికవాహనుడికి ఘనంగా పూజలు

బుచ్చినాయుడుకండ్రిగ: వినాయక చవితి వేడుకలు శుక్రవారం అన్ని మండలాల్లో ఘనంగా నిర్వహించారు. యువత గ్రామాలలోని కూడళ్ళలో పెద్ద సంఖ్యలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విగ్రహాల వద్ద విద్యుద్దీపాలంకరణలు, అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. ● బీఎనX కండ్రిగ మండలంలో ఉదయం నుంచి చిరుజల్లులు కురుస్తుండటంతో పూజలకు కొంత అంతరాయం ఏర్పడింది. గ్రామాలలో యువత పోటీలుపడి విగ్రహాలను ఏర్పాటు చేశారు. బీఎనX కండ్రిగలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని యువత కోలాహలంగా ఊరేగించి నిమజ్జనం చేశారు.చవితి సందర్భంగా ఎస్ఐ రామ్‌మోహన్ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

కేవీబీపురం: మండలంలో వినాయకచవితి పండుగ వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే పెద్ద ఎత్తున వినాయకుడికి పూజలు నిర్వహించారు. సాయంత్రం యువత రంగులు చల్లుకుంటూ ఉట్టి కొట్టారు. మండలంలో చాలా చోట్ల మట్టి వినాయక ప్రతిమలనే ఏర్పాటు చేశారు.

ఏర్పేడు: మండలంలోని గ్రామాల్లో యువత వినాయక ప్రతిమలను ప్రతిష్టించి పూజలు చేశారు. శనివారం ఉట్టి కొట్టారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. బండారులపల్లెలో ఏపీబీసీ సంఘం రాష్ట్ర యువత అధ్యక్షుడు వడ్లతాంగల్ బాలాజీప్రసాద రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వినాయక విగ్రహాన్ని ఊరింగించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత రెడ్డివారి గురవారెడ్డి, సర్పంచX శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మేర్లపాక గ్రామంలో ఎంపీటీసీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో చవితి వేడుకలు నిర్వహించారు. బాలకృష్ణాపురంలో జరిగిన వేడుకల్లో టీడీపీ నేత ప్రకాష్‌యాదవ్, ఆమందూరు ఎంపీటీసీ సుమలత చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. కాగా, స్వామివారి లడ్డూను చంద్రయ్య అనే భక్తుడు రూ.14 వేలకు వేలంలో దక్కించుకున్నాడు.

తొట్టంబేడు: మండలంలోని గ్రామాల్లో వినాయకచవితి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. యువత గ్రామ కూడళ్ళలో భారీ వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసి, ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం సాయంత్రం యువత ఉట్టి కొట్టి సంబరాలు చేసుకున్నారు.

వరదయ్యపాళెం: స్థానిక చెంగాళమ్మగుడి, గంగమిట్ట, సిద్ధులస్వామిగుడి, బజారువీధి కూడలిలో యువత భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. త్రయంబకేశ్వరాలయంలో జరిగిన పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కాగా, శనివారం చెంగాళమ్మగుడి వద్ద ఉన్న వినాయక ప్రతిమను యువత నిమజ్జనం చేశారు.









రాంబట్లపల్లె, మేర్లపాక, బండారుపల్లెల్లో కొలువుదీరిన ఉమా పుత్రుడు - బండారుపల్లెలో అన్నదానం చేస్తున్న భక్తులు

ఎల్ఐసీ ఏజెంట్ల నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రమాణస్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

తొట్టంబేడు: శ్రీకాళహస్తి ఎల్ఐసీ శాఖ ఏజెంట్ల నూతన కార్యవర్గాన్ని శనివారం పట్టణంలోని ఆర్‌ఆర్‌బీ కల్యాణ మండపంలో ఎన్నుకున్నారు. బ్రాంచి అధ్యక్షుడిగా నారాయణస్వామి, కార్యదర్శిగా సుబ్రహ్మణ్యంరెడ్డి, కోశాధికారిగా బాబూరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎస్ఐసీ ఏజెంట్లుగా కొనసాగుతూ వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగిన శ్రీకాళహస్తీశ్వరాలయ ట్రస్టు బోర్డు మెంబరు పీఎం చంద్ర, రాష్ట్ర సెన్సార్ బోర్డు మెంబరు సుబ్రహ్మణ్యంరెడ్డి, లైఫ్ మెంబర్‌షిప్ పొందిన శ్రీమన్నారాయణను ఘనంగా సన్మానించారు. నెల్లూరు డివిజనX సెక్రటరీ వేణుగోపాల్ రెడ్డి, గౌరవాధ్యక్షుడు సతీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై దాడి

శ్రీకాళహస్తి అర్బన్: వీధి వ్యాపారుల మధ్య నెలకొన్న వాగ్వాదంతో ఖాదర్‌బాషా (25) అనే యువకుడిపై మరో ముగ్గురు దాడి చేసి గాయపరచిన ఘటన శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణంలోని దర్గామిట్ట ప్రాంతంలో చోటు చేసుకుంది. బాధితుడి కథనం మేరకు... దర్గామిట్ట సమీపంలోని వెంకటగిరి బస్టాండు వద్ద ఖాదర్‌బాషా తోపుడు బండిపై పండ్ల వ్యాపారం చేస్తున్నాడు. అక్కడే తోపుడు బండిపై వ్యాపారం చేసుకునే మరో యువకుడు తరచూ ఖాదర్‌బాషాను అడ్డుకునేవాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం వారిమధ్య వివాదం చోటుచేసుకుంది. రాత్రి ఖాదర్‌బాషా ఇంటికి వెళుతున్న సమయంలో తోటి వ్యాపారి మరో ఇద్దరు యువకులతో కలిసి దాడి చేసి ఖాదర్ బాషాను గాయపరిచారు. స్థానికులు అతడిని 108లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ విషయమై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.



గాయపడిన ఖాదర్‌బాషా

దోబీ కార్మికుడిపై దాడి చేసినవారిని శిక్షించాలి

శ్రీకాళహస్తి అర్బన్: దోబీ కార్మికుడిపై దాడి చేసి, ఇల్లు కూల్చివేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఏపీ రజక సంఘాల ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి మునికృష్ణ డిమాండు చేశారు. శనివారం వారు శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్టీసీ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మునికృష్ణ మాట్లాడుతూ ఈ నెల 13న పెనుమూరు మండలం మన్యంపల్లె గ్రామంలో బాలయ్య అనే దోబీ కార్మికుడిపై అగ్రవర్ణాలవారు కొందరు అరాచకం సృష్టించిన విషయం విదితమేనన్నారు. ఈ ఘటనపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. దాడికి పాల్పడినవారిని శిక్షించే వరకు పోరాటాలు ఆపేది లేదన్నారు. బాలయ్యకు మద్దతుగా సోమవారం పెనుమూరులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనకు రజక సామాజిక వర్గ ప్రజలంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కోలా ప్రేమ, జయశ్యాం, మురళి, మునస్వామి, తులసిదొరై, రాజేశ్వరమ్మ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నేతలు

'ఉపాధి' బిల్లులు త్వరగా చెల్లించాలని వినతి

ఏర్పేడు: ఉపాధి హామీ పథకం ద్వారా చేసే పనులకు బిల్లులను త్వరగా చెల్లించాలని ఏర్పేడు మండలంలోని మోదుగులపాళెం, కోబాక గ్రామాల్లోని ఉపాధి కూలీలు శనివారం ఏపీవో జ్యోతికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఆమె పైన పేర్కొన్న గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించడానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు ఏపీవోతో మాట్లాడుతూ... మూడు వారాలకు సంబంధించిన బిల్లులు ఇంకా చెల్లించలేదని వాపోయారు. స్పందించిన ఏపీవో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లిస్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ గురునాధం, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఏపీవో జ్యోతి

'పంట సంజీవని'ని పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో పంట సంజీవని గుంతలు త్వరితగతిన పూర్తి చేయాలని ఉపాధి హామీ ఏపీడీ వినోద్‌రెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన బీఎనX కండ్రిగ ఉపాధి హామీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనుల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడుతూ మండలంలో వెయ్యి పంట సంజీవని గుంతలు పూర్తి చేయాల్సి ఉండగా కేవలం 300 మాత్రమే పూర్తి చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున గుంతలు త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఈసీ రమేష్‌రెడ్డి, సిబ్బంది వెంకటయ్య, నాగరాజు, పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఏపీడీ

ఎమ్మార్సీ వద్ద బదిలీ అయిన టీచర్ల సందడి

తొట్టంబేడు: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం వద్ద శనివారం బదిలీఅయిన టీచర్లతో సందడి సందడిగా మారింది. ఈ నెల మొదటి వారంలో ఉపాధ్యాయులకు బదిలీల కౌన్సెలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శనివారం జిల్లా కేంద్రం నుంచి ఉపాధ్యాయులు రిలీవ్ కావాలని ఆదేశాలు రావడంతో బదిలీ అయిన 43 మంది ఉపాధ్యాయులు ఎమ్మార్సీ కార్యాలయానికి చేరుకున్నారు. వీరిలో మండల పరిధిలో 18 మంది, ఇతర మండలాలకు 25 మంది బదిలీపై వెళ్లారు. వీరందరూ ఎంఈవో భారతి నుంచి రిలీవింగ్ ఆర్డర్స్ తీసుకున్నారు.

నేడు వైసీపీ బూతX కమిటీ సమావేశం

శ్రీకాళహస్తి: పట్టణంలోని మహేష్ కల్యాణ్ సదనX లో ఆదివారం నిర్వహించనున్న వైసీపీ బూతX కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బి.మధుసూదనX రెడ్డి కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా బూతX కమిటీ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

శ్రీకాళహస్తిలో సినిమాలు...

సాయిరాం	: వివేకం
బలరాం	: అహో బ్రహ్మ
శ్రీనివాస	: ఫిదా
విజయలక్ష్మి	: నేనే రాజు నేనే మంత్రి
ఆర్.ఆర్	: వీఐపీ
రామచంద్ర	: జయ జానకీ నాయక



ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

మదనపల్లె అర్బన్ : మదర్‌థెరిస్సా జయంతి వేడుకలు శనివారం మదనపల్లెలో ఘనంగా జరిగాయి. హెల్పింగ్‌మైండ్స్ సంస్థ సభ్యులు స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రక్తనిధి కేంద్రంలో మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రక్తదానం చేశారు. డాక్టర్ నారాయణయ్య సంస్థ వ్యవస్థాపకులు అబూబకర్ సిద్ధిక్ మాట్లాడుతూ మురికివాడల్లో పేదల కోసం థెరెస్సా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. స్థానిక చైతన్య భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో కూడా వేడుకలను నిర్వహించారు.

28 నుంచి ప్రజాసాధికార సర్వే

మదనపల్లె అర్బన్ : ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈనెల 28నుంచి సెప్టెంబర్ 30వతేదీ వరకు మదనపల్లె మున్సిపల్ పరిధిలో ప్రజాసాధికార సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ మహేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి వివరాలు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. బయట ప్రాంతాలకు వలస వెళ్లిన వారంతా ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం వారికి ఇదే చివరి అవకాశంగా కల్పించినట్లు ఆయన చెప్పారు. ఉదయం 10నుంచి సాయంత్రం 5గంటల వరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఈ సర్వే కార్యక్రమం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

డీఎస్పీగా చౌడేశ్వరి



మదనపల్లె అర్బన్ : మదనపల్లె డీఎస్పీగా కె.చౌడేశ్వరి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ డీఎస్పీగా పనిచేస్తున్న కె.రాజేంద్రప్రసాద్ జూన్ 30న పదవీ విరమణ పొం దారు. అప్పటి నుంచి ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీగా పనిచేస్తున్న కె.నారాయణస్వామిరెడ్డి మదనపల్లె ఇన్ ఛార్జి డీఎస్పీగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈనేపథ్యంలో హైదరాబాద్ పీసీఎస్‌లో డీఎస్పీగా పనిచేస్తున్న ఈమెను మదనపల్లె డీఎస్పీగా బదిలీ చేస్తూ డీజీపీ ఎన్ .సాంబశివరావు ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం ఆమె డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా గృహం



సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వి

మదనపల్లెటౌన్: అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా గృహాలు మంజూరు చేస్తామని మున్సిపల్ ఛైర్మన్ కొడవలి శివప్రసాద్ పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వ పథకం హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమంలో భాగంగా పట్టణానికి మంజూరైన 3773 గృహాలకు సంబంధించి శనివారం భూమిపూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొడవలి శివప్రసాద్ మాట్లాడుతూ 2022 వరకు దీర్ఘకాల లక్ష్యాన్ని పెట్టుకుని విడతల వారీగా అర్హులైన ప్రతి పేదవారికి ఇళ్లు నిర్మించే ఇవ్వాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అపార్ట్‌మెంట్ తరహాలో ఇళ్లు నిర్మించడంతో పాటు అన్ని వసతులను ప్రభుత్వమే కల్పిస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మూడు కేటగిరిలుగా ప్రభుత్వం ఇళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. 350, 400, 450 చదరపు అడుగు విస్తీర్ణంలో లబ్దిదారుల ఆర్థిక స్తోమతను బట్టి ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామ్‌దాస్‌చౌదరి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ భవానీప్రసాద్; రాటకొండ గుర్రప్ప నాయుడు, నాదెళ్ల విద్యాసాగర్, తులసీప్రసాద్, రాటకొండ మధుబాబు, దొరస్వామినాయుడు, జంగాల శివరామ్, కౌన్సిలర్లు బాబునాయుడు, సుమంత్ కళ్యాణ్, బండి నాగరాజు, నీలకంఠ, ఆంజనేయులు, రాధా, ఝాన్సీ, లక్ష్మీదేవి, తులసి, మున్సిపల్ కమిషనర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి : డీఎస్పీ

మదనపల్లెటౌన్: ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి పేర్కొన్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఉత్సవ కమిటీ సభ్యులతో డీఎస్పీ అవగాహన సమావేశం నిర్వహించారు. గణేశ్ నిమజ్జనాల్లో ఎటువంటి అపశ్రుతులు చోటు చేసుకోకుండా పోలీసు, రెవెన్యూ అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇందులో భాగంగా గణేశ్ నిమజ్జనాలకు అమ్మచెరువు, బసినికొండ, బైపాస్‌రోడ్డులోని చెరువుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. నిమజ్జనాలకు సంబంధించి ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు. 9వ రోజు బక్రీద్ పండుగ వస్తుండటంతో ఆరోజు నిమజ్జనాలను నిషేధించినట్లు చెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ కార్యాలయ ఇన్‌చార్జి ఏవో శేషయ్య, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, ఎంపీడీవో లక్ష్మీపతి, సీఐ నిరంజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలపై ఇంటింటా ప్రచారం జరగాలి

ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మదనపల్లె రూరల్: వైసీపీ అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టనున్న నవరత్నాల పథకాలను ప్రతి ఇంటింటా తిరిగి అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి సూచించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో శనివారం పార్టీ ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ మూడేళ్ల టీడీపీ పాలనలో అవినీతి, అసమ్మర్థ పాలనతో ప్ర జలు విస్తుపోయారన్నారు. ఇటువంటి సమయంలో వైసీపీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న నవరత్నాల పథకాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం వుందన్నారు. ప్రతి సభ్యుడు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. నియోజకవర్గంలోని 272 బూత్ కమిటీ సభ్యులతో ప్రతి బూత్ లోనూ తిరుగుతూ ఇంటింటా ప్రచారం చేయాలన్నారు. దీనిపై వైసీపీ కార్యకర్తలకు, బూత్ కమిటీ సభ్యులకు ఈనెల 29న సీఎస్ఐ కమ్యూనిటీహాల్లో శిక్షణ సమావేశం వుందని, ఈ సమావేశానికి ఎంపీ మిధున్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారన్నారు. ప్రతి వైసీపీ నాయకుడు, కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరు కావాలని ఎమ్మెల్యే కోరారు. సమావేశంలో మండల ప్రత్యేక అహ్వానితుడు బాలకృష్ణారెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ ఆనందరెడ్డి, జడ్పీటీసీ భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్లు జింకా వెంకటాచలపతి, మస్తాన్ రెడ్డి, వైసీపీ పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు సురేంద్ర, మహేష్ పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం

మదనపల్లెటౌన్: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని అగ్రిగోల్డ్ ఖాతాదారులు, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు శివరామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక మిషన్ కాంపౌండులో డివిజన్ స్థాయి అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం శనివారం నిర్వహించారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలన్న డిమాండ్‌తో ఆగస్టు 16వ తేది నుంచి బాధితుల్లో మనోస్థైర్యం నింపేందుకు బస్సుయాత్రను చేపట్టినట్లు చెప్పారు. ఈబస్సు యాత్ర సెప్టెంబర్ 7న మదనపల్లెకు వస్తున్నట్లు చెప్పారు.



మదనపల్లె రెడ్డెప్పనాయుడు కాలనీలో మహరాజ వేషంలో వినాయకుడు



పెద్దమండ్యంలో కొలువుతీరిన వినాయకుడు





వాల్మీకిపురంలో ఏర్పాటు చేసిన గణపతుల విగ్రహాలు

సినిమా గైడ్

మదనపల్లె

ఏఎస్ఆర్	:	ఆనందో బ్రహ్మ
ఎంఎస్ఆర్	:	జయ జానకి నాయక
సిద్ధార్థ	:	ప్రతిక్షణం
మినీసిద్ధార్థ	:	నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	:	నిన్ను కోరి
సాయిచిత్ర	:	నేనే రాజు నేనే మంత్రి
రవి	:	జయ జానకి నాయక
సునిల్	:	ఫిదా

తంబళ్లపల్లె

విజయ టాకీస్ : లై

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించండి



ఆసుపత్రిని ప్రారంభిస్తున్న బీజేపీ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి

మదనపల్లె అర్బన్ : ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలంటూ బీజేపీ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి పేర్కొన్నారు. కాగా శనివారం స్థానిక బెంగళూరురోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన నిషారా స్కిన్ , గైనిక్ అనే ప్రైవేటు ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్ని వసతులతో కూడిన మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు.

ఈకార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు నిషారాఖాన్ , అర్షియా అంజుమ్, తాజీర్‌బాషా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ టీడీపీ నాయకుడు చలపతి మృతి



చలపతి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న రమేష్

మదనపల్లె రూరల్: మదనపల్లె పట్టణ సీనియర్ టీడీపీ నాయకుడు బి.టి.చలపతి శుక్రవారం మృతి చెందారు. దిగువకమ్మపల్లెకు చెందిన చలపతి టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పనిచేస్తున్నారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తూనే టీడీపీ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ, ఎటువంటి పదవులు ఆశించకుండా పనిచేశారు. గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో చికిత్స చేయించుకుంటున్న ఆయనకు శుక్రవారం గుండెపోటు రావడంతో మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ శనివారం చలపతి నివాసానికి వెళ్లి ఆయన మృతదేహానికి నివాళులర్పించారు.











గాంధీవీధి, భేరివారి మండపం, ఓటేరు కాలువ వీధిలో కొలువైన గణపతి - గాంధీవీధిలో హోమం చేస్తున్న భక్తులు

ఘనంగా వినాయకచవితి వేడుకలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలో శుక్రవారం వినాయకచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ యేడాది ఎక్కువ మంది మట్టి గణపతిపై మక్కువ చూపారు. కొన్ని చోట్ల మాత్రమే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన వినాయకులను వాడారు. భేరివారి మండపం, పెండ్లిమండపం, జయ రామరావువీధి, గాంధీ వీధి, కైకాలవీధి, కొత్తపేటలోని కార్గిల్ కూడలి, భాస్కర పేట, పద్మశాలిపేట, పానగల్, ఓటేరుకాలువవీధి, సన్నిధి వీధి, రామసేతు వంతెన తదితర ప్రాంతాల్లో వినాయక ప్రతిమలను ఏర్పాటు చేశారు.పలుచోట్ల హోమాలు నిర్వహించారు. అన్నదానాలు చేశారు. పద్మసాలిపేటలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జయరామరావు వీధిలో జరిగిన పూజల్లో ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ శాంతారాం పవార్,సన్నిధివీధి,భాస్కరపేట, శ్రీరాం నగర్‌కాలనీలో జరిగిన ఉత్సవాల్లో పురపాలక సంఘ వైస్‌చైర్మన్ పార్థసారధి, బేరివారి మండపం వద్ద బీజేపీ నేత కోలా ఆనంద్, పద్మశాలిపేట వినాయక పూజల్లో వైసీపీ నేత ఎం.హరి తదితరులు పాల్గొన్నారు. కొత్తపేట కార్గిల్‌కూడలిలో అన్నదానానికి కౌన్సిలరు సుప్రజ రూ.5 వేలు విరాళంగా ఇచ్చారు. గాంధీవీధిలో జరిగిన పూజల్లో కౌన్సిలర్ జయ, గురునాగరాజు, వైసీపీ నాయకులు శ్రీనివాసులు, టీడీపీ నాయకులు హరినాధనాయుడు తదితరులు పాల్గొన్నారు. భాస్కరపేటలో టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ పులిరామచంద్ర, పి.శ్రీనివాసులు రెడ్డి, పానగల్ వద్ద నిర్వహించిన వేడుకల్లో వైసీపీ నేత మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో స్థానిక యువత భక్తులకు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

శ్రీకాళహస్తి రూరల్: మండలంలో వినాయకచవితి వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు రూరల్ సీఐ సుదర్శన్ ప్రసాద్ తెలిపారు. అమ్మపాళెం గ్రామంలో 30 కేజీల బరువుగల లడ్డూను స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. దీనిని ఆదివారం వేలం వేయనున్నారు. కాగా, పలు గ్రామాలలో యువత ఉట్టి కొట్టి సంబరాలు చేసుకున్నారు.







అన్నదానం చేస్తున్న శాంతారాం పవార్, కైకాలవీధిలో కొలువుదీరిన పార్వతీ పుత్రుడు

ఉపకారాగారాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తులు

శ్రీకాళహస్తి అర్బన్: శ్రీకాళహస్తి పట్టణంలోని బహదూరుపేట ప్రాంతంలో ఉన్న ఉపకారాగారాన్ని సీనియర్ సివిల్ జడ్జి అర్చన, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ శనివారం తనిఖీ చేశారు. ఉపకారాగారంలో ఖైదీలకు అందుతున్న సౌకర్యాలు, వసతులపై ఆరా తీశారు. అదే విధంగా ఆహార నాణ్యత, పరిసరాల పరిశుభ్రతపై ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. న్యాయవాది మల్లిఖార్జునయ్య,ఉపకారాగార సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జుననాయుడు జన్మదినం

శ్రీకాళహస్తి: పట్టణంలోని ఎంజీఎం సంస్థల అధినేత గుడ్లూరు మల్లికార్జున నాయుడు 60వ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తొట్టంబేడు మండలం లింగమనాయుడపల్లె ఉన్నత పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి, హెచ్ ఎం శ్రీనివాసవర్మ, వెంకటసుబ్బయ్య, ఎంజీఎం విద్యాసంస్థల డైరెక్టర్ మయూర్, తదితరులు పాల్గొన్నారు.



మల్లికార్జుననాయుడును సన్మానిస్తున్న ప్రముఖులు





ఆంధ్రజ్యోతి
12 చిత్తూరు
పీలేరు
ఆదివారం 27 ఆగస్టు 2017
పీలేరు • కలికిరి • కలకడ • కేవీపల్లె • పులిచెర్ల • చిన్నగొట్టిగల్లు • ఎర్రావారిపాలెం

మదర్ థెరిస్సా సేవలు ఆదర్శనీయం

పీలేరు: విశ్వమాత మదర్ థెరిస్సా పేదలకు చేసిన సేవలు ఆదర్శనీయమని రచయిత్రి, ఉపాధ్యాయురాలు ధనాశి ఉషారాణి అన్నారు. ఎర్రావారిపాళెం మండలం కోటకాడపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం మదర్ థెరిస్సా జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా థెరిస్సాకు నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న టీచర్లు, విద్యార్థులు

భక్తిశ్రద్ధలతో చవితి వేడుకలు



పీలేరు సైనిక్ నగర్‌లో ఏర్పాటు చేసిన జల వినాయకుడు

పీలేరు / కల్లూరు / కలికిరి / కలకడ / కేవీపల్లె / రొంపిచెర్ల / భాకరాపేట: వినాయకచవితి సందర్భంగా పీలేరులో వాడవాడలా సామాజిక స్పృహ, దైవభక్తి కలగలిపి అచ్చెరువొందేలా వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఆధునిక డిజైన్లతో ఏర్పాటు చేసిన లంబోదరుడి మండపాలు, అలంకరణలు ఆకట్టుకున్నాయి. పట్టణ వీధులన్నీ భక్తుల సందడితో కిక్కిరిశాయి. పలు సెంటర్లలో యువత వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. స్థానిక అయ్యపునాయునిచెరువు, కడపరోడ్డు, సైనికనగర్, కామాటంపల్లె, శివాలయం వీధి, శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం, పద్మావతినగర్, ఆర్టీసీ బస్టాండు, మార్కెట్ కమిటీ కార్యాలయం, ఆర్టీసీ నల్లగుట్ట, వరసిద్ధి వినాయక ఆలయం, కోటపల్లె, ఎర్రమరెడ్డిగుట్ట, కావలిపల్లె ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భారీ విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. వినాయక మండపాల్లో జరిగిన పూజాది కార్యక్రమాల్లో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాగా, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక లడ్డూను వేలం వేయగా స్థానిక మార్కెట్ కమిటీ వినాయక కేంద్ర నిర్వాహకులు దానిని దక్కించుకున్నారు. కాగా, పీలేరులో గణనాథుడి విగ్రహాల నిమజ్జనోత్సవాన్ని ఆదివారం నిర్వహించనున్నారు. పీలేరు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిమజ్జనోత్సవ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇదిలా ఉండగా మహాగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాటలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించినట్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు భాస్కరరెడ్డి, మోహన్‌రెడ్డి తెలిపారు. ● పులిచెర్ల మండలంలోని అన్ని గ్రామాలలో గణనాథుని విగ్రహాలను ప్రతిష్ఠించారు. కోటపల్లెలో వినాయక లడ్డూను వేలం వేయగా రూ.26,500కు వెంకటముని దక్కించు కున్నారు. పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ● కలికిరి మండలంలో చవితి పండుగను వేడుకగా జరుపుకున్నారు. స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన ఉండ్రాళ్ళను నైవేద్యంగా సమర్పించారు. ఎర్రదొడ్డిపల్లెలో యువకులు ఉట్టికొట్టే ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ● కలకడ మండలంలో వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గ్రామాలలో వినాయక చవితి సందడి నెలకొంది. ● కేవీపల్లె మండలంలో శుక్రవారం వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి, ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ● రొంపిచెర్ల మండలంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని వాడవాడలా వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసి, పూజలు జరిపారు. ● చిన్నగొట్టిగల్లు మండలంలో వినాయక చవితి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో యువత ఉట్టి కొట్టే కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.









కల్లూరు, భాకరాపేట, కలకడ, కలికిరిలో పూజలందుకున్న గణపయ్య

పీలేరు ఎంఈవోగా రెడ్డిబాషా



బాధ్యతలు స్వీకరిస్తున్న రెడ్డిబాషా

పీలేరు: పీలేరు మండల విద్యాశాఖాధికారిగా పి.రెడ్డిబాషా శనివారం బాధ్యతులు స్వీకరించారు. ఇక్కడ ఎంఈవోగా పనిచేస్తున్న దయానందరెడ్డి ఆరు నెలల దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళడంతో కేవీపల్లె ఎంఈవో రెడ్డిబాషాకు పీలేరు ఎంఈవోగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆర్జేడీ ప్రతాపరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం స్థానిక ఎమ్మార్సీలో బాధ్యతలు స్వీకరించారు. కాగా, ఇటీవల జరిగిన ఉపాధ్యయుల కౌన్సెలింగ్‌లో బదిలీ అయిన వారిని ఆయన రిలీవ్ చేశారు.

పులిచెర్లలో 52 మంది టీచర్ల బదిలీ

కల్లూరు: పులిచెర్ల మండలంలో ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన 52 మంది బదిలీ అయినట్లు ఎంఈవో సిద్ద రామయ్య తెలిపారు. వీరిలో 17మంది మండల పరిధిలోనే బదిలీకాగా మిగిలిన వారు జిల్లాలోని వివిధ మండలాలకు వెళ్ళారు. ఈ మేరకు శనివారం వారిని రిలీవ్ చేశారు.

కలికిరి ఇన్‌చార్జ్ ఎంఈవోగా మునీంద్ర నాయక్



కలికిరి: కలికిరి ఇన్‌చార్జ్ ఎంఈవోగా కలకడ ఎంఈవోగా పనిచేస్తున్న మునీంద్ర నాయక్ శనివారం బాధ్యతలు చేపట్టారు. కలికిరి ఎంఈవోగా పనిచేస్తున్న ఎర్రయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన స్థానంలో మునీంద్ర నాయక్‌ను ఇన్‌చార్జ్‌గా నియమిస్తూ ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

ఉట్టినంటిన ఉత్సాహం

పీలేరు : వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా స్థానిక సైనికనగర్, ఎల్‌బీఎస్ రోడ్డు, కోటపల్లె రోడ్డు ప్రాంతాల్లో శనివారం ఉట్లోత్సవాలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని వినాయక కేంద్రాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగు నీళ్లను చల్లుకుంటూ ఉట్టి కొట్టేందుకు పోటీలు పడ్డారు. బీవీరెడ్డి కాలనీ వద్ద నిర్వహించిన నాట్య కళారూపాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి.

వనిత కార్డులతో అధిక ప్రయోజనం



వనిత కార్డు పంపిణీ చేస్తున్న జయచంద్ర

కలికిరి: వనిత ఫ్యామిలీ కార్డులతో ప్రయాణీకులు అధిక ప్రయోజనాలు పొందవచ్చని పీలేరు ఆర్టీసీ డీఎం జయచంద్ర పేర్కొన్నారు. కలికిరి మండలం గడి గ్రామంలో శనివారం ఆయన సర్పంచ్ షాబుద్దీన్‌తో కలిసి పలువురికి వనిత ఫ్యామిలీ కార్డులు పంపిణీ చేశారు. ఎవరైనా రూ.100తో వనిత కార్డు పొందవచ్చునని, రెండేళ్లపాటు 10శాతం రాయితీతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించవచ్చన్నారు. రాయితీతోపాటు ప్రయాణికుడికి రూ.లక్ష ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ అసిస్టెంట్ సెక్రటరీ రమణయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘనసన్మానం

కలికిరి: మహల్ తెలుగు ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళుతున్న 9 మంది ఉపాధ్యాయులను శనివారం పాఠశాల హెచ్‌ఎం మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బదిలీ అయిన వారిలో వెంకటేశులు, వెంకటరమణ, సిరాజుద్దీన్, శివకుమార్, గోపీకృష్ణ, శ్రీరాములు నాయుడు, జాకీర్ మహమ్మద్, గుర్రప్ప, పీడీ నారాయణరెడ్డి ఉన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

వర్షపు నీరు భూగర్భ జలాలుగా మారాలి

కల్లూరు: వర్షపు నీరు భూగర్భ జలాలుగా మారాలని, ఇందుకు రైతులు సహకరించాలని ఆత్మ పీడీ దొరసాని పిలుపునిచ్చారు. శనివారం పులిచెర్ల మండలం అరవవాండ్లపల్లెలో నీటి సంరక్షణ, యాజమాన్య పద్ధతులపై పులిచెర్ల, పాకాల మండలాల రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ... నీటి సంరక్షణకు రైతులు అధిక ప్రాధాన్యత నివ్వాలని, కురిసే ప్రతి వర్షపు బిందువును ఒడిసిపట్టేలా ఫారంపాండ్స్, కందకాలు నిర్మించుకోవాలన్నారు. రాబోయే తరానికి ఇప్పటి నుంచే నీటి సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. బిందు సేద్యంపై రైతులు పూర్తిస్థాయిలో మొగ్గు చూపాలని సూచించారు. నీటి సంరక్షణకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సదస్సులో ఆత్మ అధికారి ఎర్రమరెడ్డి, ఏవో హరిప్రసాద్,హెచ్‌వో శివకుమారి, ఆత్మ ఏటీఎం మాధురి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఆత్మ పీడీ దొరసాని

మొక్కలే జీవకోటికి ప్రాణాధారం

భాకరాపేట: మొక్కలే జీవకోటికి ప్రాణాధారమని భాకరాపేట ఫారెస్టు రేంజర్ రఘునాథ్ తెలిపారు. చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచర్ల పాఠశాలలో శనివారం అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రేంజర్ మాట్లాడుతూ మొక్కల పెంపకంతో కాలుష్యాన్ని నివారించవచ్చునని, నాటిన ప్రతి మొక్కనూ విద్యార్థులు సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రెడ్డప్ప నాయునివారు, వీఎస్ఎస్ ఛైర్మన్ వెంకటాద్రి నాయుడు, ఎఫ్ఎస్‌వో నాగరాజు, ఎఫ్‌బీవోలు తులసయ్య, జాన్‌శామ్యూల్, ఏబీవో చెంగల్రాయనాడు, తదితరులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న ఫారెస్టు అధికారులు

టీకాలతో మాతాశిశు ఆరోగ్యాల సంరక్షణ

పీలేరు: ప్రభుత్వం నిర్దేశించిన వివిధ టీకాలను సకాలంలో వేసుకోవడం ద్వారా మాతా, శిశువుల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చునని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డెమో అధికారిణి నిర్మలమ్మ తెలిపారు. పీలేరులోని పాత పోస్టాఫీసు వీధి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం మాతా, శిశు ఆరోగ్యం-టీకాల ప్రభావంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంఆర్,తదితర వ్యాధి నిరోధక టీకాల వల్ల తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. వైద్య సిబ్బంది రెడ్డెమ్మ, ప్రమీలాకుమారి, అంగన్‌వాడీ కార్యకర్త చంద్రకళ, ఆశా కార్యకర్త సంధ్య, పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న నిర్మలమ్మ తదితరులు

సినిమా గైడ్

షుకూర్	అర్జున్ రెడ్డి
ఎస్వీ మహల్	వీఐపీ-2
ఎస్వీ డీలక్స్	వివేకం
అజంతా	జయ జానకినాయక

ఆటో బోల్తా: నలుగురికి గాయాలు

నింద్ర: ఆటో బోల్తా పడి నలుగురికి గాయాలైన సంఘటన నింద్ర సమీపంలో షుగర్ ఫ్యాక్టరీ వద్ద చోటు చేసుకుంది. ఎస్ఐ కథనం మేరకు.. పన్నూరు సబ్‌స్టేషన్ నుంచి పిచ్చాటూరు వైపు ప్రయాణికులతో వెళుతున్న ఆటో ముందు టైరు పంచర్ కావడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కాలువలో పడింది. అందులో ప్రయాణిస్తున్న విజయపురం మండలం ఆమగుంట, ఎల్లసముద్రం గ్రామాలకు చెందిన షణ్ముగం, సుమతి, వనజాక్షి, రామచంద్రనాయుడుకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో నగరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎస్ఐ నరేంద్ర కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వినాయకుడికి వెండి కిరీటం వితరణ



వెండి కిరీటం అందజేస్తున్న దాతలు దామోదరం, శ్రీలత

కార్వేటినగరం: స్థానిక రాజావీధిలో ఉన్న వినాయక ఆలయంలోని విగ్రహానికి రూ.60 వేల విలువైన వెండి కిరీటాన్ని వెంగంపేట దామోదరం, శ్రీలత శనివారం వితరణ చేశారు. అలాగే అక్కారిబాబు రూ.10 వేల విలువచేసే వెండి పట్టీని వితరణగా అందజేశారు. దాతలను ఆలయ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మురళి, జోగేంద్రన్, శేషాద్రి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పనులు కల్పించండి



రికార్డులను తనిఖీ చేస్తున్న డ్వామా పీడీ కూర్మనాథ్

నింద్ర: ఉపాధిహామీ పథకం ద్వారా కూలీలకు పనులు కల్పించాలని డ్వామా పీడీ కూర్మనాథ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన నింద్రలోని ఉపాధి కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఉపాధి పథకం ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి రికార్డులను తనిఖీ చేశారు. ఈనెలాఖరులో ఎంపోఆర్‌డీ టీం రికార్డులను తనిఖీ చేయనుందని, రికార్డులను సిద్ధం చేసుకోవాలన్నారు. పనితీరు మెరుగుపరచుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏపీడీ సునీల్ కుమార్, ఏపీవో చంద్రశేఖర్, రాజు పాల్గొన్నారు.

బెల్టుషాపులను అరికట్టేందుకు సహకరించండి



ర్యాలీ నిర్వహిస్తున్న ఎక్సైజ్ పోలీసులు, గ్రామస్థులు

నారాయణవనం: గ్రామీణ ప్రాంతాల్లో బెల్టుషాపులను అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పుత్తూరు ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. మండలంలోని గోవిందప్పనాయుడు కండ్రిగ దళితవాడలో శనివారం బెల్టుషాపుల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తే తమకు సమాచారం అందించాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. బెల్టుషాపు నిర్వహిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గ్రామవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తు చేసుకోండి

శ్రీరంగరాజపురం: జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక కోసం ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో అరుణాచలం రెడ్డి కోరారు. మండలంలోని ఉపాధ్యాయులు వారి సేవలకు సంబంధించి ఆధారాలు దరఖాస్తులో జతపరచి 30తేదీ సాయంత్రం 5గంటల లోపు శ్రీరంగరాజపురం ఎమ్మార్సీ కార్యాలయంలో అందజేయాలన్నారు.

భక్తిశ్రద్ధలతో ఊరూరా చవితి వేడుకలు



నగరి మండపం వద్ద వినాయక విగ్రహం





సత్యవేడులో వినాయక విగ్రహాన్ని ఊరేగిన దృశ్యం - పిచ్చాటూరులో ప్రత్యేక అలంకరణలో వినాయకుడు

నగరి/నాగలాపురం/విజయపురం/నింద్ర/పిచ్చాటూరు: వినాయక చవితి పర్వదినాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. నగరి కొండచుట్టు మండపం వద్ద వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహించారు. పట్టణంలోని చావడి, బస్టాండ్ వద్ద విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. టవర్‌క్లాక్ సెంటర్ వద్ద శనివారం గాండ్ల సంఘం(వాణియార్) కులస్తులచే అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఆలపాకం శరవణ, బాలసుబ్రహ్మణ్యం, రమేష్, హరి, సెల్వరాజ్, రాధాకృష్ణ, గిరి, బాబు, జగన్నాథం, శరవణ, జయచంద్ర, నిర్వాహకులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లోనూ గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ● నాగలాపురం మండలంలో వాడవాడలా వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాగలాపురంలోని బజారు వీధి, వీకేఎం వీధి, గాంధీ వీధి, సన్నిధి వీధుల్లో భారీ ఎత్తున వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసి విశేష పూజలు నిర్వహించారు. వినాయకుడికి నైవేద్యంగా సమర్పించిన వివిధ రకాల పండ్లు, చెరకు గడ్లు, గుగ్గిళ్లు, ఉండ్రాలను భక్తులకు పంచిపెట్టారు. ● విజయపురం మండలంలో శుక్రవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలపాకం, పన్నూరు సబ్‌స్టేషన్, ఒరూరు, వరదరాజులుకండ్రిగ, చెంగమనాయుడుకండ్రిగ, పాతార్కాడు, మహారాజపురం, మల్లారెడ్డికండ్రిగ, జంబాడ, విజయపురం, జగన్నాథపురం, కాళికాపురం, జిఎంపురం, శ్రీహరిపురం, కళియంబాకం, పోతురాజులుకండ్రిగ, క్షూరికాపురం, బూచివానత్తం గ్రామాల్లో వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ● నింద్ర మండలంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లో యువత వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఒరూరుపేటలో సర్పంచ్ భరత్ బాబు ఆధ్వర్యంలో వినాయక పూజలు ఘనంగా జరిగాయి. నింద్రలోని ప్రసన్న వినాయక ఆలయంలో శనివారం సాయంత్రం సహ దీపాలంకరణ సేత ఘనంగా జరిగింది. ● పిచ్చాటూరు మండలంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇంటింటా వినాయక ప్రతిమలు పెట్టుకుని వినాయకచవితి వేడుకలను ఇంటిల్లిపాదిగా వైభవంగా నిర్వహించుకున్నారు. ప్రతి గ్రామాల్లోని వీధుల్లో విగ్రహాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. చవతి సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకున్నారు. ● సత్యవేడు మండలంలోని గ్రామాల్లోని వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వినాయకుడికి ఇష్టమైన ఉండ్రాలతో పాటు వివిధరకాల పత్రిలు, పూలతో ఆయనను సేవించారు. విద్యార్థులు వారి పుస్తకాలకు ఎంతో భక్తితో పూజలో ఉంచి ఉత్తమ విద్యార్థులుగా ఉండేలా ఆయన ఆశీస్సులను పొందారు. సత్యవేడు పట్టణంలో జూనియర్ కళాశాల మార్గంలోని వినాయక ఆలయంలో చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహాన్ని పట్టణంలోని పురవీధుల్లో ఉరేగించారు. పట్టణంలో పలుచోట్ల ఉట్లుకొట్టారు. కొన్ని వీధుల్లో విగ్రహాలను శుక్రవారం సాయంత్రం నిమజ్జనం చేశారు.

వైద్య సిబ్బంది పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు



మాట్లాడుతున్న ఇమ్యునైజేషన్ అధికారి ఆర్‌ఆర్ రెడ్డి

నాగలాపురం: ప్రభుత్వ ఆరోగ్యకేంద్ర వైద్య సిబ్బంది పనితీరు బాలేదని, మార్చుకోకపోతే చర్యలు తప్పవని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఆర్‌ఆర్. రెడ్డి హెచ్చరించారు. శనివారం నాగలాపురం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రి సిబ్బంది స్టాఫ్‌నర్సులు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలందించాల్సింది పోయి ఒకరిపై ఒకరు చాడీలు చెప్పుకోవడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు సూదులు వేయటం, గ్లూకోజ్ ఎక్కించడం గమనించిన ఆయన సిబ్బందిపై మండిపడ్డారు. మందులు వికటిస్తే క్రిమినల్ చర్యలు తీసుకోబడుతుందని, అందుకు బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారు లబ్ధి పొందేలా చూడాలన్నారు. ప్రస్తుతం రొటీన్ ఇమ్యునైజేషన్, ఎమ్మార్ వాక్సిన్ల శాతం తక్కువగా ఉందని, వంద శాతం పూర్తయ్యేలా కృషి చేయాలన్నారు. అనంతరం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించించారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ ఛైర్మన్ సుబ్రహ్మణ్యం రాజు, వైద్యాధికారి నాగరాజు, సిహెచ్‌వో శివయ్య, హెచ్ఈ గోపీ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అసోసియేషన్ వాస్తవాలను గుర్తించాలి



సమావేశంలో మాట్లాడుతున్న విశ్రాంత సీఐ జయచంద్రరాజు

నాగలాపురం: రెవెన్యూ అసోషియేషన్ అధికారులు వాస్తవాలను గుర్తించి మాట్లాడాలని విశ్రాంత సీఐ జయచంద్రరాజు అన్నారు. శనివారం స్థానిక జైన్ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూ వివాదంలో తహసీల్దార్ రేణుకమ్మపై పోలీసులు కేసు నమోదు చేశారని, అంతే తప్ప తన ప్రమేయం లేదన్నారు. ఇందుకు సంబంధించి పక్కా ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. అధికారులకు, సామాన్య ప్రజలకు చట్టం ఒకటేనని అన్నారు. గతంలో ఉన్న తహసీల్దార్ వెంకట్రాయులు నుంచి ఇప్పటి వరకు రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలు పలుమార్లు పత్రికల్లో ప్రచురితమవుతుండడం రెవెన్యూ అసోసియేషన్ వారికి కనిపించలేదా అని ప్రశ్నించారు. తహసీల్దార్ తన పరిధిలోని భూ సమస్యలను కూడా పరిష్కరించవలసిన సబ్‌కలెక్టర్, కలెక్టర్ వద్దకు, కోర్టుకు వెళ్లండంటూ తప్పించుకోవటం ఏమిటన్నారు. రెవెన్యూ అసోసియేషన్ వారు తప్పుచేసిన వ్యక్తికి సహకరించకుండా న్యాయం వైపు నిలబడాలని కోరారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుడి కుటుంబానికి చెక్కు అందిస్తున్న ముద్దుకృష్ణమ

విజయపురం: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వెళుతుండగా కారు ఢీకొని మృతి చెందిన విద్యార్థి అజయ్ కుటుంబానికి ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు శుక్రవారం సీఎం సహాయనిధి ద్వారా రూ.3లక్షలు చెక్కు అందించారు. ఇదే ప్రమాదంలో గాయపడిన విద్యార్థిని ప్రియ, జలజకు రూ.50వేల చొప్పున ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో నింద్ర ఎంఈవో నారాయణ, మండల టీడీపీ అధ్యక్షుడు దశరదరాజు, టీడీపీ మండల అధ్యక్షుడు దశరదవాసు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ శివలింగం, కార్యదర్శి నాగభూషణంయాదవ్, టీడీపీ నాయకులు వేణుగోపాలనాయుడు, మునికృష్ణారెడ్డి, రవిచంద్రారెడ్డి, తులసినాయుడు, ధనుంజయనాయుడు, రామచంద్రనాయుడు, వడివేలురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో నేడు వైద్యశిబిరం

వెదురుకుప్పం: ఈ నెల 27న ఆదివారం వెదురుకుప్పంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు పీఎంపీల సంఘం మండల అధ్యక్షుడు పి.చిరంజీవిరెడ్డి చెప్పారు. ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో తిరుపతికి చెందిన ప్రసాద్ అలర్జీ అండ్ చెస్ట్ హాస్పిటల్, సంజన ఆర్థో అండ్ జనరల్ హాస్పిటల్ సహకారంతో శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హాజరైన వారికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తామన్నారు.

రేపటి నుంచి చౌడేపల్లెలో ఉలవల పంపిణీ

చౌడేపల్లె: ఈనెల 28 నుంచి చౌడేపల్లెలో బయోమెట్రిక్ పద్ధతి ద్వారా ఉచితంగా ఉలవలను పంపిణీ చేయనున్నట్లు ఏవో మోహన్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ వేరుశనగ పంట సాగుచేయని బీడు భూములున్న రైతులకు 5 కిలోల చొప్పున పంపిణీ చేస్తామన్నారు. రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకురావాలన్నారు. మండలానికి 40 క్వింటాళ్ల ఉలవలు వచ్చాయన్నారు.

టీడీపీ సీనియర్ నేత సిద్దప్పనాయుడు మృతి

సోమల: టీడీపీ సీనియర్ నేత కరణం సిద్దప్పనాయుడు(83) శనివారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తిరుపతి స్విమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన కుమారుడు శ్రీనివాసులునాయుడు ఇరికిపెంట సర్పంచ్‌గా ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్‌నాయుడు, ఎంపీపీ కళావతమ్మ, జడ్పీటీసీ విమల, టీడీపీ మండలాధ్యక్షుడు సుబ్రహ్మణ్యంనాయుడు, వైస్ ఎంపీపీ ఉమాపతినాయుడు, సర్పంచ్‌లు హరిప్రసాద్, రెడ్డెమ్మ, మునిచంద్ర, ఈశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యులు రమేశ్, శ్రీనివాసులు, జయమ్మ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

28 నుంచి ప్రజాసాధికార సర్వే

చౌడేపల్లె: ఈనెల 28వ తేదీ నుంచి మండలంలో ప్రజాసాధికార సర్వే నిర్వహించనున్నట్లు తహసీల్దారు భాగ్యలత తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ గతంలో నిర్వహించిన సర్వేలో నమోదుకాని వారి కోసం తహసీల్దారు కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాధికార సర్వేలో గతంలో నమోదు చేసుకోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

స్పెయిన్ దేశీయుల ఆత్మశాంతి కోసం కొవ్వొత్తులతో నివాళి


ప్రమాదస్థలంలో నివాళులర్పిస్తున్న రోటరీక్లబ్ సభ్యులు

పుంగనూరు రూరల్: ఇటీవల పుంగనూరు మండలం ఈడిగపల్లె సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన స్పెయిన్ దేశీయుల ఆత్మకు శాంతి చేకూరాలని రోటరీక్లబ్ ప్రతినిధులు శనివారం కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈనెల నాలుగో తేదీ ఈడిగపల్లె సమీపంలోని దర్గా వద్ద ట్రావెల్స్ టెంపోను కంటైనర్ ఢీకొనడంతో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందగా, మరో ఇద్దరు మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందిన విషయం విదితమే. పుంగనూరు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో సంఘటన జరిగిన స్థలంలో పుష్పాలు ఉంచి నివాళులర్పించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు సుధాకరరెడ్డి, సభ్యులు సీఎస్ రాజారెడ్డి, పూలభాస్కర్, సురేశ్, గోపాల్, హిందూ సత్యదర్శ దివ్యజ్ఞానజ్యోతి వ్యవస్థాపకుడు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు దేవరెద్దు మోపుదల ప్రారంభం

సదుం: మండలంలోని జోగివారిపల్లె పంచాయతీ నాయునివారిపల్లెలో దేవరెద్దు మోపుదల జాతరను శనివారం రాత్రి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాకాల, ఐరాల, బోయకొండ ప్రాంతాలకు చెందిన దేవరెద్దులకు స్థానిక నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఇటీవల మృతి చెందిన గ్రామ దేవరెద్దు స్థానంలో కొత్తగా దేవరెద్దుకు ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు నాయిని బాబు తెలిపారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర	అర్జున్‌రెడ్డి
తాజ్‌మహల్	జయ జానకి నాయక
గోకుల్	వివేకం
ఎంఎస్ఆర్	వివిపి 2

ఘనంగా వినాయక చవితి వేడుకలు

పుంగనూరు రూరల్/రామసముద్రం/సోమల/చౌడేపల్లె: వినాయక చవితి పర్వదినాన్ని శుక్రవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచి మహిళలు ఇళ్లల్లో చిన్నచిన్న వినాయక ప్రతిమలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. వినాయకుడి ఆలయాలు భక్తజనంతో రద్దీగా మారాయి. హిందూ సంప్రదాయం ప్రకారం మొదటి పూజను వినాయకుడికి చేస్తే శుభం జరుగుతుందని ప్రజల నమ్మకం. పుంగనూరు కోనేటివద్దగల నాగలరాళ్లకు మహిళలు పూజలు నిర్వహించారు. అలాగే కోనేటిపాళ్యం, నగిరి, బజారువీధి, ఎన్ఎస్.పేట, కుమ్మరవీధి, ప్రైవేటు బస్టాండ్, తూర్పు మొగసాల, పోలీసులైన్ వీధి, మల్లారమ్మ వీధి, కొత్తపేట, కొత్తఇండ్లు, ఉబేదుల్లాకాంపౌండు, మేలుపట్ల, ప్రకాశం కాలనీ, ఏటిగడ్డపాళ్యం, హైస్కూలు వీధి, చంద్రకాంత్‌వీధి తదితర ప్రాంతాల్లో వినాయక ప్రతిమలు ఏర్పాటు చేశారు. అలాగే మండల పరిధిలోని అలిసాపురం, కంగానెల్లూరు, మంగళం, ఏటవాకిలి, వనమలదిన్నె, పాళ్యంపల్లె, కుమ్మరగుంట, బండ్లపల్లె, ఈడిగపల్లె, గుడిసెబండ, రాగానిపల్లె, బైనపల్లె, ఏతూరు, నెక్కొంది, పాళ్యంపల్లె, మొరుంపల్లె, మేలుందొడ్డి, చదళ్ల తదితర గ్రామాల్లో గణేష్ ప్రతిమలు ఏర్పాటుచేసి వైభవంగా పూజలు నిర్వహించారు. విగ్రహాల ఎదుట సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి ● రామసముద్రం మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేసీపల్లె, వనగానిపల్లెల్లో వినాయక విగ్రహాలను శనివారం నిమజ్జనం చేశారు. ● సోమల మండలంలోని పొదలగుంట్లపల్లెలో 15అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ● చౌడేపల్లె వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయం, గంగమ్మగుడి, టీచర్స్‌కాలనీ, నాయుడు క్వార్టర్స్, శివాలయం, కేటీరోడ్డు, గోసులకురప్పల్లె, సంతగేటు, బూరగపల్లె, ఎల్లకుంట్ల గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు.



పుంగనూరు హైస్కూల్ వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం - సోమల మండలం పొదలగుంట్లపల్లెలో పూజలు నిర్వహిస్తున్న యువకులు

ప్రతి వ్యక్తీ చట్టానికి లోబడి నడుచుకోవాల్సిందే

రామసముద్రం: ప్రతి వ్యక్తీ చట్టానికి లోబడి నడుచుకోవాల్సిందేనని పుంగనూరు సీనియర్ సివిల్‌జడ్జి రాధమ్మ అన్నారు. శనివారం మండలంలోని ఊలపాడు పంచాయతీ నరసాపురంలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలకు కోర్టులకెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. కోర్టు కేసులున్న వ్యక్తులు లోక్‌అదాలత్ ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం రెవెన్యూ సమస్యలపై బాధితులు అర్జీలు ఇవ్వగా త్వరగా పరిష్కరించాలని తహసీల్దారు రామచంద్రయ్యకు సూచించారు. కోర్టు కేసు నడుస్తున్న ఆశ్రమాన్ని పరిశీలించాలని గ్రామస్తులు న్యాయమూర్తులను కోరగా ఆశ్రమాన్ని పరిశీలించి వాదిప్రతివాదులతో చర్చించారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి రమణారెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు హెల్మెట్‌లు, సీటు బెల్టులు ధరించాలన్నారు. లైసెన్సు పొంది 18 ఏళ్ల నిండినవారే వాహనాలు నడపాలన్నారు. చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే ఎంతటి వారైనా శిక్షార్హులేనని వివరించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి భారతి మాట్లాడుతూ భూ రికార్డులు ఆధారంగా సర్వేలు చేసుకుని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించుకోవాలన్నారు. సమావేశంలో సర్పంచ్ రమణప్ప, ఏజీపీ ప్రభాకర్‌నాయుడు, ఏపీపీ చెన్నకేశవులు, ఎంపీడీవో వెంకటసిద్ధయ్య, ఎస్ఐ సోమశేఖర్, ప్రజలు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రాధమ్మ

ప్రచార ఆర్భాటం తప్ప అభివృద్ధి శూన్యం

పుంగనూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రచార ఆర్భాటం తప్ప అభివృద్ధి పనులు చేపట్టడం లేదని రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుడిసెబండ పంచాయతీ గూడూరుపల్లె సమీపంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం గృహ నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు గృహాలు నిర్మించుకోవాలని కేంద్ర ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో రూ.3లక్షలు మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం బ్యాంక్ ద్వారా రూ.2.62లక్షలు అప్పుగా తీసి ఇస్తామని చెప్పడం సరికాదన్నారు. తాము అధికారంలోకి రాగానే పూర్తి స్థాయి సబ్సిడీతో ఇళ్ల నిర్మాణాలు చేస్తామన్నారు. పుంగనూరులో తాగునీటి సమస్యను పూర్తిగా తీర్చడానికి సమ్మర్‌స్టోరేజీ ట్యాంకు నిర్మిస్తే ప్రస్తుత ప్రభుత్వం నిధులు కేటాయించకుండా చిన్నచూపు చూస్తోందన్నారు. హౌసింగ్‌కు ఎంపిక చేసిన పొలాలు తమకు పట్టాలు ఉన్నాయని, తమకు తెలియకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని తమకు న్యాయం చేయాలని బాధితులు ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన ఈ భూములు ఎలా తీసుకున్నారని రెవెన్యూ అధికారులను అడిగా తెలుసుకున్నారు. అనంతరం స్థానిక బైపాస్‌రోడ్డులో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెఎల్ వర్మ, వైస్ ఛైర్మన్ ఆవుల అమరేంద్ర, ఎంపీపీ నరసింహులు, జడ్పీటీసీ వెంకటరెడ్డియాదవ్, నాయకులు ఎన్.రెడ్డెప్ప, నాగభూషణం, నాగరాజారెడ్డి, షరీఫ్, ఇష్తికార్ అహ్మద్, ఆర్‌బి రెడ్డెప్ప, వీఆర్వో రెడ్డెప్ప, టీడీపీ నాయకులు రామకృష్ణమరాజు, దినేశ్, కౌన్సిలర్లు కుమార్‌రాజా, ప్రకాశ్, వైసీపీ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.


ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

పుంగనూరు రూరల్: సైకిల్‌పై వెళుతున్న వ్యక్తిని లారీ ఢీకొనడంతో మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి పుంగనూరులో జరిగింది. పుంగనూరు మండలం బండ్లపల్లెకు చెందిన వెంకట్రామయ్యశెట్టి కుమారుడు కృష్ణయ్యశెట్టి(63) వ్యాపారం చేసుకుంటూ పుంగనూరులో స్థిరపడ్డాడు. శుక్రవారం రాత్రి సైకిల్‌పై వెళుతుండగా లారీ ఢీకొంది. లారీ చక్రాలు నడుంపై వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ హరిప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వైసీపీ గెలుపునకు బూత్‌కమిటీలే కీలకం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి

పుంగనూరు/సదుం: వైసీపీ గెలుపుబాటలో పయనించి, జగన్ సీఎం కావాలంటే బూత్ కమిటీ సభ్యులే కీలకపాత్ర పోషించాల్సివుందని ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం పుంగనూరులోని ఫ్రెండ్స్ కల్యాణమండపంలో పుంగనూరు, చౌడేపల్లె మండలాల్లోని బూత్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఎంపీ మిథున్‌రెడ్డి 2019 ఎన్నికల్లో అధికారం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంపీపీలు నరసింహులు, ఆంజిబాబు, జడ్పీటీసీ వెంకటరెడ్డి యాదవ్, పోకల అశోక్‌కుమార్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఆవుల అమరేంద్ర, నాయకులు ద్వారకనాథరెడ్డి, పెద్దిరెడ్డి, నాగభూషణం, ఎన్.రెడ్డెప్ప, నాగరాజారెడ్డి, అమరనాథరెడ్డి, షరీఫ్, భాస్కర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, నూకల జయరామిరెడ్డి, రాజేశ్, ఇష్తికార్ అహ్మద్, కౌన్సిలర్లు అమ్ము, ఇబ్రహీం, ఆసీఫ్, ఇనాయితుల్లా, మంజుల, దివ్యలక్ష్మి, రేష్మా, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ● సదుంలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ప్రాంగణంలో సదుం, సోమల, పులిచెర్ల, రొంపిచెర్ల మండలాల వైసీపీ బూత్ లెవెల్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి మాట్లాడుతూ పార్టీ ఎజెండాలో జగన్ ప్రకటించిన నవరత్నాల సంక్షేమ పథకాలపై ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించడంతోపాటు టీడీపీ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్యం కల్గించాలన్నారు. అంతకుముందు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో నిర్మించిన ఆర్చ్‌ను ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. సమావేశంలో సర్పంచ్ సయ్యద్‌బాషా, జెడ్పీటీసీ సోమశేఖర్‌రెడ్డి, నాయకులు పెద్దిరెడ్డి, పోకల అశోక్‌కుమార్, ఎన్.రెడ్డెప్ప, ఎల్లప్ప, ఇమ్రాన్, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.